ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నల్లగొండ fb.com/vaartha

PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

28-8-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 209 పేజీలు : 10+4 వెల : 6.50


ముంబయిలో అగ్నిప్రమాదం, ముగ్గురు సజీవదహనం

ఇండియా కూటమిలోకి మరికొన్ని పార్టీలు: నితీష్

5లో

## కెసిఆర్ సర్కార్‌ను సాగనంపుదాం

**రైతు వ్యతిరేక ప్రభుత్వాన్ని ఓడించండి**

కెసిఆర్ కారు స్టీరింగ్ ఒవైసీ చేతిలో ఉంది

9లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నాం

**భద్రాద్రి రాముని కల్యాణానికి ఈ సారి బిజెపి సిఎం వెళ్తారు**

**ఖమ్మం రైతు భరోసా బహిరంగ సభలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా**



కెసిఆర్ కారు స్టీరింగ్ ఎంఐఎం నేత ఒవైసీ చేతిలో ఉంది. ఆ పార్టీతో అంటకాగుతున్న బిఆర్ఎస్‌తో బిజెపి ఎప్పటికీ కలవదు. -అమిత్‌షా

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:** తెలంగాణలోని రైతు, యువత, దళిత, గిరిజన వ్యతిరేక ప్రభుత్వాన్ని కూకటివేళ్ళతో తీసి వేయాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా పిలుపునిచ్చారు. ఆదివారం ఖమ్మం నగరంలో రైతు గోస బీజేపీ భరోసా పేరుతో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ .. సీఎం కేసీఆర్ గడిచిన 9 ఏండ్లలో రైతులకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానం కూడా నెరవేర్చలేదన్నారు. పేదలకు ఇండ్లు, యువతకు ఉద్యోగాలు, రైతు రుణమాఫీ వంటి ఏ ఒక్క వాగ్ధానం కూడా నెరవేర్చలేదని అందుకే కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఆయన అన్నారు. రైతుల మేలు కోసం కేంద్రం అనేక పథకాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. ధాన్యం మద్దతు ధరను కేంద్రం 66 శాతం పెంచిందన్నారు. రైతులు పండించిన ధాన్యం 9 లక్షల మెట్రిక్ టన్నులు కేంద్రం ≫2



ఖమ్మంలో ఆదివారం జరిగిన 'రైతు గోస- బిజెపి భరోసా' సభకు హాజరైన అశేష ప్రజానీకం, ప్రసంగిస్తున్న అమిత్‌షా

### రైతులకు భరోసా ఇచ్చేందుకే ఖమ్మం సభ

-కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:** రైతుకు భరోసా ఇచ్చేందుకే ఖమ్మం సభ అని కిషన్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం 8 సంవత్సరాలుగా ప్రజలను ఎలా వంచించిందో అందరికీ అర్థమైందన్నారు. రైతుల రుణ మాఫీ 4 సంవత్సరాలుగా వాయిదా వేసి ఎన్నికల ముందు ≫2



## తెలుగు భాష ఎంతో ఘనం.. పురాతనం

**మన్‌కీ బాత్‌లో తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** సంస్కృత భాషలా తెలుగు చాలాపురాతనమైనభాష అని ప్రధాని మోడీ మనకీబాత్‌లో పేర్కొన్నారు. ఆయన ఆదివారం ప్రసంగిస్తూ29వ తేదీన తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు. తెలుగువారందరికి ఆయన శుభాక్షాంకలు తెలియజేస్తూ ప్రజలందరు మాతృభాషలను శ్రద్ధగా నేర్చుకోవాలిన పేర్కొన్నారు. శ్రావణ పౌర్ణమి సందర్భంగా ప్రపంచ సంస్కృత భాషా దినోత్సవ శుభాకాంక్షలు కూడా ఆయన తెలిపారు. 'సంస్కృత భారతి' ఆధ్వర్యంలో సంస్కృతంలో మాట్లాడే క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చంద్రయాన్ 3 భారత్ విజయానికి ఎప్పటికీ ప్రతీకగా నిలుస్తుందని ప్రధాని మోడీ కొనియాడారు. మన్‌కీబాత్ 104వ ఎపిసోడ్‌లో నేడు ప్రధాని మాట్లాడారు. తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. చంద్రయాన్ 3 ప్రాజెక్టు మహిళా సాధికారతకు చిహ్నంగా నిలిచిందన్నారు. భారత్ వచ్చే నెల ఢిల్లీలో జి 20 సమావేశాలకు సిద్ధమవుతోందని, గతంలో ఎన్నడూ లేని విధంగా సమారు 40 దేశాలకు చెందిన ప్రతినిధులు హాజరుకానున్నారని వెల్లడించారు. తొలిసారి భారత్ ఈ స్థాయి జి20లో భాగస్వామి అవుతోందని గ్రూపును మరింత కలుపుగోలుగా చేస్తోందని చెప్పారు. జి20కి భారత్ నేతృత్వం అంటే ప్రజలే అధ్యక్షత వహిస్తున్నట్లు భావించాలని ప్రధాని మోడీ పేర్కొన్నారు. భారత్ జి 20 అధ్యక్షత స్వీకరించిన నాటి నుంచి గర్వించదగిన పరణామాలు చాలా చోటుచేసుకొన్నాయి. ఇప్పటివరకు ఈ సదస్సులు జరిగిన నగరాల్లో ప్రజలు విదేశీ అథితులకు సాదరంగా ఆహ్వానించారు. భారత్‌లోని వైవిధ్యాన్ని, ప్రజాస్వామ్యాన్ని చూసి విదేశీ అతిథులు చాలా ప్రభావితమయ్యారు. భారత్‌కు చాలా ఉజ్వల భవిష్యత్తు ఉందని వారు తెలుసుకొన్నారు. జి20 సదస్సు శ్రీనగర్‌లో జరిగిన తర్వాత పర్యాటకుల సంఖ్య గణనీంగా పెరిగింది. నేడు భారత్ క్రీడల్లో నిలకడగా విజయాలు సాధిస్తోంది. తాజాగా చైనాలో జరిగిన ప్రపంచ విశ్వవిద్యాలయాల క్రీడల్లో రికార్డు స్థాయిలో మనవాళ్ల పతకాలు సాధించారు. ఈ ఏడాది స్వాతంత్ర దినోత్సవం సంరద్భంగా శుభాకాంక్షలు. ≫2



### ఎన్టీఆర్ చిత్రంతో రూ.100 నాణెం

నేడు ఆవిష్కరించనున్న రాష్ట్రపతి ముర్ము

3లో



## చంద్రునిపై ఉష్ణోగ్రతలు

దక్షిణ ధ్రువం వద్ద వాతావరణ పరిస్థితిపై సమాచారం పంపిన విక్రమ్

**బెంగళూరు, ఆగస్టు 27:** చంద్రుని ఉపరితలంపై దక్షిణ దృవం చుట్టూ ఉన్న ఉష్ణోగ్రతలను చంద్రయాన్ 3 కొలిచినట్లు భారత అంతరిక్షపరిశోధన సంస్థ తాజాగా వెల్లడించింది. ఉపరితలపై ఉష్ణోగ్రత తీరు, వాటి నమోదుకు విక్రమ్ ల్యాండర్‌లో చంద్రాస్ సర్ఫేస్ థర్మోఫిజికల్ ఎక్స్‌పెరిమెంట్ పేలోడ్‌ను ఇస్రో అమర్చింది. ఈ చాస్టె పేలోడ్ దక్షిణ ధ్రువంపై ఉపరితల ఉష్ణోగ్రతలను లెక్కించినట్లు ఇస్రో పేర్కొంది. దీనికి సంబంధించిన గ్రాఫ్‌ను పంచుకున్న ఇస్రోపేర్కొంది. దీనికి సంబంధించి గ్రాఫ్‌ను పంచుకున్న ఇస్రో, గ్రాఫ్‌చంద్రుని ఉపరితలం, ≫2

## గాంధీభవన్ తలుపులు వేశారా? తీశారా!

కదనరంగంవైపు కదులుతున్న కాంగ్రెస్

దారిలోకి వస్తున్న సీనియర్ అసంతృప్తులు

**దరఖాస్తుల వడబోత... అభ్యర్థుల ఎంపిక కసరత్తు**

డిక్లరేషన్‌తో తెలంగాణ కాంగ్రెస్ హడావిడి



**హైదరాబాద్, ఆగస్టు 27,ప్రభాతవార్త:** శాసనసభ ఎన్నికల షెడ్యూల్ ఏక్షణంలోనై విడుదల అయ్యే అవకాశం వుండటంతో కాంగ్రెస్ కదనరంగం వైపు కదలడానికి అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నది. కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా నెలకొన్న సంస్థాగతంగా అసమ్మతి కనపడకుండా గవాక్ష అలంకరణలు చేస్తూనే మరోవైపు మిత్రుల వేటలో కమ్యూనిస్టులకు ఎఐసిసి ఇంచార్జీ మాణిక్‌రావ్‌ఠాక్రే ఫోన్ చేసి ఆహ్వానాలు పంపుతున్నారు. ఓవైపు కాంగ్రెస్‌లో బెర్త్‌లు అన్ని ఫుల్ అయినాయని కొమటిరెడ్డి వెంకటరెడ్డి తలుపు మూసి వేస్తే మరోవైపు తుమ్మల నాగేశ్వరావు, మైనంపాటి హనుమంతరావు వంటి బిఆర్ఎస్ నేతలు వంటి నేతల కోసం తలుపు మూసినా తలవాకిటలో నిలబడి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో పాటు ఏఐసిసి నాయకత్వం బలమైన నాయకుల కోసం వేచి చూస్తున్నారు.. పార్టీలు మారిపోతారని ఇన్నాళ్ళు తెగ ప్రచారం జరిగిన ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్ రెడ్డి, ఎంపి ఉత్తమ్ కుమార్‌రెడ్డి గాంధీభవన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి వచ్చారు. కాంగ్రెస్‌లో అసంతృప్తి ఇపుడు నివురుగప్పిన నిప్పులా మారిపోయింది. బిసి ఉక్రోషం పొంగి పొన్నాల లక్ష్మయ్య పొగబెట్టడం అది ఖార్గే పాల్గొన్న చేవెళ్ళసభలో కూడా ప్రశ్నగా ఉక్కిరిబిక్కిరి చేసింది. శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఔత్సాహికుల నుంచి ఆగస్టు 17 నుంచి 25 వరకు దరఖాస్తులు స్వీకరించారు. వెయ్యిమందికి పైగా దరఖాస్తు చేసుకున్నారు. బిసిలకు 48 మందికి టికెట్లు ఇవ్వాలని డిమాండ్ వినిపిస్తున్నది. పొన్నల లక్ష్మయ్య వంటి వారు కూడా ఢిల్లీలో ప్రెస్‌మీట్ పెట్టి సంస్థాగత నిర్మాణంలో కూడా బిసిలకుఅన్యాయం జరుగుతోందని ఆరోపిస్తూ బిసిలు కాంగ్రెస్‌కు దూరం అవుతున్నారని ≫2



ఎస్ఐ రాజేంద్ర (ఫైల్)

## 'డ్రగ్స్' ఎస్ఐ అరెస్టు

రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొన్న నార్కోటిక్ అధికారులు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఆగస్టు 27 ప్రభాతవార్త:** తెలంగాణ పోలీసు వనంలో డ్రగ్స్ ఎస్ఐ మొక్క రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర కలకలం సృష్టిస్తుంది. డ్రగ్స్ దొంగల వద్ద దొరికిన డ్రగ్స్‌లో కొంతభాగాన్ని పక్కదారి పట్టించిన సిసిఎస్ ఎస్ఐ రాజేంద్ర, దాన్ని బహిరంగ మార్కెట్‌లో విక్రయించేందుకు ప్రయత్నిస్తు నార్కొటిక్ అధికారులకు పట్టుబడడం తీవ్ర సంచలనంగా మారింది. దొంగలకే దొంగగా మారిన సదరు ఎస్ఐని అరెస్టు చేసిన పోలీసులు రాయదుర్గం పోలీస్ ≫2

## మంచిర్యాల బిఆర్ఎస్‌లో అసమ్మతి స్వరం

అభ్యర్థిని మార్చకపోతే ఓటమి తప్పదంటున్న మాజీ ఎమ్మెల్యే

ఎలక్షన్ సీన్

**మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త:** రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల పేర్లను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించిన నేపథ్యంలో మంచిర్యాల బిఆర్ఎస్ అసమ్మతి స్వరం వినిపిస్తోంది. మంచిర్యాల సిట్టింగ్ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావుకు మరోసారి అశకాశం కల్పించడం పట్ల తెలంగాణ ఉద్యమకారుడు మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవింద రెడ్డి తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో అరవింద రెడ్డి తెలంగాణ ఉద్యమకారులు, అనుచరులు, పార్టీ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అరవింద రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ సమస్యలు పరిష్కరించడంలో దివాకర్ రావు విఫలమయ్యారని, ప్రజలు, కార్యకర్తలు మార్పు కోరుకుంటున్నారని, అభ్యర్థిని మార్చకపోతే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తప్పదని, టికెట్ కేటాయింపు పై పునరాలలోచన చేయాలన్నారు. త్వరలో కేటీఆర్, హరీష్ రావు వీలైతే ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి మంచిర్యాల అభ్యర్థిని మార్చాలని కోరుతామన్నారు. మంచిర్యాలలో దొరల పెత్తనం మొదలైందని, ప్రతీసారి ఒకే సామాజికవర్గానికి టికెట్ కేటాయిస్తున్నారని, మంచిర్యాల నియోజకవర్గంలో అధిక సంఖ్యలో ఉన్న బిసి సామాజికవర్గానికి ≫7

## కామ్రేడ్లతో 'కర' చాలనం!

సిపిఐతో ప్రాథమికంగా ముగిసిన చర్చలు



**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కామ్రేడ్లతో కలసి కాంగ్రెస్ పోటీచేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. సీపీఐ, సీపీఎంతో పొత్తులపై చర్చించేందుకు కాంగ్రెస్ సిద్ధపడింది. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మాణిక్‌రావ్ ఠాక్రే ఆదేశాల మేరకు కాంగ్రెస్‌కు చెందిన సీనియర్ నేత ఒకరు ఆదివారం సీపీఐ నేతలతో సమావేశమయ్యారు. సమావేశం సందర్భంగా కలిసి పోటీ చేస్తే బాగుంటుందని కాంగ్రెస్ నేత ప్రతిపాదించినట్టు తెలిసింది. అయితే చర్చలు ప్రాథమిక స్థాయిలోనే జరిగినట్టు సమాచారం. సీపీఐ, సీపీఎంలు బీఆర్ఎస్‌తో పొత్తుల వ్యవహారం చెడిపోవడంతో.. రెండు కమ్యూనిస్టు పార్టీలు కలిసే ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించాయి. ఈ మేరకు రెండు పార్టీల రాష్ట్ర కార్యదర్శులు అధికారికంగా ప్రెస్‌మీట్‌లో సీపీఎం, సీపీఐ కలిసి పోటీ చేస్తాయని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఆదివారం సీపీఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు జరిగినుందున ఉదయం కాంగ్రెస్ నేతతో సీపీఐ నేతలు మాత్రమే చర్చలు జరిపారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సమావేశం ముగిసిన తరువాత రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తనను కలిసి ఛానళ్లతో రాష్ట్ర కమిటీలో కలిసి వచ్చే శక్తులతో ఎన్నికల్లో ముందుకు వెళ్లాలని నిర్ణయించినట్టు తెలిపారు. లౌకిక, ప్రజాస్వామ్య, ప్రత్యామ్నాయ శక్తులుగా ముందుకు వచ్చే వారితో కలసి పోటీ చేయాలని రాష్ట్ర కమిటీలో నిర్ణయించినట్టు తెలిపారు. అయితే సీపీఎం, సీపీఐలు కాంగ్రెస్‌తో చర్చలు జరిపిన తరువాత వారు కాంగ్రెస్‌తో పొత్తులు పెట్టుకుంటారా? లేకపోతే అవగాహన మేరకు ఎన్నికల్లో పోటీ చేస్తారా? అనేది తేలే అవకాశం ఉంది. పొత్తు అయితే సీపీఎం, సీపీఐలు ఎన్ని సీట్లను అడిగే అవకాశం ఉంటుంది.. అలాగే ఆయా సీట్లను కమ్యూనిస్టు పార్టీలకు ఇవ్వడానికి కాంగ్రెస్ సుముఖంగా ఉంటుందా? లేదా? అనేది తేలాల్సి ఉంటుంది. పొత్తు లేకపోతే.. సీపీఎం, సీపీఐ పోటీ చేసేన స్థానాల్లో కాంగ్రెస్ పోటీ చేయకుండా ఉండే అవకాశం.. లేదా డమ్మీ అభ్యర్థులను పోటీలో దింపే అవకాశం ఉంటుందని ఇరు పార్టీలకు చెందిన నాయకులు అభిప్రాయ పడుతున్నారు. అయితే పొత్తులు కనుక ఉంటే సీపీఎం, సీపీఐ పార్టీలు బీఆర్ఎస్‌తో పొత్తుల సమయంలో ప్రతిపాదించిన సీట్లనే తిరిగి అడిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అయితే అందులో ఖమ్మంలో సీపీఎం, సీపీఐ కోరే సీట్లలో మారే అవకాశం ≫2

## 2 రోజుల్లో నర్సాపూర్, జనగాం అభ్యర్థులు ఖరారు

**పల్లా రాజేశ్వర్‌రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి పేర్ల పరిశీలన**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు26:** బిఆర్ఎస్ అన్ని పార్టీల కంటే ముందుగా 115 అభ్యర్థుల జాబితా ప్రకటించి రాష్ట్రంలో ఎన్నికల హీట్‌కు శ్రీకారం చుట్టింది. తొలి జాబితాలో 98శాతం సిట్టంగ్‌లకే బిఆర్ఎస్ అధిష్ఠానం అవకాశం ఇచ్చింది. నాలుగు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించకుండా పెండింగ్‌లో పెట్టింది. ఆ నాలుగింటిలో నర్సాపూర్, జనగాం అభ్యర్థుల ఎంపిక సవాల్‌గా మారింది. మొత్తం ఏడు స్థానాల్లో సిట్టింగ్‌లను మార్చినప్పటికీ ఆయా స్థానాల్లో సిట్టింగ్‌ల అనుచరులు నిరసనలు వ్యక్తం చేశారు. రాజయ్య లాంటి వారు మెత్తబడ్డారు. అధిష్ఠానం హామీలకు కట్టుబడి ఉంటామని ఆయన తెలిపారు. ఆదిలాబాద్‌లో తనకు బిఆర్ఎస్ టిక్కెట్ రాకపోవడంతో సిట్టింగ్ ఎమ్మెల్యే రేఖా నాయక్ ఏకంగా కాంగ్రెస్‌లో వెళ్లేందుకు సన్నద్ధమయ్యారు. టిక్కెట్ కోసం దరఖాస్తు కూడా చేసుకున్నారు. కాగా, కామారెడ్డి స్థానంలో అదనంగా పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. అక్కడ ఉన్న సిట్టింగ్ ఎమ్మెల్యే గంప గోవర్దన్ సిఎం కెసిఆర్ కోసం సీటు త్యాగం చేస్తున్నందున తనను మంత్రివర్గంలోకి తీసుకుంటారని భావించారు. కానీ ఇటీవల మంత్రివర్గ విస్తరణలో పట్నం మహేందర్‌రెడ్డిని సర్దుబాటు చేశారు. కాగా, ఉమ్మడి వరంగల్‌లోని జనగామ టిక్కెట్ ఇంకా ఖరారు చేయనందున తనకే టిక్కెట్ రావచ్చని సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి భావిస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాల్లోని నర్సాపూర్ టికెట్ తనకే వస్తుందని సిట్టింగ్ ఎమ్మెల్యే ≫7



ఆదివారం వారణాసిలోని సారనాథ్ మ్యూజియంను సందర్శించిన జి-20 దేశాల ప్రతినిధులు

# తలుపులు వేశారా? తీశారా!

≫ నిష్ఠూరాలు పలికారు. ఏకంగా చేవెళ్ళలో సిడబ్ల్యుసి శాశ్వత ఆహ్వానితుడుగా ఎంపికైన దామోదర రాజనర్సింహను ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే అభినందించడంతో తెలంగాణ బిసిలకు స్థానం సిడబ్ల్యుసిలో దక్కలేదని చేవెళ్ళ బహిరంగసభలోనే అసంతృప్తి కేక వినిపించింది. మల్లికార్జున ఖర్గే గణాంకాలతో వివరణ ఇచ్చినా అది ఎంత మేరకు బిసిల మనస్సును హత్తుకుంటుందో కాలపరీక్షలో తేలాల్సి వుంటుంది. దరఖాస్తుల ప్రక్రియ ఈనెల 25 ముగియగా ఇల్లందు నుంచి అత్యధికంగా38 మంది ఔత్సాహికులు టికెట్టు కోసం దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తుల వడబోత కత్తిమీద సాములా మారే అవకాశం వుంది. ఎలక్షన్ కమిటి, స్క్రీనింగ్ కమిటి వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తుంది. పార్టీకి ఔత్సాహికులు చేసిన సేవలు, వారి పట్ల ప్రజల్లో ఉన్న అభిప్రాయం సర్వేలతోగెలుపు గుర్రాన్ని ఎంపిక చేసే ప్రక్రియను కొనసాగిస్తారు. ఏదేమైనా చివరకు సెంట్రల్ ఎలక్షన్ ఫైనల్ చేస్తది. దరఖాస్తు చేసుకోకపోయినా ప్యారాచూట్‌తో ల్యాండింగ్ అయిన అభ్యర్థులు కూడా టికెట్లు పొంద వచ్చు. ఇలా అభ్యర్థుల ఎంపిక కాంగ్రెస్‌కు ఒక యజ్ఞంగా మారింది.

**టిపిసిసి డిక్లరేషన్‌లకు అదిష్ఠానం పై అనిశ్చితి:**

భారత్ జోడో యాత్రతో వచ్చిన వూపుతో కాంగ్రెస్ చేతికి పగ్గాలు వస్తాయనే వాతావర్ణం నెలకొంది. దీనికి తోడు లౌకిపార్టీలు ఏకమై 'ఇండియా' కూటవమి కట్టాయి. మరోవైపు తెలంగాణతో పాటు రాజస్థాన్,మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్ వంటి కీలక రాష్ట్రాలలో ఎన్నికలు జరుగుతుండటంతో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఇస్తున్న వాగ్దానాలు జాతీయకాంగ్రెస్‌కు మింగుడు పడటంలేదు. శనివవారం ఎస్సీ డిక్లరేషన్ ఏఐసిసి ప్రసిడెంట్ మల్లికార్జునవిడుదల చేసేందుకు వచ్చి వాటిని స్పృశించకుండా కేవలం తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను భారతప్రధానిని మోదీని ఒకేగాటన కట్టి విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ, ఎస్సీలకు18శాతం,ఎస్టీలకు 12శాతం రిజర్వేషన్ వంటి హామీలు జాతీయ స్థాయిలో ఇబ్బంది తెచ్చే అవకాశం వుంది. 20శాతం ఎస్టీలకు16శాతం ఎస్సీలకు మధ్యప్రదేశ్‌లో ప్రస్తుతం అమలు పరిచే రిజర్వేషన్ కోటాను తెలంగాణ జనాభా ప్రామాణికంగా దామాషా లెక్కలు పరిగణ తీసుకొని అక్కడ కూడా సవరించాల్సిన డిమాండ్ తెరపైకి వస్తుంది. అందుకే ఖర్గే డిక్లరేషన్ విషయాలు ఎత్తలేదు. రేవంత్‌రెడ్డి మాత్రమే వాటిని ప్రకటించడంతో ఇంతకు కాంగ్రెస్ అదిష్టానం అభిప్రాయం ఏంటనే అనిశ్చితి సామాన్య దళిత ప్రజల్లో నెలకొంది. దీనికి తోడు ఇటీవల దళిత డిక్లరేషన్ కోసం వచ్చిన నాయకులతో ఢిల్లీలో సమావేశమైన ఖర్గే హామీలు ఇచ్చే ముందు సంయమనంగా వుండాలని హెచ్చరించారు. బడ్జెట్ చూసుకొని హామీలు ఇవ్వండని పరోక్షంగా జాతీయంగా కాంగ్రెస్‌కు వుండే పరిమితులు కూడా దృష్టిలో వుంచుకోవాలని తెలంగాణ నాయత్వంను అప్రమత్తం చేశారు. వరంగల్ డిక్లరేషన్ వ్యవసాయం కోసం చేయగా అక్కడ రాహూల్ గాంధీ ఆయా అంశాలపై క్లియర్‌గా ప్రకటన చేశారు.29న మైనార్టీ డిక్లరేషన్ వుంది. అదే విధంగా ప్రియాంక మహిళ డిక్లరేషన్ చేయనున్నారు. ఇంకో వైపు సిద్దరామయ్యతో బిసిడిక్లరేషన్ చేయబోతున్నారు. వీటికి కాంగ్రెస్ అధిష్ఠానం ఆమోదుముద్ర వేయకపోతే రాష్ట్రంలో ప్రజలు నమ్మే అవకాశం ఎంతవరకు వుంటుందో కాలమే సమాధానం ఓటింగ్ రూపంలో ఇవ్వనుంది.

## వారం - వర్జ్యం

**28-8-2023 సోమవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి మఖ
ద్వాదశి మ.02-47; ఉత్తరాషాఢ రా.12-55
వర్జ్యం ఉ.09-52 ల 11-22
తిరిగి వర్జ్యం తె.04-39 ల
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** భాగస్వామ్య వ్యాపారులు విడిపోతారు. రుణాలు చేయాల్సి వస్తుంది.

**వృషభం:** విద్యార్థులకు శ్రమ అధికం. ఆరోగ్య సమస్యలు ఉంటాయి.

**మిథునం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ధన యోగం.

**కర్కాటకం:** అన్ని వ్యవహారాల్లో విజయం సాధిస్తారు. బంధుప్రీతి పెరుగుతుంది.

**సింహం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు సమస్యలు ఉంటాయి.

**కన్య:** అకారణంగా భయానికి లోనవుతారు. వృత్తి వ్యాపారులకు యథాతథం.

**తుల:** అన్ని వ్యవహారాల్లో విజయం. ఆర్థికంగా బాగుంటుంది.

**వృశ్చికం:** ప్రశాంతత కరువవుతుంది. రుణాలు చేయాల్సి వస్తుంది.

**ధనుస్సు:** విద్యార్థులకు శ్రమ అధికం. ఆరోగ్య సమస్యలు ఉంటాయి.

**మకరం:** ఉద్యోగులకు స్థాన చలనం. ఆరోగ్య సలహాలు పాటించండి.

**కుంభం:** వివాదాలకు దూరంగా ఉండండి. ఆర్థిక ఇబ్బందులు ఉంటాయి.

**మీనం:** ధన లాభం. వ్యాపారులకు బాగుంటుంది. వివాదాలకు దూరంగా ఉండండి.

**- పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

# చంద్రుని దక్షిణ ధ్రువంపై ఉష్ణోగ్రతలు

≫ ఉపరితలం వివిధ లోతుల లో ఉష్ణోగ్రత వైవిధ్యాలను వివరిస్తుంది. చంద్రయాన్ 3 వీటిని నమోదు చేసింది అని తెలిపింది. చంద్రుని దక్షిణ ధృవానికి సంబంధించి ఇది మొదటి ప్రొఫైల్. వివరణాత్మక పరిశీలనలు జరుగుతున్నాయి. అని ఇస్రో చెప్పింది. దీని గురించి ఇస్రో మరింత వివరణ ఇవ్వలేదు. కానీ డేటా ఇంకా విశ్లేషిస్తన్నట్లు ఇస్రో శాస్త్రవేత్త ఒకరు చెప్పారు. షేర్‌చేసిన గ్రాఫ్ వైవిధ్యాన్ని బట్టి అక్కఉష్ణోగ్రత 10 డిగ్రీల సెల్సియస్ నుంచి 60 డిగ్రీల సెల్సియస్ పరిధిలో ఉంటుందిన. ఛాస్టే పెలోడ్ ఉపరితలం కింద 10 సెంటీమీటర్లు వ్యక్తిగత సెన్సార్లు ఉంటాయి. ఆగస్ట 23న చంద్రయాన్ 3 సేఫ్ ల్యాండింగ్ తర్వాత చంద్రుడి గుర్తించి ఇస్రో 10 వ్యక్తిగత ఉష్ణోగ్రతలు సెన్సార్లు ఉంటాయి. ఆగస్టు 23న చంద్రయాన్ 3 సేఫ్ ల్యాండింగ్ తర్వాత జరిగిన చంద్రుడి గురించి ఇస్రో అధికారికంగా ప్రకటించిన మొదటి డేటా ఇది. ప్రజా4న్ రోవర్, విక్రమ్‌ల్యాండర్‌లోని మొత్తం అయిదు పేలోడ్‌లు పరిశోధనలు కొనసాగిస్తున్నాయి. ఇప్పటివరకు వాటి పనితీరు సాధారణంగానే ఉందని ఇస్రో తెలిపింది. ప్రొపల్షన్ మాడ్యల్‌లోని పేలోడ్ నుంచి డేటా కూడా భూ కేంద్రానికి చేరుకోవడం ప్రారంభించింది. ఈ డేటా ప్రాథమిక విశ్లేషణ పూర్తయిన తరువాత చంద్రయాన్3 సేకరించిన సమాచారం వెల్లడిస్తుందనిభావిస్తున్నారు. చంద్రయాన్ సర్ఫేస్ థర్మో ఫజికల్ ఎక్స్‌పెరిమెంట్ చాస్టే పేలోడ్ జాబిల్లి దక్షిణ ధృవం సమీపంలో ని ఉపరితలం సమీపంలోని ఉపరితలం ఉష్ణలక్షణాల కొలతలను నిర్వహిస్తుంది. ఇన్‌స్ట్రుమెంట్ ఫర్ లూనార్ సిస్మిక్ యాక్టివిటీ ఐఎల్ఎస్ ల్యాండింగ్ ప్రాంతం చుట్టూ భూకంపచర్యలను కొలుస్తుంది. ఇక సాఫ్ట్ ల్యాండింగ్ కోసం ఏడు రకాల అత్యాధునిక పరికరాలను ల్యాండింగ్‌లో మాడ్యూల్‌లో అమర్చారు. ఇలా అన్ని జాగ్రత్తలు తీసుకోవడంతో చంద్రయాన్ 3 ల్యాండర్ సురక్షితంగా చంద్రుడి దక్షిణ ధృవంపై దిగిన తొలి మానవ నిర్మిత ప్రోబ్‌గా చరిత్ర సృష్టించింది. ఇక చంద్రయాన్ 3 మూడు లక్ష్యాల్లో రెండింటిని ఇప్పటికే చేరుకుంది. మొదటిది చంద్రుడి దక్షిణ ధృవంపై సాఫ్ట్ ల్యాండింగ్, రెండోది చంద్రుడి ఉపరితలంపైరోవర్‌దిగి, సంచరించడం. ఈ రెండు ఇప్పటికే జరిగాయి. మూడోది ల్యాంర్, ఓవర్‌లు కలిసి చంద్రుడి ఉపరితలంపై పరిశోధనలు చేస్తున్నారు.

## తెలుగు భాష ఎంతో ఘనం.. పురాతనం

≫ 'సంస్కృత భారతీ'ఆధ్వర్యంలో సంస్కృతంలో మాట్లా క్యాంప్ నిర్వహిస్తామన్నారు. ప్రజలకు ఈ భాషను బోధించడంలో భాగంగా జరిగే క్యాంపులో మీరు పాల్గొనవచ్చు. అంతేకాదు తెలుగు కూడా సంస్కతంలా పురాతనమన భారతీయ భాష . ఆగస్టు 29న తెలుగు భాషా దినోత్సవం నిర్వహింహించుకుం చుకుంటున్నాం. ప్రస్తుతం దేశవ్యాప్తంగా మేరీ మాటి మేరీ దేశ్ కార్యక్రమం జరుగుతోంది. సెప్టెంబర్ నెలలో దేశ వ్యాప్తంగా ప్రతి ఇల్లు, ప్రతి గ్రామం నుంచి మట్టి నమైనా సేకరించే కార్యక్రమం ఉద్యమస్థాయిలో జరుగుతుంది అని ప్రధాని మన్‌కీబాత్‌లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ విశ్వవిద్యాలయాల క్రీడల్లో పాల్గొన్న అమ్లాన్, ప్రగతి, ప్రియాంక తదితరులతో ముచ్చటించారు. వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు.

# రైతులకు భరోసా ఇచ్చేందుకే ఖమ్మం సభ

≫ గారడీ చేయడంపై వ్యంగ భాణాలు సంధించారు. రుణమాఫీ అన్న కేసీఆర్ వాటి రద్దు వడ్డీలకే సరిపోలేదన్నారు. రైతులకు అన్యాయం జరుగుతుంటే కేసీఆర్ మౌనంగా ఉన్నారని అన్నారు. పంటల బీమా పథకం అమలుకు నోచుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రైతాంగానికి భరోసా ఇచ్చేందుకే ఖమ్మంలో ఈ సభ నిర్వహించామని, తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాగానే రైతాంగాన్ని ఆదుకోవడంతో పాటు ధరణి అక్రమాలపై కూడా చర్యలు తీసుకుంటామని అన్నారు.

**సీఎం కేసీఆర్ దొంగ దీక్షను బయటపెట్టిన జిల్లా ఖమ్మం : బండి సంజయ్**

అవినీతిపరుల గుండెల్లో కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షా చిచ్చర పిడుగు అని బీజేపీ ఎంపీ బండి సంజయ్‌కుమార్ అన్నారు. రైతు గోస-బీజేపీ భరోసా పేరిట జరిగిన బహిరంగ సభలో ఎంపీ బండి సంజయ్ ప్రసంగించారు. సీఎం కేసీఆర్ దొంగ దీక్షను బయటపెట్టిన జిల్లా ఖమ్మం జిల్లా అని, కేసీఆర్ మళ్లీ మోసం చేసేందుకు ప్రజల ముందుకు వస్తున్నారని, కేసీఆర్‌కు ఎన్నికలు వస్తేనే హామీలు గుర్తుకు వస్తాయని బండి ఎద్దేవా చేశారు. కేసీఆర్, కాంగ్రెస్ నేతల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. డబుల్ ఇంజన్ సర్కార్ వస్తేనే తెలంగాణ బాగుపడుతుందన్నారు.

**సబ్సిడీలన్నీ ఎత్తేశారు : ఈటల రాజేందర్**

రైతులకు దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుబంధు ఇస్తామని చెప్పిన కేసీఆర్ అన్ని బంద్ చేశారని, ట్రాక్టర్లపై సబ్సిడి ఎత్తేశారని ఈటల రాజేందర్ మండిపడ్డారు. డ్రిప్ ఇరిగేషన్ లేదని, రైతులకు పంట అమ్ముకోవాలంటే వారం పాటు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొందని ఈటల విమర్శించారు.బీజేపీ అధికారంలోకి వస్తే రైతులు పండించిన ప్రతి గింజను కొంటామన్నారు. రైతులకు ఇవ్వాల్సిన అన్ని సబ్సిడీలు ఇస్తామన్నారు. తెలంగాణలో పేదలకు ఇప్పటికే సొంత ఇంటి కల నెరవేరలేదని అన్నారు. ఈ సభలో బీజేపీ నేతలు తరుణ్‌చుగ్, రఘునందన్‌రావు,డికె అరుణ, లక్ష్మణ్, శృతి,కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి,ఇంద్రసేనారెడ్డి,ప్రేమేందర్‌రెడ్డి,పొంగులేటి సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## కామ్రేడ్లతో 'కర' చాలనం!

≫ ఉండొచ్చని కొందరు నేతలు చెబుతున్నారు. రెండు పార్టీలు కూడా చెరో 5 సీట్లను ప్రతిపాదించి కనీసం మూడు సీట్లను కోరే అవకాశం ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. సీపీఎం ప్రతిపాదించే 5 అసెంబ్లీ స్థానాలు.. మిర్యాలగూడ, భద్రాచలం, ఇబ్రహీంపట్నం, పాలేరు, మధిర. సీపీఐ కోరే 5 అసెంబ్లీ స్థానాలు మునుగోడు, వైరా, కొత్తగూడెం, హుస్నాబాద్, బెల్లంపల్లి స్థానాలు ఉన్నాయి. అయితే ఆదివారం రాత్రి పొద్దుపోయాక కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నేతలు సీపీఐ, సీపీఎం నేతలతో న్యూఎమ్మెల్యే క్వార్టర్స్‌లో సమావేశం నిర్వహించినట్టు తెలిసింది. అయితే ఈ చర్చల్లో పొత్తులపై చర్చించారా? లేకపోతే అవగాహన మేరకు ఎన్నికల్లో పోటీ చేయాలని భావించారా? అనేది తెలియాల్సి ఉంది.



ఖమ్మంలో ఆదివారం 'రైతు గోస- బిజెపి భరోసా' సభలో విల్లు ఎక్కుపెట్టిన అమిత్‌షా




సభలో 'సేవ్ టిటిడి' ప్లకార్డు ప్రదర్శిస్తున్న బాలుడు

# సాగనంపుదాం

≫ కొనుగోలు చేసిందని కానీ ధాన్యం కొనుగోలుపై కేసీఆర్ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో పదేండ్లలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రైతులు కోసం రూ.7లక్షల కోట్లు కేటాయిస్తే తమ ప్రభుత్వం తొమ్మిదేండ్లలో ఒకతెలంగాణ రాష్ట్రానికే రూ.20లక్షల కోట్లు ఇచ్చిందని అమిత్ షా పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో 265 మిలియన్ టన్నుల పంట దిగుబడి సాధిస్తే తమ బిజెపీ ప్రభుత్వ హయాంలో 313 మిలియన్ మెట్రిక్ టన్నుల దిగుబడి సాధించామన్నరు. 11 కోట్ల మంది రైతులకు కిసాన్ సమృద్ధి యోజన కింద 2,60వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. రైతుల కోసం 10వేల ఎస్‌టీవోలను నిర్మిస్తున్నామని అమిత్‌షా అన్నారు. గత యూపీఏ ప్రభుత్వం ఉమ్మడి ఏపి అభివృద్ధికి రూ.10కోట్లు ఇస్తే తమ ప్రభుత్వం ఒక తెలంగాణకే రూ.2.80లక్షల కోట్లు ఇచ్చిందన్నారు. 80 కోట్ల మందికి ఉచిత బియ్యం, 11లక్షల మందికి ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్‌లు ఇచ్చామని ఆయన పేర్కొన్నారు. 2.50లక్షల ఇండ్లు మంజూరు చేశామని అమిత్‌షా తెలిపారు.

**కేసీఆర్ కారు స్టీరింగ్ ఓవైసీ చేతిలో ఉంది**

ఎంఐఎం నేత ఓవైసీ చేతిలో కేసీఆర్ కారు స్టీరింగ్ ఉందని అమిత్‌షా అన్నారు. హిందువులపై అనేక ఆగడాలకు పాల్పడిన రాజాకార్లకు అండగా ఉన్న ఆ పార్టీతో అంటకాగుతున్న బీఆర్ఎస్ పార్టీతో బీజేపీ ఎన్నటికి కలవదని అమిత్‌షా స్పష్టం చేశారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే ఇటీవల తెలంగాణలో జరిగిన సభలో మాట్లాడుతూ .. బిజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని పచ్చి అబద్దాలు చెపుతున్నారని అన్నారు. వాస్తవానికి బీజేపీ, ఎంఐఎం నాయకుడు ఓవైసీ కూర్చున్న వేదికను సైతం పంచుకోదని అన్నారు. కాంగ్రెస్ ఎంఐఎం, బీఆర్ఎస్ మూడు కుటుంబ పార్టీలన్నారు. కాంగ్రెస్ 4జీ అంటూ నెహ్రూ, ఇందిరా, రాజీవ్, రాహూల్, బీఆర్ఎస్ 2జీ కేసీఆర్, కేటీఆర్, కాగా ఎంఐఎం 3జీ వోవైసీల పార్టీ అన్నారు. ఇవన్ని ఒక్కటేనని ఆయన పేర్కొన్నారు.

**ఈసారి భద్రాచలం రాముడి కళ్యాణానికి బిజేపీ సీఎం**

భక్తరామదాసును నైజాం రాజులు 12 ఏండ్ల పాటు జైలులో పెట్టారని అమిత్‌షా అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో సహా గతంలో కూడా పాలకులు శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలం వెళ్ళి దగ్గరుండి కళ్యాణం జరిపించారని అన్నారు. అయితే కేసీఆర్ కారు భద్రాచలం వరకు వచ్చింది కానీ, సీతారాముల ఆలయం వరకు రావడం లేదని అమిత్‌షా పేర్కొన్నారు. అందుకు కారణం ఆ కారు స్టీరింగ్ వోవైసీ చేతిలో ఉండడం వల్లనే అలా జరుగుతుందన్నారు. అందుకే ఈ సారి బిజేపీ ముఖ్యమంత్రి కమలంతో సీతారాముల కళ్యాణానికి హాజరై జరిపిస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర సహాయ మంత్రి కిషన్‌రెడ్డి, మాజీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, అదిలాబాద్ ఎంపీ సోయం బాబురావు, బిజేపీ నాయకులు మాజీ మంత్రి ఈటెల రాజేందర్, మాజీ ఎమ్మెల్యేలు కుంజా సత్యవతి, రవీంద్రనాయక్, తమిళనాడు ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, గరికపాటి మోహన్‌రావు, ప్రకాషరెడ్డి, రఘునందన్, తదితరులు పాల్గొనగా సభ కార్యక్రమాన్ని బంగారు శృతి నడిపించారు.

# ఎస్ఐ అరెస్టు

≫ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... సైబరాబాద్ సిసిఎస్‌లో 2009 బ్యాచ్‌కు చెందిన కె.రాజేంద్ర ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నాడు. కొన్ని రోజుల క్రితం నగరంలో డ్రగ్స్ లింకులు బయటపడడంతో వాటి ఆధారంగా రాజేంద్రతో పాటు మరికొందరు సిసిఎస్ బృందం మహారాష్ట్రలోని ముంబయికి వెళ్లి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఓ నైజీరియన్ డ్రగ్ సప్లయర్ వద్ద నిషేదిత మెథక్వాలోన్ డ్రగ్స్‌ను వీరు స్వాధీనం చేసుకున్నారు. నైజీరియన్ స్మగ్లర్, స్వాధీనం చేసుకున్న మెథక్వాలోన్ డ్రగ్స్‌ను నగరానికి తీసుకువచ్చిన ఎస్ఐ రాజేంద్ర అందులో నుంచి 1,750 గ్రాముల డ్రగ్స్‌ను పక్కదారి పట్టించాడు. తన చేతివాటంతో డ్రగ్స్‌ను దొంగిలించి మణికొండలోని తన ఇంట్లో దాచిపెట్టాడు. బహిరంగ మార్కెట్‌లో దాదాపు 1కోటి రుపాయల విలువ చేసే సదరు డ్రగ్స్‌తో 5కోట్లు సంపాదించాలని రాజేంద్ర పథకం వేసినట్లు సమాచారం. ఇందులో భాగంగా గతంలో పట్టుబడిన డ్రగ్స్ స్మగ్లర్లతో ఎస్ఐ రాజేంద్ర బేరసారాలు సాగిస్తుండగా, సమాచారం అందుకున్న నార్కోటిక్ అధికారులు రాజేంద్రను వలపన్ని పట్టుకున్నారు. మణికొండలోని తన ఇంటికి సమీపంలో ఓ కారులో డ్రగ్స్‌తో సహా ఉన్న రాజేంద్రను నార్కోటిక్ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈమేరకు రాయదుర్గం పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు రాజేంద్రను శనివారం రిమాండ్‌కు తరలించారు. సోమవారం రాయదుర్గం పోలీసులు రాజేంద్ర మీద కస్టడీ పిటీషన్‌ను దాఖలు చేయనున్నట్లు సమాచారం. కాగా ఈ విషయమై వివరాలు వెల్లడించేందుకు సైబరాబాద్ పోలీసులు ముందుకు రాకపోగా, ఎస్ఐ రాజేంద్ర అరెస్టును గుట్టుచప్పుడు కాకుండా చేపట్టడం విశేషం. కాగా రాజేంద్ర గతంలో లంచం తీసుకుంటు ఏసిబి అధికారులకు సైతం పట్టుబడ్డాడు. 2013లో రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో ఎస్‌గా విధులు నిర్వహించే క్రమంలో జప్తు చేసిన ఈర్షాద్ ఖురేషీ అనే వ్యక్తి వాహనాన్ని విడిచి పెట్టేందుకు 10 వేలు లంచం తీసుకుంటుండగా, 2013 జున్ 3వ తేదీన ఏసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. దీంతో విధుల్లో నుంచి సస్పెండ్ అయిన రాజేంద్ర రెండు సంవత్సరాల అనంతరం విధుల్లో చేరగా, ఏసిబి కోర్టులో మరోవైపు లంచం కేసులో విచారణ కొనసాగింది. గత సంవత్సరం మాదాపూర్ ఎస్ఐగా బదిలీపై వచ్చిన రాజేంద్ర అక్కడ విధులు నిర్వహిస్తున్న సమయంలోనే 2022 సెప్టెంబరు 3వ తేదీన ఏసిబి కోర్టు లంచం కేసులో రాజేంద్రను దోషిగా తేల్చి రెండు సంవత్సరాల జైలు శిక్ష, 5వేల జరిమానా విధించింది. దీంతో రాజేంద్రను మరోసారి విధుల నుంచి తొలగించగా, ఏసిబి కోర్టు తీర్పుపై హైకోర్టును ఆశ్రయించి స్టే తెచ్చుకున్నాడు. దీంతో తిరిగి విధుల్లో చేరి సైబరాబాద్ సిసిఎస్‌లో ఎస్ఐగా బాధ్యతలు చేపట్టాడు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న క్రమంలోనే డ్రగ్స్ చోరీకి పాల్పడి మరోసారి వివాదస్పద పోలీసుగా మారాడు. ఇదిలా ఉండగా రాజేంద్ర సర్వీసు సీనియారిటీని బట్టి ఇటీవల పదోన్నతి సాధించాల్సి ఉండగా, లంచం కేసు, వివాదస్పద వ్యక్తిత్వం కారణంగా ఉన్నతాధికారులు రాజేంద్రను పక్కకు పెట్టినట్లు తెలుస్తుంది.

## టిటిడి బోర్డు సభ్యులు ముగ్గురు ప్రమాణం

**తిరుమల,ఆగస్టు27ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యం లక్షలమంది భక్తులు దేవదేవుని దర్శనానికి తిరుమలకు వస్తున్నారని, వారందరికీ మెరుగైన సేవలందించే భాగ్యం కలగడం తమ పూర్వజన్మసుకృతమని పలువురు ధర్మకర్తలమండలి సభ్యులు తెలిపారు. నూతనంగా ఏర్పాటైన 53వ టిటిడి ధర్మకర్తలమండలి సభ్యుల్లో ఆదివారం ముగ్గురు సభ్యులు తుడ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ ఎక్స్అఫిషీయో సభ్యుడిగా,సుదర్శన్ వేణు, నెరుసు నాగసత్యం దేవుని చెంత సభ్యులుగా ప్రమాణస్వీకారం చేశారు.నలుగురు ఎక్స్అఫీషియో సభ్యులతో కలిపి మొత్తం 28 మందితో టిటిడి బోర్డు ఏర్పాటైన విషయం విదితమే. స్వామివారి సన్నిధిలో ఆదివారం టిటిడి జెఇఒ వీరబ్రహ్మం వారాతో ప్రమాణస్వీకారం చేయించారు. స్వామివారి దర్శనాంతరం బోర్డు సభ్యులకు రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:27/08/23

DAY - SINGAM SERIES Dr No:201
1st Prize Rs.100000/- 489363
2nd Prize Rs.7000/- 32175
3rd Prize Rs.3500/-
11665 12331 19052 21209 30237
68306 72527 84250 84986 90659
4th Prize Rs.200/-
0106 1289 1344 2036 4289 4528 5332
6134 8011 9005
5th Prize Rs.100/-
0130 2991 3271 4431 4718 4733 6480
7264 7787 9645
6th Prize Rs.50/-
0054 1844 3013 4082 6464 7386 9038
0076 1858 3019 4141 6499 7399 9199
0090 1919 3087 4187 6590 7400 9312
0096 1925 3111 4245 6600 7456 9490
0150 2011 3147 4286 6669 7688 9508
0181 2035 3213 4583 6674 7801 9570
0184 2072 3312 4641 6735 7840 9649
0390 2291 3352 4843 6755 7958 9776
0633 2318 3417 5629 6837 8008 9842
0696 2502 3512 5636 6844 8125 9863
0849 2569 3548 5685 6983 8351
1498 2641 3609 5727 7002 8578
1555 2667 3755 5937 7156 8664
1804 2714 3764 5954 7276 8814
1814 2909 3848 6212 7318 8917

DAY - KUIL SERIES Dr No:201
1st Prize Rs.100000/- 781928
2nd Prize Rs.7000/- 89205
3rd Prize Rs.3500/-
00914 02197 11628 44125 49629
54147 70919 78895 93153 93983
4th Prize Rs.200/-
0386 0404 4257 4704 5667 6316 7043
7170 7873 8178
5th Prize Rs.100/-
1112 4011 4957 6618 7168 8227 8668
8708 8878 9907
6th Prize Rs.50/-
0005 1523 2975 4078 5206 7111 8594
0316 1633 2981 4098 5510 7563 8853
0502 1725 3047 4165 5524 7638 8865
0511 1827 3076 4274 5533 7773 8918
0551 1938 3103 4367 5568 7792 9352
0612 1951 3175 4398 5736 7971 9705
0693 2001 3185 4437 5774 8012 9742
0733 2043 3209 4446 5838 8119 9758
0854 2073 3437 4623 6325 8277 9812
1035 2192 3566 4860 6358 8299 9867
1081 2305 3685 4922 6379 8337
1146 2369 3875 4983 6470 8347
1289 2430 3886 4996 6532 8479
1416 2593 3940 5083 6684 8528
1427 2723 4038 5122 6818 8530

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:27/08/23

DAY - ROSA SERIES Dr No:201
1st Prize Rs.100000/- 647402
2nd Prize Rs.7000/- 39033
3rd Prize Rs.3500/-
04715 09723 26466 27682 67171
67619 77232 81359 84037 89736
4th Prize Rs.200/-
0189 1091 1492 2882 3241 3487 5888
7556 8700 9822
5th Prize Rs.100/-
0240 1906 2255 3124 3304 4122 5636
6223 9345 9718
6th Prize Rs.50/-
0119 1114 3197 4506 6022 7700 9053
0206 1158 3215 4552 6321 7742 9125
0233 1268 3628 4754 6407 7834 9164
0243 1429 3681 4812 6431 8067 9612
0287 1515 3755 4832 6539 8157 9651
0337 1569 3879 4904 6540 8232 9764
0367 1750 3925 4908 6601 8273 9861
0418 1908 3947 5011 6755 8390 9877
0509 2042 3953 5497 6798 8598 9921
0591 2369 4036 5531 6803 8623 9938
0801 2454 4101 5565 6861 8672
0820 2779 4106 5711 7428 8689
0860 2872 4169 5801 7494 8845
0969 3010 4201 5852 7506 8912
1099 3107 4348 5890 7611 8968

DAY - DEAR SERIES Dr No:201
1st Prize Rs.100000/- 968541
2nd Prize Rs.7000/- 46580
3rd Prize Rs.3500/-
02222 33999 40917 42175 45593
46977 47328 49039 50242 63264
4th Prize Rs.200/-
1143 1422 2081 2789 4000 4719 5750
7088 7302 7474
5th Prize Rs.100/-
0882 1906 2191 2836 3163 4350 5154
5632 8206 8890
6th Prize Rs.50/-
0128 2644 4055 5495 6681 7952 9068
0328 2719 4136 5615 6700 8100 9143
0430 2849 4197 5657 6917 8236 9151
0484 2859 4259 5927 7171 8266 9168
0555 3024 4391 5935 7248 8277 9289
0653 3231 4553 6057 7262 8597 9363
0656 3450 4904 6150 7376 8690 9499
0959 3472 4914 6270 7416 8726 9620
1230 3578 4946 6324 7504 8752 9848
1335 3582 4988 6341 7529 8815 9924
1694 3622 5085 6456 7605 8816
1751 3651 5265 6520 7608 8818
2138 3686 5315 6575 7660 8867
2154 3832 5388 6620 7842 8887
2569 3921 5424 6678 7942 9006

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:27/08/23

DAY - THANGAM SERIES Dr No:201
1st Prize Rs.100000/- 128709
2nd Prize Rs.7000/- 10923
3rd Prize Rs.3500/-
04143 10937 19655 19773 26789
31899 57050 90072 91693 99309
4th Prize Rs.200/-
0303 1590 1978 2375 2496 3837 6638
7704 7916 9303
5th Prize Rs.100/-
0033 1736 1766 2314 3032 3051 5625
6353 8565 9610
6th Prize Rs.50/-
0105 1053 2529 4632 5598 7367 8828
0148 1214 3012 4675 5693 7413 8842
0285 1264 3060 4679 5732 7451 9197
0311 1358 3285 4745 5763 7651 9210
0321 1416 3425 4782 5887 7823 9211
0347 1469 3641 4827 5909 7949 9234
0388 1666 3686 4856 6210 8007 9325
0406 1723 3689 4946 6247 8071 9650
0453 1745 3697 5127 6461 8102 9846
0601 1772 3862 5138 6480 8114 9994
0743 1785 3933 5375 6830 8120
0798 2045 4122 5390 6853 8497
0942 2241 4153 5421 6930 8546
0979 2398 4490 5476 6995 8584
1039 2405 4603 5491 7332 8730

DAY - VAIRAM SERIES Dr No:60
1st Prize Rs.50000/- 843966
2nd Prize Rs.7000/- 36672
3rd Prize Rs.3500/-
01226 23012 24057 25384 28233
38813 44035 69270 78237 94468
4th Prize Rs.200/-
0810 0932 1084 2712 3057 3331 6065
6116 7895 9734
5th Prize Rs.100/-
0602 2354 2733 2797 3249 3666 3697
6711 7677 8754
6th Prize Rs.50/-
0019 1253 3174 4370 6075 7616 9349
0099 1379 3233 4603 6109 7692 9575
0183 1562 3307 4637 6152 7743 9628
0275 1598 3463 4712 6159 7768 9766
0307 1650 3508 4726 6164 7814 9795
0378 1820 3578 4731 6215 7911 9866
0384 1853 3672 4801 6544 7987 9879
0404 2261 3754 5066 6851 8007 9894
0433 2342 3792 5197 6856 8082 9908
0610 2422 3821 5315 6954 8140 9969
0757 2505 3947 5478 6985 8177
0856 2567 3948 5481 7066 8358
0991 2641 4104 5701 7071 8450
1048 2851 4127 5773 7242 8495
1119 2945 4146 6001 7288 9135

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:27/08/23

DAY - NALLANERAM SERIES Dr No:201
1st Prize Rs.50000/- 328119
2nd Prize Rs.7000/- 49819
3rd Prize Rs.3500/-
08278 19024 24564 30141 37752
39480 60530 61839 76272 90434
4th Prize Rs.200/-
0831 1142 2033 3118 3675 4135 7525
9410 9641 9936
5th Prize Rs.100/-
0982 2162 2924 3217 5207 6244 8179
8853 8876 9231
6th Prize Rs.50/-
0034 1192 3211 4498 5658 7555 9186
0070 1729 3218 4595 5769 7599 9265
0177 1818 3256 4636 5785 7624 9268
0340 2044 3283 4800 5868 7661 9369
0626 2081 3335 4810 6215 7770 9390
0632 2087 3637 4915 6371 7806 9566
0670 2293 3651 4948 6388 8087 9603
0695 2367 3887 4978 6412 8257 9735
0724 2550 3929 5011 6922 8272 9736
0766 2595 3939 5148 7052 8369 9924
0802 2719 4133 5165 7279 8392
1029 2958 4173 5248 7340 8438
1073 2982 4245 5306 7348 8475
1096 3177 4346 5315 7389 9163
1139 3205 4432 5637 7417 9177

DAY - MANI SERIES Dr No:60
1st Prize Rs.50000/- 281703
2nd Prize Rs.7000/- 82881
3rd Prize Rs.3500/-
03763 09376 11966 38910 40938
51771 53919 60181 93893 99763
4th Prize Rs.200/-
0093 0731 2000 3220 4923 5571 7509
7528 9206 9975
5th Prize Rs.100/-
1039 1785 1922 2893 4079 6171 6998
7291 7702 9323
6th Prize Rs.50/-
0275 1468 2656 4383 5386 6667 8625
0316 1474 2680 4403 5451 6864 9227
0441 1520 2688 4408 5512 6870 9490
0481 1658 2784 4421 5521 7269 9507
0635 1859 3007 4538 5554 7270 9618
0798 2030 3134 4789 5758 7843 9691
1049 2067 3152 4978 5982 7906 9700
1089 2098 3291 5056 6118 8039 9844
1202 2113 3454 5057 6165 8304 9946
1225 2131 3490 5166 6314 8362 9976
1388 2292 3528 5201 6415 8437
1391 2296 3760 5206 6428 8512
1400 2516 3920 5272 6452 8570
1429 2561 3996 5325 6605 8591
1459 2630 4066 5384 6652 8615

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:27/08/23

DAY - KUMARAN SERIES Dr No:201
1st Prize Rs.50000/- 127410
2nd Prize Rs.7000/- 82217
3rd Prize Rs.3500/-
04144 05542 10070 11783 17048
24505 36478 48456 80146 85817
4th Prize Rs.200/-
0608 1136 1361 3563 4625 5908 6237
6814 7153 7454
5th Prize Rs.100/-
0304 2423 3028 4176 5502 6756 8323
8557 8685 9887
6th Prize Rs.50/-
0138 2215 3836 5388 6544 8333 9434
0194 2288 3871 5608 6547 8356 9483
0286 2295 3883 5615 6772 8405 9651
0473 2384 4095 5666 6980 8416 9717
0504 2413 4283 5675 7051 8573 9738
0543 2875 4358 5704 7054 8592 9766
0580 2905 4447 5808 7113 8613 9863
0661 2909 4557 6090 7318 8662 9878
1070 2944 4593 6302 7357 8882 9909
1181 3043 4699 6320 7442 8887 9948
1343 3109 4851 6356 7663 8902
1782 3213 5136 6409 7817 8987
1838 3224 5322 6482 7820 9019
2052 3280 5324 6487 7933 9288
2087 3425 5340 6516 8092 9423

DAY - VISHNU SERIES Dr No:201
1st Prize Rs.50000/- 734946
2nd Prize Rs.7000/- 45609
3rd Prize Rs.3500/-
05358 08813 25312 45287 46156
52464 70933 83557 92842 99830
4th Prize Rs.200/-
0222 1115 2052 3276 3781 5890 5958
7871 8002 8576
5th Prize Rs.100/-
0855 1847 3122 4665 5428 7455 8056
8198 9273 9372
6th Prize Rs.50/-
0070 0884 2348 3869 5143 6711 8852
0204 1063 2410 3927 5209 6808 8856
0211 1187 2501 3963 5229 6809 9141
0230 1221 2556 3969 5505 7030 9514
0305 1341 2575 3997 5653 7261 9583
0345 1396 2659 4150 5715 7281 9720
0362 1479 3024 4203 5766 7373 9858
0486 1489 3035 4321 5971 7844 9864
0618 1768 3058 4411 6091 7882 9897
0629 1961 3059 4447 6212 7928 9962
0716 2113 3163 4833 6278 8219
0779 2144 3277 4851 6335 8239
0832 2233 3493 4892 6475 8299
0851 2285 3579 4912 6683 8355
0876 2335 3664 4994 6694 8622

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:27/08/23

SWARNALAXMI SERIES Dr No:201
1st Prize Rs.50000/- 913205
2nd Prize Rs.7000/- 57182
3rd Prize Rs.3500/-
13638 24207 24802 35716 46146
68367 79410 81210 92308 92746
4th Prize Rs.200/-
0502 0542 0558 1930 2563 3144 4567
4806 4939 8206
5th Prize Rs.100/-
0874 0998 2141 4511 6207 6341 6496
7140 7878 7918
6th Prize Rs.50/-
0180 1999 3053 4463 6187 7292 8876
0271 2064 3157 4626 6418 7443 8928
0332 2097 3214 4826 6433 7552 8988
0567 2155 3359 4878 6493 7574 9088
0753 2250 3464 4997 6550 7696 9411
0867 2353 3470 5000 6643 7807 9413
1169 2419 3655 5124 6793 7904 9424
1201 2466 3696 5415 6800 8008 9639
1345 2496 3700 5605 6840 8056 9718
1361 2600 3801 5705 6843 8169 9722
1394 2721 3914 5715 6923 8360
1423 2949 4010 5812 6946 8396
1505 2977 4225 5897 6980 8631
1617 3027 4343 5996 7056 8652
1699 3048 4377 6047 7179 8755

DAY - LION SERIES Dr No:60
1st Prize Rs.50000/- 612579
2nd Prize Rs.7000/- 91316
3rd Prize Rs.3500/-
12295 12817 23948 34277 45361
56676 67594 78341 89748 91820
4th Prize Rs.200/-
0624 4880 5327 5624 6023 7010 7029
7318 7401 8685
5th Prize Rs.100/-
0254 0447 1264 2184 2424 3205 6236
6669 8391 8531
6th Prize Rs.50/-
0061 1764 3405 4396 6457 7526 8863
0204 1851 3472 4501 6533 7585 8899
0318 1902 3560 4550 6614 7657 9019
0377 1972 3695 4593 6646 7740 9237
0418 2168 3743 4708 6673 7944 9253
0483 2175 3789 4729 6692 8026 9493
0558 2310 3816 5239 6762 8104 9737
0854 2403 3822 5406 6794 8115 9830
1065 2416 3878 5472 6881 8223 9922
1298 2421 3896 5600 6915 8524 9981
1371 2460 3978 5732 7043 8547
1388 2470 4015 6188 7070 8587
1447 2756 4098 6212 7165 8622
1552 2786 4155 6228 7220 8759
1715 3098 4157 6382 7417 8812

# పోలీసు శాఖకు తలవంపుగా మారిన నేరగాళ్లతో మిలాఖత్

- నిన్నటివరకు దొంగలతోనే దోస్తీ.. నేడు డ్రగ్స్ స్మగర్లతో చెట్టపట్టాల్
- బోయిన్‌పల్లి మాండ్రక్స్ ఘటనను గుర్తుచేసిన ఎస్ఐ రాజేందర్ వ్యవహారం

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** పోలీసు అధికారుల్లో కొందరు నేరగాళ్లతో చెలిమి చేస్తుండడం మొత్తం పోలీసు విభాగానికే చెడ్డపేరు తెస్తోంది. సైబరాబాద్‌లో సై బర్ క్రైం ఎస్ఐగా వున్న రాజేందర్ ఏకంగా ఒక డ్రగ్స్ స్మగ్లర్ నుంచి మాదకద్రవ్యాలను జప్తు చేసిన సమయంలో కొంతమేర నొక్కేసి, దానిని బహిరంగ మార్కెట్లో విక్ర యించేందుకు ప్రయత్నిస్తూ తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) అధికారులకు దొరికిపోవడం సంచలనం రేపింది. డ్రగ్స్ స్మగ్లర్ నుంచి జప్తు చేసిన మాదక ద్రవ్యాలను ఒక ఎస్ఐ సర్కారుకు ఇవ్వకుండా తన వద్ద దాచుకోవడం ఇటీవల కాలంలో ఇదే తొలిసారిగా చెప్పాలి. 25యేళ్ల క్రితం బోయిన్‌పల్లి వద్ద అప్పట్లో ఇంటెలిజెన్స్‌లో డిఎస్‌పిగా వున్న ఓ అధికారి తనకు సన్నిహితంగా వుండే మహిళతో కారులో వెళుతూ పెద్ద మొత్తంలో మాండ్రాక్స్‌తో దొరికిపోవడం అప్పట్లో దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ ఘటనలో సదరు డిఎస్‌పితో పాటు ఆయనతో పాటు వున్న మహిళ ఈ కేసులో సుధీర్ఘ కాలం పాటు జైల్లో వుండాల్సి వచ్చింది.

నేరగాళ్లతో పోలీసుల చెట్టాపట్టాల్ హద్దులు మీరుతున్నాయి. ఇప్పటి వరకు దొంగలతో పాటు ఇతర నేరగాళ్లతోనే స్నేహంగా వుండే పోలీసులు ఇప్పుడు మాదకద్రవ్యాల స్మగ్లర్లతో చెట్టాపట్టాల్ వరకు ఎదిగారు. సైబరాబాద్‌లో సైబర్ క్రైం ఎస్ఐ రాజేందర్ ఒక డ్రగ్స్ స్మగ్లర్‌ను మహారాష్ట్రలో అరెస్టు చేసిన సమయంలో అతని వద్ద లభించిన మాదకద్రవ్యాలలో కొంతభాగం సర్కారుకు ఇవ్వకుండా తన వద్ద దాచుకుని, దానిని బహిరంగ మార్కెట్లో విక్రయించేందుకు యత్నించాడు. అయితే సదరు డ్రగ్స్ స్మగ్లర్ మరో కేసులో విచారణ ఎదుర్కొనే సమయంలో ఎస్ఐ రాజేందర్ బండారం బయటపెట్టడంతో దీనిపై టి.నాబ్ అధికారులు పక్కాగా వ్యవహరించి, ఎస్ఐ ఇంటిపై దాడి చేసి మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు. దీంతో పాటు ఎస్ఐ రాజేందర్‌ను అరెస్టు చేశారు. కాగా ఎస్ఐ రాజేందర్ ఇదివరకే ఎసిబి కేసులో ఉద్యోగం పోగొట్టుకో గా హైకోర్టు నుంచి స్టే రావడంతో కొనసాగుతుండగా ఇప్పుడు ఏకంగా డ్రగ్స్ కేసులో దొరికిపోయాడు. రాజేందర్ విషయం అలావుంచితే ఇంతకు ముందు అనేక మంది పోలీసు అధికారులు నేరగాళ్లతో చెలిమి చేసి ఉద్యోగాల నుంచి సస్పెండ్ అయ్యారు. ఇందులో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లకు చెందిన వారు అనేక మంది వున్నారు. దీంతో పాటు ఐదేళ్ల క్రితం రాష్ట్రంలో సంచలనం రేపిన ఎంసెట్ స్కాంను విచారించిన సిఐడికి చెందిన ఓ ఇన్‌స్పెక్టర్ వరంగల్‌లో ఓ నిందితుడి నుంచి 50 వేల రూపాయలు తీసుకుని దొరికిపోయాడు. ఇక సైబరాబాద్, రాచకొండ పరిధుల్లో వున్న ఎస్ఓటికి చెందిన కొందరు అధికారులు గతంలో కరడుగట్టిన నేరగాళ్లను అరెస్టు చేసే సమయంలో వారి వద్ద నగదును కాజేసిన ఉదంతాలు అనేకం వున్నాయి. ఈ క్రమంలో కొందరిపై వేటు పడింది. ఇక ఏడాది క్రితం సిటీ పోలీసు విభాగాని కి చెందిన ఓ కానిస్టేబుల్ ఏకంగా స్టూవర్ట్‌పురం దొంగల ముఠాకు తన ఇంట్లోనే ఆశ్రయం ఇచ్చి వారిచేత దొంగతనాలు చేయించి, చివరగా నల్లగొండ పోలీసులకు చిక్కా డు. దీంతో పాటు రియల్ ఎస్టేట్ రంగంలో నేరచరిత్ర వున్న వారి నుంచి కొందరు ఎసిపిలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకుని ఉద్యోగాల నుం చి సస్పెండ్ అయిన ఘటనలు కూడా వున్నాయి. దీనికి భిన్నంగా హవాలా నగదును తరలిస్తూ దొరికిపోయిన పోలీసులు కూడా వున్నారు. వీటన్నింటికి భిన్నంగా ఎస్ఐ రాజేందర్ వ్యవహారంగా చెప్పాలి. 25 ఏళ్ల క్రితం బోయిన్‌పల్లిలో అప్పటి ఇంటెలిజెన్స్ డిఎస్‌పి ఒకరు తనకు సన్నిహితంగా వుండే మహిళతో కారులో వెళుతుండగా టాస్క్‌ఫోర్స్ దాడిలో ఏకంగా పెద్ద మొత్తంలో మాండ్రక్స్ అనే మాదకద్రవ్యం పట్టుబడింది. ఈ కేసులో సదరు డిఎస్‌పితో పాటు కారును, మహిళను అరెస్టు చేశారు. ఈ కేసు నుంచి డిఎస్‌పిని తప్పించేందుకు రాజకీయ నేతలతో పాటు కొందరు ఉన్నతాధికారులు విశ్వప్రయత్నాలు చేసినా లాభం లేకుండా పోయింది. ఈ కేసులో డిఎస్ పితో పాటు ఆయనతో పాటు వున్న మహిళ కూడా చాలాకాలం పాటు జైల్లో వుండాల్సి వచ్చింది. ఈ ఘటన అప్పట్లో దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. అప్పట్లో మాండ్రాక్స్ డ్రగ్స్ అంటే ఫేమస్‌గా వుండేది. ఆ తరువాత ఇప్పటి వరకు పోలీసు అధికారి ఎవరూ డ్రగ్స్‌తో పట్టుబడలేదని చెప్పాలి. కొందరు అధికారులు మాదకద్రవ్యా ల స్మగ్లర్లతో మిలాఖత్ అయినట్లు ఆరోపణలు వచ్చినా నేరుగా వారి నుంచి డ్రగ్స్ తీసుకుని, వాటిని సర్కారుకు దఖలు పరచకుండా తన వద్దే వుంచుకుని, దానిని బ హిరంగ మార్కెట్లో అమ్మి సొమ్ము చేసుకోవాలని ప్రయత్నించి దొరికిపోవడం మాత్రం ఇదే తొలిసారిగా పోలీసులే చెబుతున్నారు.

**ఉన్నతాధికారుల అజమాయిషీ లేక ఇటువంటి ఘటనలు**

ఇదిలావుండగా పోలీసు శాఖలో కీలకంగా వుండే ఎస్ఐ స్థాయి అధికారి ఏకంగా డ్రగ్స్ స్మగ్లర్ నుంచి మాదకద్రవ్యాన్ని తీసుకుని, దానిని అమ్మేందుకు యత్నించిన ఘటన పోలీసు శాఖకు తలవంపుగా తేలింది. ఇలాంటి ఘటనలు జరగడానికి క్షేత్రస్థాయిలో వుండే అధికారులపై ఉన్నతాధికారుల అజమాయిషీ కొరవడడమేనని నిపు ణులు అంటున్నారు. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందనే దానిపై ఉన్నతాధికారులు నిత్యం పర్యవేక్షణ చేయడంతో పాటు ఒకటికి నాలుగుమార్లు క్రాస్ చెకింగ్ చేస్తే ఇటు వంటి ఘటనలు జరిగేందుకు ఆస్కారం వుండవని వారంటున్నారు.

## బాల పురస్కార్ అవార్డుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ (పీఎంఆర్‌బీపీ) అవార్డులు-2024 కోసం కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ దరఖాస్తులను కోరుతోంది. 18 యేళ్ల లోపు చిన్నారుల నుండి ఈ దరఖాస్తులను అహ్వానిస్తోంది. ఆన్‌లైన్‌లో దరఖాస్తులను సమర్పించేందుకు ఈ నెల 31 చివరితేదీ వెల్లడించింది. నిస్వార్థ ధైర్య సాహసాలు ప్రదర్శించిన, క్రీడలు, సామాజిక సేవలు, శాస్త్ర సాంకేతికత, పర్యావరణం, కళలు, సంస్కృతి, ఆవిష్కరణల రంగాల్లో అత్యుత్తమ విజయాలు సాధించిన పిల్లలు ఈ అవార్డుకు అర్హులు. తమ దరఖాస్తులను ఎడబ్ల్యుఎఆర్‌డి.జిఒవి.ఇన్ పోర్టల్‌లో ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ వార్డుకు ఎంపికైన పిల్లలకు పతకం, సర్టిఫికెట్, ప్రశంసాపత్రాన్ని ఇస్తుంది. ఈ పురస్కారానికి ఎంపికైన పిల్లలకు భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డును అందచేస్తారు.




## మంచిర్యాల బిఆర్ఎస్‌లో అసమ్మతి స్వరం

అభ్యర్థిని మార్చకుంటే ఓటమి తప్పదు: మాజీ ఎమ్మెల్యే

అనుచరులతో గడ్డం అరవిందరెడ్డి ఆత్మీయ సమ్మేళనం

**మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త:** రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల పేర్లను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించిన నేపథ్యంలో మంచిర్యాల బిఆర్ఎస్ అసమ్మతి స్వరం వినిపిస్తోంది. మంచిర్యాల సిట్టింగ్ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావుకు మరోసారి అశకాశం కల్పించడం పట్ల తెలంగాణ ఉద్యమకారుడు మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవింద రెడ్డి తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో అరవింద రెడ్డి తెలంగాణ ఉద్యమకారులు,అనుచరులు, పార్టీ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అరవింద రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ సమస్యలు పరిష్కరించడంలో దివాకర్ రావు విఫలమయ్యారని, ప్రజలు, కార్యకర్తలు మార్పు కోరుకుంటున్నారని, అభ్యర్థిని మార్చకపోతే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తప్పదని, టికెట్ కేటాయింపు పై పునరాలోచన చేయాలన్నారు. త్వరలో కేటీఆర్, హరీష్ రావు వీలైతే ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి మంచిర్యాల అభ్యర్థిని మార్చాలని కోరుతామన్నారు. మంచిర్యాలలో దొరల పెత్తనం మొదలైందని, ప్రతీసారి ఒకే సామాజికవర్గానికి టికెట్ కేటాయిస్తున్నారని, మంచిర్యాల నియోజకవర్గంలో అధిక సంఖ్యలో ఉన్న బిసి సామాజికవర్గానికి చెందిన వ్యక్తికి అవకాశం కల్పించాలన్నారు. అభ్యర్థిని మార్చకపోతే తామే బిసి సామాజిక వర్గానికి చెందిన నాయకుడిని మంచిర్యాల నియోజకవర్గంలో గెలిపించుకుంటామని బీఆర్ఎస్ అధిష్టానాన్ని హెచ్చరించారు. మంచిర్యాల నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయగలిగే నాయకుడిని గెలిపించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలు అరవింద రెడ్డికి తమ మద్దతు తెలిపారు. ఏది ఏమైనప్పటికి మంచిర్యాల బీఆర్ఎస్ అభ్యర్థిని మార్చి, బిసి సామాజికవర్గానికి చెందిన నాయకుడికి టికెట్ కేటాయించాలనే వాదన పెద్ద ఎత్తున వినిపిస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో అరవింద రెడ్డి మద్దతుతోనే నడిపెల్లి దివాకర్ రావు మూడవ సారి ఎమ్మెల్యే గెలుపొందారని, మంచిర్యాల అభ్యర్థి మార్పు అంశంపై కేసీఆర్ ఏ నిర్ణయం తీసుకుంటారో అని పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు.

## సిఎం కాదు.. ఎన్నికల్లో సింగిల్ డిజిట్ తెచ్చుకోండి

అమిత్‌షా వ్యాఖ్యలపై మంత్రి హరీశ్‌రావు కౌంటర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 27:** ఖమ్మం సభలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర వైద్యారోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు స్పందించారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. నూకలు మాకు చెల్లడం కాదు.. తెలంగాణ ప్రజలు నూకలు తినాలని మీ మంత్రి పీయూష్ గోయల్ వెక్కిరించినప్పుడే బిజెపికి ఇక్కడ నూకలు చెల్లిపోయాయని వ్యాఖ్యానించారు. బ్యాట్ సరిగా పట్టుకోవడం చేతకాని మీ అబ్బాయికి ఏకంగా బిసిసిఐలో కీలక పదవి ఎలా వరించిందో అందరికీ తెలుసునన్నారు. అలాంటిది మీరు కుటుంబ పాలన గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని పేర్కొన్నారు.

పెద్దఎత్తున రైతులు ఉద్యమిస్తే కార్పొరేట్ కొమ్ముకాసే చట్టాలను ఉపసంహరించుకుని తోకముడిచిన మీరా... రైతు బాంధవుడైన కెసిఆర్‌ను విమర్శించేది. 2జీ,3జీ,4జీ కాదు. కేంద్రంలో దశాబ్ద కాలంగా నాజీలను మించిన నియంతృత్వ పాలన మీది. రాబోయే ఎన్నికల్లో మీరు మాజీలే. సిఎం పదవి కాదు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో సింగిల్ డిజిటల్ తెచ్చుకునే ప్రయత్నం చేయండి. అబద్దపు విమర్శలు, అవుట్ డేటెడ్ ఆరోపణలతో రాసిచ్చిన స్క్రిప్టుతో కేంద్ర హోం మంత్రి స్కిట్ చేశారు' అంటూ మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు.

## లేగదూడపై చిరుతపులి దాడి

**వెల్దుర్థి( మాసాయిపేట), ఆగస్టు 27, ప్రభాతవార్త:** మాసాయిపేట మండలం లోని చెట్ల తిమ్మాయిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పుటిగుట్ట తండా పరిసరాల్లో శనివారంరాత్రి ఓ లేగదూడపై చిరుతపులి దాడిచేసింది. ఘటన వివరాలు ఇలా వున్నాయి. పులిగుట్ట తండాకు చెందిన మాలోత్ కృష్ణ తన పొలం వద్ద ఎప్పటిలాగే పాడి పశువులను కట్టేసి ఉంచాడు. ఆదివారం తెల్లవారుజామున వెళ్లి చూడగా లేగదూడను చిరుతపులి దాడిచేసి చంపివేసి శరీరంలోని సగభాగం తినగా పడివున్న సగభాగం కబేళాన్ని చూసి కృష్ణ గ్రామస్తులకు, అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న అటవీశాఖ అధికారి ఓంప్రకాష్ సంఘటన స్థలానికి వెళ్లి పాదముద్రలను పరిశీలించారు. పాద ముద్రలను బట్టి చిరుతపులిగా నిర్ధారించారు. బాధితుడు కృష్ణకు నష్టపరిహారం చెల్లించడానికి ఉన్నాతాధికారులకు నివేదిక పంపిస్తామని అటవీశాఖ అధికారి తెలిపారు.

## ఎన్టీఆర్ చిత్రంతో రూ.100 నాణెం నేడు ఆవిష్కరణ

ఢిల్లీ పయనమైన చంద్రబాబు, పురందేశ్వరి, బాలకృష్ణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 27:** టిడిపి అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హైదరాబాద్ నుంచి ఢిల్లీ బయల్దేరారు. సోమవారం (ఆగస్టు 28) రాష్ట్రపతిభవన్‌లో జరిగే కార్యక్రమంలో చంద్రబాబు కూడా పాల్గొననున్నారు. ఎన్టీఆర్ చిత్రంతో రూపొందించిన రూ.100 నాణేన్ని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము సోమవారంనాడు ఆవిష్కరించనున్నారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల నేపథ్యంలో కేంద్రం ఈ ప్రత్యేక నాణేన్ని ముద్రించింది. ఈ నాణెం ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనాలంటూ రాష్ట్రపతిభవన్ వర్గాలు చంద్రబాబుకు ఆహ్వానం పంపాయి. కాగా, ఈ ప్రత్యేక నాణెం ఆవిష్కరణ కార్యక్రమానికి బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపీ నడ్డా, ఏపీ బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి, నందమూరి కుటుంబం నుంచి బాలకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్ తదితరులకు కూడా రాష్ట్రపతిభవన్ నుంచి ఆహ్వానాలు వెళ్లినట్లు తెలుస్తోంది. అయితే, తాను ఎన్టీఆర్ భార్యనని, ఆయన చిత్రంతో ముద్రించిన నాణెం ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనే హక్కు తనకు ఉందని వైసీపీ నేత లక్ష్మీపార్వతి అంటున్నారు. ఈ మేరకు తనకు కూడా ఆహ్వానం పంపాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు లక్ష్మీపార్వతి లేఖ రాశారు. దీనిపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నదని ఆసక్తి కలిగిస్తోంది.

## కాంగ్రెస్‌తో దోస్తీ.. హుస్నాబాద్‌లో ఎర్రజెండా!

- వామపక్షాలతో కుదిరిన సయోధ్యలో హుస్నాబాద్ సిపిఐకి కేటాయింపు

**హుస్నాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** 'ఎంకి పెళ్లి సుబ్బి చావు'కు వచ్చినట్లుగా ఉంది కాంగ్రెస్ పరిస్థితి. హుస్నాబాద్ సీటు కోసం కాంగ్రెస్ పార్టీలోనే సభ్యులు పోటీ పడుతున్న తరుణంలో వామపక్షాలతో చర్చలు జరిగి హుస్నాబాద్ సీటును సిపిఐ ఎగరేసుకుపోవడంతో కాంగ్రెస్ నేతలు ముఖాలు వెలవెలబోయాయి. సాధారణ ఎన్నికలకు ముహుర్తం ఫిక్స్ కానున్న నేపథ్యంలో హుస్నాబాద్ నియోజక వర్గానికి హఠాత్తుగా ఊడిపడిన పొన్నం ప్రభాకర్‌గౌడ్ నేపథ్యంలో అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డికి తమ పార్టీలోనే కుంపటి మొదలైన దరిమిలా వీరి లొల్లికి ఫుల్‌స్టాప్ పెట్టేలా వామ పక్షాలు, కాంగ్రెస్ పార్టీ చర్చలద్వారా రాష్ట్రంలో పోటీకి సిద్ధమయ్యే పరిస్థితిలో నాలుగు స్థానాలను సిపిఐ కోరగా కాంగ్రెస్ మునుగోడు, హుస్నాబాద్ నియోజకవర్గాలను ఇచ్చేందుకు సిద్ధపడిన సమాచారంతో హుస్నాబాద్ నియోజకవర్గంలో ఇక ఎర్రజెండా ఎగరడం ఖాయమని చర్చలకు తెరలేసింది. 2018లో సైతం హుస్నాబాద్ బరిలో కాంగ్రెస్ సిపిఐకు సీటు కేటాయించగా అపుడు కాంగ్రెస్ పార్టీకి చెందిన అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి పూర్తిస్థాయిలో సహకరంచలేదని ఆరోపణలు ఉన్న నేపథ్యంలో ఈసారి సిపిఐ.. కాంగ్రెస్ పార్టీ కేడర్‌ను ప్రసన్నం చేసుకుని బిఆర్ఎస్ ఓటమికి సైఅనేలా వ్యూహం రచించాలని కమ్యూనిస్టు పార్టీ పావులు కదిపేందుకు సిద్ధమౌతోంది. 2018లో కాంగ్రెస్ పార్టీ పొత్తు నేపథ్యంలో హుస్నాబాద్‌లో బరిలోకిదిగిన చాడ వెంకటరెడ్డి 42వేలపైచిలుకు ఓట్లను సింగిల్ పార్టీగానే సంపాదించుకున్నారు. అపుడు కాంగ్రెస్‌పార్టీ పూర్తిగా సహకరించి ఉంటే కచ్చితంగా విజయం సాధించేవారమని కామ్రేడ్‌లు పలుసందర్భాల్లో అన్నారు. ఈసారి కాంగ్రెస్ పార్టీతో కుదిరిన ఒప్పందం మేరకు ఆ పార్టీలోని మిగతా కేడర్‌ను సిపిఐ తనవైపునకు తిప్పుకునేలా వ్యూహం రచించిన మీదట జాగ్రత్తగా అడుగులు వేసేందుకు సిద్ధపడుతోంది. ప్రధానంగా గీత కార్మికుల పక్షాన ఓట్లు రాబట్టుకునేలా పొన్నం ప్రభాకర్‌గౌడ్‌తో సఖ్యతతో స్నేహం కుదుర్చుకుని ఆ తర్వాత పార్లమెంట్ ఎన్నికల సమయంలో పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు సహకరించాలని ఒప్పందం చేసుకుని అడుగులు వేయనున్నట్లు సమాచారం.



సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యుడు చాడ వెంకటరెడ్డి మాట్లాడుతున్న దృశ్యం(ఫైల్)

## బిజెపికి పెరుగుతున్న ప్రజాదరణను ఓర్వలేక మళ్లీ ఆత్మత్యాగానికి సిద్ధమైన కాంగ్రెస్

- బిఆర్ఎస్‌తో కాంగ్రెస్ డీల్ : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త :** తెలంగాణలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కలిసి ముందుకెళ్లాలని నిర్ణయించుకున్నాయని, ఈ రెండు పార్టీలకు మజ్లీస్ మధ్యవర్తిత్వం వహిస్తుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే బిఆర్ఎస్‌కు ఓటేసినట్లేనని ప్రజలకు అర్థమవుతుందన్నారు. ఈ విషయంలో నష్ట నివారణ కోసం ఉపశమన చర్యల్లో భాగంగా చేవెళ్ల సభలో భాగంగా నిన్న కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే చేవెళ్ల సభలో పూర్తి అబద్దాలతో తెలంగాణ ప్రజలను మభ్యపెట్టేందుకు విఫలయత్నం చేశారన్నారు. బిజెపియేతర పక్షాల వేదికలపై కెసిఆర్ కనబడలేదన్నారు. కానీ వాస్తవం ఏంటనేది తెలంగాణ ప్రజలకు తెలుసునన్నారు. వీరిద్దరి మధ్య దోస్తీ ఓ బహిరంగ రహస్యమే అన్నారు. చాలా సందర్భాల్లో ఇది నిరూపితమైందన్నారు. మొన్న పార్లమెంటు సమావేశాల సందర్భంగా ఒకరికొకరు మద్దతు తెలుపుకున్న విషయాన్ని ఖర్గే మరిచిపోయారా? లేదంటే మరిచిపోయినట్లు నటిస్తున్నారా? అంటూ ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఎనిమిది ప్రశ్నలను సందించారు. వీటికి సమాధానం చెప్పాలన్నారు.

-బిఆర్ఎస్‌కు చిరకాల దోస్తులైన కాంగ్రెస్‌కు మాత్రమ హైదరాబాద్ నడిబొడ్డున ఎకరం భూమిని కేవలం రూ.2 లక్షల చొప్పున 10 ఎకరాల విలువైన భూమిని కట్టబెట్టింది వాస్తవం కాదా? అంటూ ప్రశ్నించారు. దీని వెనక ఎలాంటి డీల్ లేదని ఖర్గే చెప్పగలరా?

- మంత్రి కెటిఆర్ ఇటీవల తన ప్రసంగంలో మాట్లాడుతూ బిజెపిని ఓడించడానికి బిజెపి వ్యతిరేక కూటమితో కలిసి పోరాడుతామని, సంకీర్ణ పార్టీల మధ్యనున్న అవగాహనకు ఇదొక ఉదాహరణ కాదా? ఎన్నికలు పూర్తయిన మరుక్షణం బహిరంగంగానే దోస్తీని ప్రదర్శించాని ఈ రెండు పార్టీలు ఉవ్విళ్లూరడం లేదా? అంటూ ప్రశ్నించారు.

- హస్తం గుర్తుతో గెలిచిన చాలా మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాజీనామా చేయకుండానే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్నారు. ఫిరాయింపుల చట్టం కింద ఎందుకు చర్యలు తీసుకోవాలేదన్నారు.

- రాష్ట్రపతి ఎన్నిక విషయంలో బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ఇచ్చిందన్నారు.

-శాసనమండలిలో కాంగ్రెస్‌ను పూర్తిగా బిఆర్ఎస్లఓ విలీనం చేసినప్పుడు దీనిపై స్పందించకపోవడం మీ మద్య దోస్తికి పరాకాష్ట అన్నారు.

- బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మద్య మతతత్వ మజ్లీస్ సయోధ్య కుదుర్చుతోందని, అందుకే ఉమ్మడి పోరస్మృతిని వ్యతిరేకించడం నిజం కాదా అన్నారు.

- మొన్నటి లోకసభ సమావేశాలలో బిఆర్ఎస్, కాంగ్రెస్‌లు రెండు కలిసి అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓటు వేశారన్నారు.

- కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఏ ప్రభుత్వంలో కెసిఆర్ కేంద్ర మంత్రిగా పనిచేశారని, రాష్ట్రంలో కాంగ్రెస్ ఉన్నప్పుడు మంత్రులుగా అధికారాన్ని అనుభవించారన్నారు. ఈ ప్రశ్నలకు మల్లిఖార్జున ఖర్గే సమాధానం ఇవ్వాలన్నారు. సమాధానం ఇవ్వలేకపోతే, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పొత్తుందని మరోసారి రాష్ట్ర ప్రజలకు ధృవీకరించినట్లు అవుతుందన్నారు.



## పురుషోత్తమునికి పవిత్రోత్సవాలు ఆరంభం

**తిరుమల,ఆగస్టు27 ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమోక్తంగా నిత్యకైంకర్యాలు జరిపించుకునే ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు ఆదివారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు పవిత్ర ప్రతిష్ట నిర్వహించారు. ఉదయం శ్రీదేవి,భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామివారిని పవిత్ర మండపంలోని యాగశాలకు వేంచేపుచేశారు. అక్కడ హోమాలు తదితర వైదిక కార్యక్రమాలు చేపట్టారు.అనంతరం సంపంగి ప్రాకారంలో వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు.వేదపండితులు పంచసూక్తులను పఠించారు. ఆ తర్వాత పవిత్ర ప్రతిష్టజరిగింది. మధ్యాహ్నం స్వామి ,అమ్మవార్లకు విశేష సమర్పణ చేశారు. సాయంత్రం నాలుగుమాడవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి యాగశాలలోవైదిక కార్యక్రమాలు జరిగాయి. ఈ పవిత్రోత్సవాల్లో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి,టిటిడి ఇఒ ధర్మారెడ్డి దంపతులు,ఆలయ డిప్యూటీ ఇఒలోకనాధం ,ఆలయ పేష్కార్ శ్రీహరి,అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.ఈ సదర్భంగా ఆలయంలో కల్యాణోత్సవం ,ఊంజల్‌సేవ,ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంరణ సేవలను టిటిడి మూడురోజులు రద్దు చేసింది.

## సెప్టెంబర్ 7న కృష్ణాష్టమి వేడుకలు



**తిరుమల,ఆగస్టు 27ప్రభాతవార్త ప్రతి నిధి:** తిరుమలలో సెప్టెంబర్7వతేదీ గురువారం గోకులాష్టమి పర్వదినాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. ఆల యంలో ప్రత్యేకంగా ఆస్థానం నిర్వ హించి, గోగర్భంవద్ద ఉన్న కాళీయమర్ధ నుడికి విశేష అభిషేకాలు జరిపిస్తారు. అనంతరం ఆలయ మాఢవీధుల్లో ఉట్లను ఏర్పాటుచేసి ఉట్టి కొట్టేందుకు యువత భాగస్వాములవుతారు. రుక్మిణీసమేత శ్రీకృష్ణస్వామి పల్లకిలో వేంచేసి ఈ ఉత్సవాన్ని తిలకిస్తారు. అలాగే తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీకృష్ణస్వామి ఆలయంలో వచ్చేనెల 7న గోకులాష్టమి పర్వదినాన్ని శాస్త్రోక్తంగా నిర్వహిం చనున్నారు. ఈ సందర్భంగా స్వామివారు పెద్దశేషవాహనంపై ఆలయమాడ వీధుల్లో విహరించి కటాక్షించను న్నారు. అనంతరం గోపూజ,గోకులాష్టమి ఆస్థానం నిర్వహి స్తారు.అలాగే 8న ఉట్లోత్సవంను పురస్కరించకుని మధ్యాహ్నం 3నుంచి సాయంత్రం 4గంటల వరకు స్నపన తిరుమంజనం,తరువాత ఊంజల్‌సేవ జరుగనుంది.సాయంత్రం 6.15నుంచి రాత్రి 7.30వరకు స్వామివారికి ఉట్లోత్సవం,ఆస్థానం నిర్వహిస్తారు.

# పోటాపోటీగా సూర్యాపేటలో ఆందోళనలు


జాతీయ రహదారిపై ఆందోళన చేస్తున్న బాధితులు

- భూములు ఇప్పించాలంటూ బాధితుల రాస్తారోకో
- అక్రమ కేసులు ఎత్తివేయాలని జానయ్య మద్దతుదారుల ధర్నా

**సూర్యాపేట రూరల్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** సూర్యాపేట పట్టణంలో ఎన్నికల వేడి మొదలైంది. పోటా పోటీ ధర్నాలతో జాతీయ రహదారి జనంతో నిండిపోయింది. ఆ ందోళనలను విరమించేందుకు పోలీసులకు సవాల్‌గా మారింది. పోటా పోటీ ఆందోళనలతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ స్తంభించింది. పోలీసులు జోక్యం చేసుకుని ఆందోళనలు విరమింపజేసి ట్రాఫిక్ క్లియర్ చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్ భూ ఆక్రమణలకు పాల్పడ్డాడంటూ ఆదివారం జనగాం క్రాస్‌రోడ్డు వద్ద భాదితులు ధర్నా చేపట్టారు. ఆక్రమించుకున్న భూములను ఇప్పించాలంటూ భాదితులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ క్రమంలో కిలోమీటర్ దూరం వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పోలీసులు బాధితులకు సర్ధిచెప్పి ఆందోళన విరమింపజేశారు.

మరో వైపు వట్టె జానయ్యయాదవ్‌పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని ఆయన సతీమణి, 13వ వార్డు కౌన్సిలర్ వట్టే రేణుక, ఆయన మద్దతుదారులు డిమాండ్ చేశారు. బహుజన వాదం ఎత్తుకున్నందుకే మంత్రి జగదీశ్వర్‌రెడ్డి కక్ష కట్టి తన భర్తపై అక్రమ కేసులు బనాయించి వేధిస్తున్నారని రేణుక ఆరోపించారు. మంత్రికి అనుకూలంగా ఉన్నప్పుడు మంచి, లేకపోతే కబ్జాకోరా అని ప్రశ్నిస్తూ ఈ విషయానికి మంత్రి జగదీష్‌రెడ్డి సమాధానం చెప్పాలని రేణుక డిమాండ్ చేశారు. ఒక్క రోజులోనే 71 కేసులు నమోదు చేయించడం వెనుక మంత్రి హస్తం ఉందని ఆమె విలేకరుల సమావేశంలో తెలిపారు. తన భర్తకు ప్రాణహాని జరిగితే అందుకు మంత్రి జగదీష్‌రెడ్డి భాద్యత వహించాల్సి ఉంటుందన్నారు. అనంతరం ఆమె జానయ్యయాదవ్ మద్దతుదారులతో కలిసి భారీ ర్యాలీ చేపట్టారు. పోలీసులు ముందస్తుగా రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి కట్టడి చేశారు. ఆందోళనకారులకు నచ్చజెప్పి వెనక్కి పంపించారు. ఎలాంటి భూకబ్జాలకు పాల్పడలేదని ప్రత్యక్షంగా రుజువు చేయిస్తానని వట్టె జానయ్యయాదవ్ విలేకరుల సమావేశంలో పలుమార్లు స్పష్టం చేశారు. అయి నప్పటికీ అక్రమ కేసులు బనాయించి అణచివేసే చర్యలకు పాల్పడుతున్నారని జానయ్యయాదవ్ సతీమణి రేణుక పేర్కొన్నారు.

వార్త

అందానికి అరుదైన బహుమతి లోకజ్ఞానం.

-జార్జి మెరిడిత్

# ట్రంప్ మెడకు 'జార్జియా' ఉచ్చు!


అధ్యక్ష ఎన్నికల్లో తాను రెండోసారి పోటీకి సిద్ధమేనని ప్రకటించినప్పటి నుంచీ రిపబ్లికన్‌పార్టీ నేత మాజీ అధ్యక్షుడు డొనాల్‌ట్రంప్‌ను కేసులు వెంటాడుతున్నాయి. రిపబ్లికన్లలోనే ఆయనకున్న అసమ్మతి ఒకవైపు, మరోవైపు తన హయాంలో జరిగిన దుందుడుకు సంఘటనలకు ఆయన ఇపుడు జవాబుదారీ కావాల్సి వస్తోంది. ఈ ఏడాదిలోనే నాలుగోసారి ఆయన కోర్టులో లొంగిపోవాల్సి వచ్చింది. ట్రంప్ జార్జియాలో జరిగిన 2020 ఎన్నికల ఫలితాలను తారుమారుచేసేందుకు ఆయనపై ఉన్న ప్రధాన అభియోగం. దీనిపై ఈఏడాది మాజీ అధ్యక్షుడు నేరపూరిత అభియోగాలను ఎదుర్కొన్నారు. ఫుల్టన్ కౌంటీ జైలులో కేవలం 20 నిమిషాలు మాత్రమే గడిపిన ట్రంప్ ఆ తర్వాత సొంతపూచీకత్తుపై విడుదలయ్యారు. 77ఏళ్లట్రంప్‌పై 13 అభియోగాలు నమోదయ్యాయి. అట్లాంటా ఫుల్టన్‌కౌంటీ జైలుకు వచ్చిన ఆయన కౌంటీ ముందు హాజరైతే అరెస్టు అయినట్లే భావిస్తారు. ట్రంప్‌నుంచి కొలతలు తీసుకున్న తర్వాత ఆయన్ను విడుదలచేసి జైలు అధికారులుఆయన వివరాలుప్రకటించారు. జార్జియా అభియోగాలపైనే ట్రంప్ ఈ ఏడాది నాలుగోసారి ఇలా లొంగిపోవాల్సి వచ్చింది. స్థానిక కోర్టు లేదా ఫెడరల్ అధికారుల ఎదుట హాజరై తనపై నమోదైన అభియోగాలకు వివరణ ఇచ్చుకోవాల్సి వస్తోంది. తనపై నమోదైన అభియోగాలు రాజకీయ కుట్రతోనే నమోదుచేసారని ట్రంప్ వాదిస్తున్నారు. అభియోగాలు వెంటాడుతున్నా, జైలు అధికారులవద్ద లొంగిపోవడం వంటి సమస్యలు ఎదుర్కొంటున్నా గ్రాండ్‌ఓల్డ్‌పార్టీ (జిఒపి)కి తానే అభ్యర్థినని ఢంకాబజాయించి చెపుతున్నారు. జైలులో గడిపిన క్షణాలు ఎంతోబాధాకరమని కూడా ఆయన విచారం వ్యక్తంచేసారు. గత ఏప్రిల్‌లో ట్రంప్‌పై న్యూయార్క్‌లో అభియోగాలునమోదయ్యాయి. జూన్ నెలలో మళ్లీ మియామి ఫెడరల్‌కోర్టు హౌస్‌ముందుఆయనపై నమోదైన అభియోగాలపై వివరణ ఇచ్చుకునేందుకు హాజరయ్యారు. రహస్యపత్రాలను తనవెంట తీసుకుపోయారన్న అభియోగాలు ఈకేసులో ఆయనపైఉన్నాయి. అంతకు ముందు ఇదేనెలలోనే ట్రంప్‌ను వాషింగ్టన్ డిసిలో అరెస్టు చేసారు. 2020 ఎన్నికలను తనకు అనుకూలంగా మార్చుకునేందుకు కుట్రలు చేసారన్నఅభియోగాలు ఆయనపై నమోదయ్యాయి. ఓవైపు ట్రంప్ అధ్యక్ష ఎన్నికల బరిలోకి దిగుతున్న తరుణంలోనే ఈ నాలుగుకేసులు ఆయన్ను వెంటాడుతున్నాయి. ఆయనతోపాటే మరో 18మంది నిందితులనుకూడా కేసులు వెంటాడుతున్నాయి. తాజాగా అట్లాంటా జైలులో లొంగిపోయిన ట్రంప్ ఆతర్వాత రెండు లక్షల డాలర్ల పూచీకత్తుపై విడుదలయ్యారు. షరతులకు లోబడిఉంటూ ఎలాంటి సోషల్‌మీడియాను వినియోగించకూడదని, తనకు అనుకూలంగా సహనిందితులను ప్రేరేపించకూడదన్న నిబంధనలపైఆయన్ను విడుదలచేసారు. తామేమీ తప్పులుచేయలేదని, ఎలాంటి తప్పుడుమార్గం అనుసరించలేదని, అందరికీ తెలుసునని ట్రంప్ బయటికి వచ్చినతర్వాత పేర్కొన్నారు. జార్జియాకోర్టులో లొంగిపోయి విడుదలైన తర్వాత వెంటనే తనలాయర్‌ను మార్చేసుకున్నారు. అన్నికేసులు ఒకఎత్తైతే జార్జియాలో ఎన్నికల ఫలితాలు తారుమారు కుట్రఅభియోగాలు మరోఎత్తుగాట్రంప్‌కు చుట్టుకుంటున్నాయి. ఈకేసు విచారణను వచ్చే అక్టోబరులోనే ప్రారంభించాలని ఫుల్టన్‌కౌంటీ జిల్లా అటార్నీ ఫానివిల్స్ పేర్కొన్నారు. ట్రంప్‌తోపాటు మరో 18మంది ఈకేసులో అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ఈవిచారణను తాము ఎదుర్కొంటామని, జార్జియాకేసును ఇతరులతో కలిసివిచారణ కాకుండా ప్రత్యేకించి విచారణ చేయాలనికోరతామని, విచారణ తేదీని కూడా మార్చాలని కోర్టుకు నివేదిస్తామని ట్రంప్ లాయర్ చెప్పారు. అయితే న్యాయమూర్తి మాత్రం మొత్తం19మందిని కూడా ఏక కాలంలో విచారణ చేయాలని నిర్ణయించుకున్నారు. ఇప్పటికే నిందితుల్లో కొందరు ఫెడరల్‌కోర్టులో అప్పీలు చేయగా ఇపుడు ట్రంప్‌సైతం అదేదారిలో వెళుతున్నారు. ఈకేసుల పరంగా ట్రంప్‌రాజకీయ భవిష్యత్తు అగమ్యగోచరంగామారుతోంది. ఎన్నికల్లో తాను పోటీ తథ్యమని చెపుతున్న ట్రంప్‌ను ముందు రిపబ్లికన్ అభ్యర్థిగా ఆపార్టీ ప్రకటించాల్సి ఉంది. కేవలం జార్జియా ఎన్నికల కేసుమాత్రమే కాకుండా మాజీ అధ్యక్షుడిపై ఇప్పటికే మరికొన్ని కేసులు నమోదయ్యాయి. వచ్చేఎన్నికలనాటికి వాటిని కూడా విచారణదశకు తీసుకువచ్చేందుకు ఆయనప్రత్యర్థులు వ్యూహాత్మకంగా పనిచేస్తున్నట్లు స్వయంగా ఆయనే అంగీకరించారు. అమెరికా పార్లమెంటుపై దాడి, హింసాత్మక సంఘటనల కేసుకూడా ఆయనకు చుట్టుకుంటున్నది. ఎన్నికల్లోఓటమి చెందినట్లు ఫలితాలు వెలువడగానే ఆయన తనమద్దతుదారులనురెచ్చగొట్టారన్న అభియోగాలున్నాయి. కేవలం ఇవేకాకుండా ఆయన వ్యాపార సామ్రాజ్యపరంగా కూడా కొన్ని అభియోగాలు ఎదుర్కొంటున్నారు. రేసులో అగ్రగామిగా ఐక్యరాజ్య సమితి మాజీ రాయబారి నిక్కీహేలి, మరోపిన్నవయసు అభ్యర్థి వివేక్‌రామస్వామిలు ప్రచారంలో దూసుకువస్తున్నారు. ఇప్పటికే వివేక్‌కు నిధులసేకరణపరంగాభారీమొత్తం సమకూరడంచూస్తే ఆయనకు ఆదరణ పెరుగుతున్నదనే చెపుతున్నారు. అమెరికాఫస్ట్, అమెరికన్‌ఫస్ట్ అన్న నినాదంతో భారీమెజార్టీతో అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ఆతర్వాత బైడెన్‌చేతిలో ఓటమి చవిచూసినసంగతి తెలిసిందే. ప్రజా జీవితంలో రాణించాలని భావించినవాయకుడు ప్రజాప్రతినిధిగా నిజాయితీపరుడుగా ఉండాలన్న కనీస నియమం పాటించాలి. అమెరికా చట్టాలప్రకారం ఆర్థికపరమైన, రాజకీయపరంగా ఆరోపణలు రుజువైతే దీర్ఘకాలిక శిక్షలే ఉంటాయి. ఇపుడు ట్రంప్‌పై విచారణకు వస్తున్నకేసులు రుజువైతే ఆయన రాజకీయ భవిష్యత్తు ఏమిటి? ఎన్నికలకు పూర్తిగా ప్రతిబంధకం అవుతుందా? లేక ఫెడరల్‌కోర్టు తాత్కాలికనిలుపుదల ఉత్తర్వులిస్తే అవి ఎన్నికలకు ఉపకరిస్తాయాన్నదే వీడని సందిగ్ధం. ఏదెలావున్నా ప్రస్తుతం విచారణకువస్తున్న కేసులు ట్రంప్ రాజకీయ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తాయనడంలో అతిశయోక్తిలేదు.

ప్రజలు విధానాలను వీడినప్పుడు రాజులు నియంతలుగా మారుతారు.



ఎడ్మండ్ బర్క్

అతి నీచమైన దానిని అతి గొప్పగా చిత్రించి ఆమోదింపచేయడమే రాజనీతి.



ఐజక్ గోల్డ్‌బర్గ్

## ప్రజావాక్కు

### కఠిన చర్యలు తీసుకోవాలి

రాష్ట్రంలో ఓటర్ల నమోదులోనూ, తొలగించడంలోనూ అనేక అవకతవకలు చోటు చేసుకుంటున్నాయి. చాలావరకు బూత్ లెవెల్ అధికారులు లాలూచీతో అధికార పార్టీ తొత్తులుగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్య ప్రక్రియను అపహాస్యం చేస్తున్నారు. వృద్ధులు, నిరక్షరాస్యులు వారి ఓట్లు ఉన్నాయా లేదా చూసుకోలేరు. ఎన్నికల సంఘం క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితిని పరిగణనలోకి తీసుకొని ఓటరు జాబితాల ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వ అధికారులనుంచి తొలగించాలి. తప్పులు జరిగిన చోట ఆయా అధికారులపై కఠినచర్యలు తీసుకోవాలి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తిరుపతిలో జరిగిన అవకతవకలు అలసత్వంతో చేసినవి కావు. జిల్లా కలెక్టర్ స్థాయి నుంచి పోలీసుల వరకు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరించారు. కేవలం కొద్దిమందిపై సస్పెన్షన్ చర్యలతో సరిపెట్టడం సరికాదు.

-కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

### వ్యవహారశైలి మారాలి

**ఒకప్పుడు** అధికార, ప్రతిపక్ష సభ్యులు హుందాగా సద్విమర్శలు చేసుకునేవారు. సునిశితమైన వ్యాఖ్యలతో రాజకీయపరమైన సిద్ధాంతపరమైన లోపాలను ప్రస్తావించేవారు. చట్టసభల లోపల, వెలుపల స్నేహాభావంతో మెలిగి తమ వ్యక్తిత్వాలతో ప్రజలను ఆకట్టుకునేవారు. కానీ ఇప్పటి పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నంగా మారిపోయింది. నేటి మన రాజకీయపార్టీల నాయకులు తిట్లు, అశ్లీలమైన పదాలతో బూతుపురాణాలకు సైతం దిగుతున్నారు. పరస్పరదాడులు, ప్రతికారాలకు పాల్పడుతున్నారు. ఈ చర్యలవల్ల ప్రజల్లో రాజకీయాలన్నా, పార్టీల నాయకులన్నా ప్రేమ భావన తగ్గిపోయి చులకనభావం ఏర్పడుతున్నది. నాటి నేతల వ్యవహారశైలిని, నడవడికను ఆదర్శంగా తీసుకుని మెలిగినప్పుడే నేటి నాయకులు ప్రజావిశ్వాసం చూరగొనే వీలుంది. ఫలితంగా నాయకులకు గౌరవం ఇనుమడిస్తుంది.

-టి.తులసీమోహన్, గుంటూరుజిల్లా

### పెరుగుతున్న నేరాలు

**నేరాలు,** హత్యలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. తమకి, తమ కుటుంబానికి అన్యాయం చేశారనే కారణం వల్ల, ప్రేమ వ్యవహారాలవల్ల హత్యలు చేసి జైళ్లలో మగ్గిపోతున్నారు. కొన్ని కేసుల్లో అక్రమ సంబంధాల వల్ల కూడా హత్యలు చేస్తున్నారు. ప్రస్తుత కాలంలో టెక్నాలజీ బాగా అభివృద్ధి చెందింది. తమను పోలీసులు పట్టుకోరనే భావనతో హత్యలు చేస్తూ ఉండవచ్చు. కానీ సెల్‌ఫోన్ లొకేషన్, సిసికెమెరాల సహాయంతో సులభంగా పట్టుకుంటారనే విషయాన్ని గుర్తించాలి.

-ఎస్.కె. యాకుబ్‌పాషా, ఖమ్మం

### రహదారి నిర్మాణానికి మోక్షమెప్పుడు?

శ్రీకాకుళంజిల్లా నియోజకవర్గంలో కీలకమైన మక్కువ సాలూరు రహదారి నిర్మాణానికిమోక్షం కలగకపోవడం బాధాకరం. స్థానిక ప్రజా ప్రతినిధుల ఆదేశాల మేరకు నిధులు మంజూరై రెండేళ్ల గడిచినా 20శాతం మేర మాత్రమే పనులు ఇప్పటివరకు జరిగాయి. ఇప్పటివరకు సుమారు రూ. మూడు కోట్ల మేర పనులు జరిగినా సకాలంలో బిల్లుల చెల్లింపులు కాకపోవడం వలన అర్థాంతరంగా పనులు ఆగిపోయాయి అని మీడియాలో నిత్యం వార్తలు వస్తున్నాయి. కాగాఏళ్లు గడుస్తున్నా మక్కువ సాలూరు రహదారి నిర్మాణం పూర్తికాకపోవడంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మక్కుల నుంచి శంబర, మామిడిపల్లి మీదుగా సాలూరు చేరుకోవాల్సిన దుస్థితి నెలకొంది. 20 కిలోమీటర్ల దూరానికి అదనంగా ఏడు కిలోమీటర్ల మేర ప్రయాణించాల్సివస్తోంది. రహదారి పూర్తిగా గతుకుల మయం అవడం వలన ఈ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. విరివిగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల కేంద్రానికి చేరుకునే ఈ రహదారి నిర్మాణం ఎప్పటికి పూర్తవుతుందో ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పెరుగుతున్న కల్తీ

తెలుగురాష్ట్రాల్లో ఆహారపదార్థాల కల్తీ విపరీతంగా పెరిగిపోతూ ఉన్నది. ముఖ్యంగా హోటల్స్, బేకరీలు, ఫ్రై సెంటర్స్‌లో ఎక్కువగా కల్తీ పదార్థాలు విక్రయిస్తూ ఉన్నారు. ఆహార పదార్థాల్లో రుచికోసం రంగులు కలపడం, మసాలాలు అధికంగా వాడటం వల్ల అవి తిన్నవారికి జీర్ణావస్థలో మార్పులు వచ్చి జీర్ణాశయం దెబ్బతినడం, అల్సర్, కాలేయవ్యాధులు సంభవించి మృత్యువాత పడుతూ ఉన్నారు. సంబంధిత ఫుడ్‌సేఫ్టీ అధికారుల తనిఖీలు లేకపోవడం వల్ల వారు ఇష్టానుసారం పదార్థాలు తయారు చేసి విక్రయిస్తున్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు వీరిబారిన పడి అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. కల్తీ ఆహార పదార్థాల సెంటర్‌ల మీద దాడులు చేసి వానిని సీజ్ చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### సమస్యలను పరిష్కరించండి

పంచాయతీరాజ్ విభాగంలో నెలకొన్న సమస్యలను పూర్తిగా పరిష్కరించే ప్రయత్నం ప్రభుత్వ యంత్రాంగం చేయాలి. జిల్లా పరిషత్‌లకు పోస్టులను పెంచాలి. అలాగే చాలాస్కూళ్లలో జూనియర్ అసిస్టెంట్‌పోస్టులు అసలులేవు. పాఠశాలలకు జూనియర్ అసిస్టెంట్ పోస్టులను తప్పకుండా మంజూరు చేయాలి.

-ఎస్.అస్లాం, శాంతినగర్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఉన్నత విద్యలో ఉపకారవేతనాల కొరత!

*సమాజంలో ఎక్కువశాతం ఉన్న జనాభా యువత. ఆ యువతకు కావలసినటువంటి విద్య, ఉపాధి నైపుణ్యాల అభివృద్ధి వంటి అంశాలపై ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది. అందులో భాగంగా బిసివిద్యార్థులకు కూడా ఉన్నతవిద్య ఉచితంగా అందేలా, డైట్ ఛార్జీలు కూడా పెంచి ఉన్నతవిద్యలో బిసిలు అధికంగా నమోదు అయ్యే విధంగా వారిని ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. కాబట్టి ప్రభుత్వం ఈ విద్యాసంవత్సరం నుంచి తెలంగాణ ప్రభుత్వం బిసి విద్యార్థులకు వెంటనే ఎటువంటి ర్యాంకుల పరిమితి లేకుండా ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థులకు ఇచ్చిన మాదిరిగానే బిసి విద్యార్థులకు అన్ని రకాల కోర్సుల్లో ప్రభుత్వమే పూర్తిగా ఫీజులు చెల్లించాలి.*

డాక్టర్ కందగట్ల శ్రవణ్‌కుమార్

తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలైన బిసి విద్యార్థులకు ఉన్నత విద్యలో పూర్తిస్థాయి ఉపకారవేతనం రాకపోవడం వల్ల నేడు అనేక మంది బిసి విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం అవుతున్నారు. ముఖ్యంగా మెడిసిన్, ఇంజినీరింగ్ లాంటి సాంకేతిక వైద్యకోర్సులను సాధారణ, మధ్యతరగతి విద్యార్థులు చదవలేకపోతున్నారు. ర్యాంకు పరిమితి ఆంక్షల కారణంగా రాష్ట్రంలోని బిసి విద్యార్థులు పూర్తిస్థాయి బోధన రుసుములకు నోచుకోవడం లేదు. ఇది బిసి విద్యార్థుల ఉన్నత చదువులకు అడ్డంకిగా మారింది. పేరుపొందిన పెద్ద ఇంజినీరింగ్ కళాశాలలో సీటు లభించిందని సంతోషపడినా పూర్తి ఫీజులు రాక బిసి విద్యార్థుల ఆశలు ఆవిరవుతున్నాయి. ప్రభుత్వం నేడు ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు ర్యాంకులతో సంబంధం లేకుండా కళాశాలలకు ఫీజుల నియంత్ర కమిటీ అనుమతించిన ప్రకారం పూర్తిట్యూషన్ ఫీజులు చెల్లిస్తున్నారు. బిసి విద్యార్థులకు మాత్రం ఆ అవకాశం ఇప్పటికీ అందుబాటులోకిరాలేదు. ఉదాహరణకు ఒక కోర్సులో ఒకతరగతిలో విద్యార్థులను గమనిస్తే అందులో దాదాపు అరవై నుండి డెబ్బైశాతం బిసి విద్యార్థులే ఉంటారు. జనాభాలో ఎక్కువ శాతం ఉన్న బిసిలని ఉన్నత విద్యలో పూర్తి ఆర్థికసహాయం అందించకపోతే వెనుకబడిన బిసి విద్యార్థులు ఉన్నత విద్యలో వెనుకబడే ప్రమాదంఉంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటైనా బిసి విద్యార్థులకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అమలులోకి వచ్చిన ర్యాంకుల పరిమితి నిబంధనే కొనసాగుతోంది. దీంతో ఇంజినీరింగ్‌లో ప్రవేశాలు పొందుతున్న బిసి విద్యార్థుల్లో కేవలం 10-15శాతం మందికి మాత్రమే బోధన రుసుం రూపంలో లబ్ధికలుగుతోంది. దీంతో లక్షలమంది విద్యార్థులు ఆర్థిక కష్టాలు ఎదుర్కొంటున్నారు. ఇంజినీరింగ్‌లో నిర్దేశించిన పరిమితికి మించి ర్యాంకులు పొందిన బిసి విద్యార్థులు రూ. 35వేలకుపైగా అదనపు ఫీజు చెల్లించాల్సివస్తోంది. కేవలం పదివేలర్యాంకులోపు వచ్చినవారికి మాత్రమే పూర్తిఫీజు చెల్లించాలంటే సాధారణ, మధ్యతరగతి బిసి విద్యార్థులు ఆ పదివేల ర్యాంకుల్లో ఎక్కువ శాతం ఉండరు. అదే విధంగా ఈ మధ్యకాలంలో చూస్తే పదివేల ర్యాంకుల లోపు వచ్చిన విద్యార్థులు ఎవరూ కూడా స్థానికంగా ఉన్నటువంటి కళాశాలలోరాష్ట్రంలో ఉన్నటువంటి విశ్వవిద్యాలయంలో ప్రవేశాలు తీసుకోవడం లేదు. ఎక్కువ శాతం విద్యార్థులు అందులో ఐఐటీలు, సెంట్రల్ యూనివర్సిటీల్లో కొంతమంది, ఇతర రాష్ట్రాల్లో ఉన్నత విద్యను అభ్యసించడానికి వెళ్తున్నారు. కాబట్టిఈ విషయాన్ని కూడా ప్రభుత్వం గమనించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం ఎంసెట్‌లో పదిలోపు ర్యాంకు వచ్చిన బిసి విద్యార్థులకు మాత్రమే ప్రభుత్వం పూర్తిగా ఫీజులు చెల్లిస్తుంది. పది కంటే ఎక్కువ ర్యాంకు వచ్చిన బిసి విద్యార్థులకు ప్రభుత్వం కేవలం రూ.35వేల రూపాయల ఫీజును మాత్రమే చెల్లిస్తుంది. ప్రతి సంవత్సరం ఇంజినీరింగ్‌లో చేరేబిసి విద్యార్థులు దాదాపు 30 నుండి 40 వేలకుపైగా ఉంటే పూర్తి ఫీజు పొందుతున్న విద్యార్థులు ఐదు నుండి ఆరువేల మంది మాత్రమే. ఉమ్మడి రాష్ట్రం సమయంలోనే ఎస్సీ, ఎస్టీలకు పూర్తి ఫీజుల చెల్లింపు, బిసి, ఈబిసి, మైనార్టీలకు ర్యాంకుల పరిమితి అమలులోకి వచ్చింది. ఎంసెట్‌లో పదివేల ర్యాంకు, ఈసెట్‌లో వెయ్యి ర్యాంకులోపు సాధించిన విద్యార్థులకు ప్రభుత్వమే వారు సీటు పొందిన కళాశాల తాలూకు మొత్తం ఫీజును బోధన రుసుం కింద చెల్లిస్తుంది. అంతేకంటే ఎక్కువ ర్యాంకు పొందిన వారికి రూ.35 వేలు మాత్రమే అందిస్తుంది. అంతకు మించి ఉన్న ఫీజును విద్యార్థులే భరించాల్సి ఉంటుంది. తెలంగాణ ఏర్పాటైన తర్వాత మైనార్టీ విద్యార్థులకు ర్యాంకులతో





సంబంధం లేకుండా ప్రభుత్వం పూర్తి ఫీజులు చెల్లిస్తోంది. గతంతో పోలిస్తే ప్రస్తుతం ఇంజినీరింగ్ కళాశాలల్లో ఫీజులు పెరిగాయి. దాదాపు అన్నికళాశాలల్లో కోర్సు ఫీజు రూ.లక్ష దాటింది. పేరున్న కళాశాలలో సీటు పొందుతున్న విద్యార్థులు ప్రభుత్వమిచ్చే రూ.35 వేల బోధన రుసుంపోను, అదనంగా మిగిలిన మొత్తాన్నిసొంతంగా చెల్లిస్తూ ఆర్థికంగా నష్టపోతున్నారు. ఈసెట్‌లో వెయ్యికిపైగార్యాంకు పొందుతున్న విద్యార్థులు కూడా ఇలాగే ఆర్థిక కష్టాలు ఎదుర్కొంటున్నారు. ఫీజుల నియంత్రణ కమిటీ అనుమతి మేరకుప్రభుత్వం గతేడాది ఇంజినీరింగ్ కనీస ఫీజును రూ.35 వేల నుంచి రూ.45 వేలకు పెంచింది. గరిష్టంగా లక్షన్నరకుపైగా పెంచారు. ఇక ప్రైవేట్ విశ్వవిద్యాలయాల్లో అధికంగా ఫీజు తీసుకుంటున్నారు. పైగా అందులో ఎటువంటి రిజర్వేషన్లు లేవు. ప్రభుత్వం మాత్రం బిసి సంక్షేమ శాఖకు ఆ మేరకు కనీస ఫీజును పెంచలేదు. ఇప్పటికీ రూ. 35వేలనే ఇస్తూ సరిపెడుతోంది. బిసి విద్యార్థులకు ఉన్న ర్యాంకు సీలింగ్ విధానాన్ని తొలగించాలని బిసి సంక్షేమ శాఖ నాలుగేళ్ల క్రితమే ప్రభుత్వానికి ప్రతిపాదించింది. అందుకు యేటా కనీసం రూ.300 కోట్లు అవసరమని ఆ శాఖ నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపినా ఇప్పటివరకూ ఆమోదం లభించలేదు. ప్రభుత్వం అందించేటువంటి పలు సంక్షేమ పథకాలు కుల, మత, ప్రాతిపదికన ఎలాంటి వివక్షత లేకుండా అందరికీ ఇస్తున్నప్పుడు ఉన్నత విద్యలో కూడా ఎలాంటి తారతమ్యాలు లేకుండా బిసి విద్యార్థులకు కూడా పూర్తిస్థాయి ఉపకారవేతనం ఇవ్వాలి. పూర్తిస్థాయి ఉపకార వేతనాలు రాకపోవడం వల్ల ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు, ప్రైవేట్ కళాశాలలో డిగ్రీలు, పీజీ కోర్సులలో ప్రవేశాలు పొందిన బి.సి విద్యార్థులు కొంతమంది ఫీజులు చెల్లించలేక మధ్యలోనే చదువు మానేస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేసిన మొదట్లో ఎటువంటి ర్యాంకుల పరిమితి లేకుండా అందరు విద్యార్థులకు ఉపకారవేతనాలు అందించారు. ఆ తర్వాత ఈ ర్యాంకుల పరిమితి అంశం తీసుకువచ్చి నేడు బిసి విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం అయ్యే విధంగా తీసుకురావడం బాధాకరం. మరోవైపు కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు సకాలంలో ఉపకారవేతనాలు విడుదల కాకపోవడం వల్ల పూర్తిస్థాయి ఫీజు రాకపోవడం వల్ల అధిక మొత్తంలో ఉన్నటువంటి ఫీజును చెల్లించలేని పరిస్థితుల్లో పలు విద్య, ఉపాధి అవకాశాలు కూడా కోల్పోతున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ కళాశాలలో, విశ్వవిద్యాలయాల్లో సెల్ఫ్‌ఫైనాన్స్ కోర్సుల్లో బిసి విద్యార్థులకు పూర్తిస్థాయి ఉపకారవేతనం రాకపోవడం వల్ల కోర్సు పూర్తయిన తర్వాత కూడా సర్టిఫికెట్స్ తీసుకోలేని పరిస్థితుల్లో నేటి బిసివిద్యార్థులు అనేక సమస్యలను అనుభవిస్తున్నారు. సమాజంలో ఉన్నటువంటి యువతకు విద్య, ఉద్యోగ నైపుణ్య అవకాశాలను పెంపొందించేలా ప్రభుత్వం అనేక విధానాలను, కార్యక్రమాలను చేపట్టాల్సిన ఈతరుణంలో బిసి విద్యార్థులకు కేవలం రూ.35 వేల రూపాయల ఉపకారవేతనాలు ఇస్తే భవిష్యత్‌లో ఏవిధంగా వారిని నైపుణ్యాలను అభివృద్ధిచేసి ఉద్యోగ అవకాశాలు కల్పించేదిశగా తీసుకెళ్తారు అనేది సందేహంగా ఉంది. సమాజంలో ఎక్కువశాతం ఉన్న జనాభా యువత. ఆ యువతకు కావలసినటువంటి విద్య, ఉపాధి నైపుణ్యాల అభివృద్ధి వంటి అంశాలపై ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది. అందులో భాగంగా బిసివిద్యార్థులకు కూడా ఉన్నతవిద్య ఉచితంగా అందేలా, డైట్ ఛార్జీలు కూడా పెంచి ఉన్నతవిద్యలో బిసిలు అధికంగా నమోదు అయ్యే విధంగా వారిని ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. కాబట్టి ప్రభుత్వం ఈ విద్యాసంవత్సరం నుంచి తెలంగాణ ప్రభుత్వం బిసి విద్యార్థులకు వెంటనే ఎటువంటి ర్యాంకుల పరిమితి లేకుండా ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థులకు ఇచ్చిన మాదిరిగానే బిసి విద్యార్థులకు అన్ని రకాల కోర్సుల్లో ప్రభుత్వమే పూర్తిగా ఫీజులు చెల్లించాలి. దీని వలన ప్రభుత్వానికి వెయ్యి కోట్ల రూపాయల అదనపు భారం కూడా పడకపోవచ్చు. కానీ వేల మంది బిసి విద్యార్థులకు ఉన్నత విద్య మరింత చేరువవుతుంది. దేశంలో తలసరి ఆదాయంలో టాప్‌లో, ఆర్థికంగా దక్షిణాది రాష్ట్రాల్లో ముందజంలో ఉన్న తెలంగాణ రాష్ట్రం ఈ విద్యాసంవత్సరం నుంచి అయినా బిసి విద్యార్థులకు పూర్తి ఉపకార వేతనాలు ఇవ్వడం వల్ల ప్రభుత్వానికి పెద్దగా ఆర్థిక భారం పడదు. ●

# బాలల అక్రమ రవాణాను నివారించలేమా?

డాక్టర్ కోలావాలం రామ్ కిశోర్

ప్రపంచ వ్యాప్తంగా అనాథ బాల, బాలికలను అపహరించే ముఠాలు పెరిగిపోతున్నాయి. కాసుల కోసం కక్కుర్తిపడి, డ్రగ్స్, ఆయుధాల అక్రమ రవాణా సరసన, మానవ అపహరణ కూడా చేరిపోయింది. ఇది నేర ప్రపంచంలోలాభసాటి వ్యాపార వస్తువుగా చెలామణి అవుతుంది. 18ఏళ్ల కంటే తక్కువ వయస్సున్న బాల, బాలికలను ఎక్కువగా కొన్ని నేరస్తులగ్యాంగులు అక్రమ రవాణా చేస్తున్నాయి. లభిస్తున్న సమాచారాన్ని లోతుగా పరిశీలించి చూస్తే ఈ విషయంలో బిజెపి పాలిత రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ అగ్రస్థానంలో ఉన్నట్లు తెలుస్తుంది. మిగతా రాష్ట్రాలతో పోల్చినప్పుడు ఉత్తరప్రదేశ్‌లో పరిస్థితి ఆందోళనకర స్థాయిలో ఉంది. నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాస్ సత్యార్థి స్థాపించిన కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్, (కె.యస్.సి.ఎఫ్) గేమ్స్ 24.7 సంయుక్తంగా పరిశోధన చేసి చైల్డ్ ట్రాఫికింగ్ ఇన్ ఇండియా' పేరుతో ఒక తాజా నివేదికను విడుదల చేశాయి. ఈ నివేదికను పరిశీలిస్తే, కొవిడ్ తర్వాత ఢిల్లీలో బాల, బాలికలు అక్రమ రవాణాలో 68శాతం పెరుగుదల కనిపిస్తుంది. అలాగే 2016-23మధ్య ఉత్తరప్రదేశ్‌లో అధికంగా చిన్నారుల అక్రమ రవాణా జరిగినట్టుగా గణాంకాలు తెలుపుతున్నాయి. దేశంలో తీవ్రస్థాయిలో ఉన్న చిన్నారుల అక్రమ రవాణా సమస్యను అధ్యయనంలో ఎత్తిచూపారు. ఆ తర్వాత స్థానాల్లో బీహార్, ఆంధ్రప్రదేశ్, రాష్ట్రాలు ఉన్నాయని నివేదిక తెలిపింది. వీరిలో ఎక్కువగా 13 నుండి 18 ఏళ్ల వయసులోపు పిల్లలే ఎక్కువ మంది ఉన్నారు. అలాగే ఇది 2016 నుంచి 2022 వరకు వ్యవధిలో రక్షింపబడిన వారిలో 13,549 మంది చిన్నారులున్నారు. వారిలో 13శాతం మంది 9నుంచి 12 ఏళ్ల పిల్లలు ఉన్నారు. 02 శాతం మంది 9కంటే తక్కువ వయసు ఉన్న



చిన్నారులు ఉన్నారు. వారిలో అధికంగా 80 శాతం మంది 13 నుంచి 18ఏళ్ల మధ్య వయసు కలిగిన వారు ఉన్నారు. ఈ చిన్నారులను అక్రమ రవాణా చేసి, బానిసలుగా మార్చి వివిధ రంగాల పరిశ్రమల్లో గనులలో బాలకార్మికులుగా, లైంగిక అవసరాలకు వాడుకుంటున్నారు. హోటళ్లలో, దాబాల్లో 15.6 శాతం మంది ఆటోమొబైల్ లేదా రవాణా రంగంలో 13 శాతం మంది వస్త్ర పరిశ్రమలో 11.18 శాతం తర్వాత స్థానంలో ఉన్నాయని తెలిపింది. ఐదు నుంచి 18 ఏళ్ల చిన్నారులు కూడా కాస్మొటిక్ పరిశ్రమలో పనిచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తుంది. పై రాష్ట్రంలో పిల్లల అక్రమ రవాణా కేసుల్లో ఘనంగా పెరుగుదల కనపడుతుందని ఈ నివేదిక పేర్కొంది. ముఖ్యంగా ఉత్తర ప్రదేశ్‌లో కువైట్ తర్వాత 2021-22 సంవత్సరం మధ్యకాలంలో ఈ కేసుల సంఖ్య 1,214కి పెరిగింది. అదే విధంగా కర్ణాటకలో ఈ కేసులు 18 రెట్లు పెరిగి అవి 110కి చేరింది. ఇదే విషయంలో 2018లో అమెరికా విదేశాంగశాఖ ప్రపంచ దేశాలను అప్రమత్తం చేసింది. చిన్నారులు అక్రమ రవాణాలను అరికట్టేందుకు సమ గ్రమైన అక్రమ రవాణా వ్యతిరేక చట్టం ఉండాల్సిన అవసరం ఉందని ఈ అధ్యయనం తెలియచెప్పింది. నేటికీ దేశంలో సగ టున వందమందికిపైగా పిల్లలు అదృశ్యమైపోతున్నారు. ఈ విషయంలో 2013లో 'బచపన్ బచావో ఆందోళన్' అనే స్వచ్ఛంద సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. 2023 జనవరి నాటికి 2.43 లక్షల ఫోక్సో కేసులు కోర్టుల్లో అపరిష్కృతంగా పోగుపడి ఉన్నాయి. ఇలాంటి కఠిన చట్టాలను రూపొందించడం ఒక ఎత్తైతే దానిని అమలు పరచడం మరో సవాలుగా మారింది. మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆలసత్వం వీడాలి. పటిష్టమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి వారి ఆచూకీ కనిపెట్టాలి. పటిష్టమైన వ్యూహాతో కేంద్ర, రాష్ట్రాలు ఉమ్మడిగా కార్యాచరణకు పూనుకోవాలి. దేశ భవిష్యత్తు బాల, బాలికల సంరక్షణపై ఆధారపడి ఉంది. ●

# కొత్త చట్టాలతో శిక్షలు తగ్గుతాయా?



ఫిరోజ్ ఖాన్

ఐపీసీ, సీఆర్పీసీ, ఎవిడెన్స్ యాక్ట్‌ల స్థానంలో కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాలను తీసుకువచ్చింది. భారతీయ న్యాయసంహిత, భారతీయ నాగరికసురక్షా సంహిత, భారతీయ సాక్ష్యంగా పేర్లు పెట్టి లోక్‌సభలో ప్రవేశపెట్టింది. వాటిని పార్లమెంటరీస్థాయీ సంఘం పరిశీలనకు పంపుతామని, ఆ తర్వాత పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదింపచేస్తామని ప్రకటించింది. ఈ బిల్లులు పార్లమెంటరీ ప్రక్రియల అనంతరం త్వరలోనే చట్టరూపం దాల్చే అవకాశముంది. 'బ్రిటిష్ కాలం నాటి కాలం చెల్లిన చట్టాలను ప్రక్షాళన చేస్తున్నాం. రాజద్రోహం వంటి చట్టాలను తొలగిస్తున్నాం' అనిపార్లమెంట్ సాక్షిగా ప్రభుత్వం వెల్లడించింది. కాగా బిల్లుల్లోని అంశాలపై ప్రజలతో సంప్రదింపులు, సిఫార్సుల కోసం 2020 మేలో నిపుణుల సంఘాన్ని ఏర్పాటు చేశామని సర్కారు చెబుతున్నది. అయితే సంప్రదింపుల ప్రక్రియ విధి విధానాలు, అభ్యర్థనల పరిశీలన, విశ్లేషణపై నిపుణుల సంఘం అనుసరించిన పద్ధతులపై ఇప్పటికీ స్పష్టతలేదు. అంతేకాకుండా నిపుణుల సంఘం ప్రభుత్వానికి చేసిన సిఫారసులను సైతం బయటపెట్టలేదు. దీంతో సరైన సంప్రదింపులు జరపకుండా, న్యాయనిపుణుల సలహాలు, అభ్యంతరాలు పరిగణనలోకి తీసుకోకుండా కొత్త చట్టాలను తీసుకొస్తున్నారని విపక్షాలు విమర్శిస్తున్నాయి. రాజకీయ ప్రయోజనాల కోసమే వీటిని తీసుకువచ్చారని, ప్రభుత్వాన్ని విమర్శించే వారిని టార్గెట్‌గా చేస్తూ ఎవరూ నోరెత్తకుండా చేయడానికి వీటిని దుర్వినియోగం చేసే ప్రమాదముందని చెబుతున్నాయి. మరోవైపు పోలీసులకు కల్పిస్తున్న అధికారాలతో సామాన్య ప్రజలకు ఇబ్బందులు తప్పేలా లేవని పేర్కొంటున్నాయి. వలసవాద చట్టాల స్థానంలో కొత్త చట్టాలను తీసుకువస్తున్నామని ప్రభుత్వం గొప్పలు చెబుతున్నది. ముఖ్యంగా ఐపిసిలోని 124(ఎ) దేశద్రోహ చట్టాన్ని తొలగిస్తున్నట్లు కేంద్రహోంమంత్రి అమిత్‌షా ప్రకటించారు. అయితే ఇదే స్థానంలో భారతీయ న్యాయసంహితలో 150 సెక్షన్‌ను మరింత కఠినంగా తయారు చేసినట్లు స్పష్టమవుతున్నది. అంతేకాకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టంలోని అంశాలన్నీ కూడా కొత్త బిల్లులో ఉంచారు. అయితే కొత్త బిల్లులో ఉన్న వేర్పాటువాదం అన్న మాటకు నిర్వచనం ఎక్కడా చెప్పలేదు. కొత్త బిల్లుల్లో చేసిందల్లా దేశద్రోహం లేదా రాజద్రోహం అన్న మాటను తొలగించడం మాత్రమే అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో సీఆర్పీసీ కింద అరెస్టయిన వ్యక్తిని గరిష్టంగా 15 రోజులే పోలీసు కస్టడీలో ఉంచుకునే అవకాశముండేది. కానీ కొత్త చట్టాల్లో చేసిన నేరాన్ని బట్టి60 నుంచి 90రోజుల దాకా కస్టడీని పొడిగించవచ్చు. ప్రత్యక్షంగా లేదాపరోక్షంగా నేరం చేసి సంపాదించిన సొమ్ముతో



కూడగట్టిన ఆస్తిగా విచారణాధికారిభావిస్తే వాటిని అటాచ్ చేసే అధికారంకూడా వారికి ఇచ్చారు. విచారణలో భాగంగా డిజిటల్ ఆధారాలైన ఫోన్లు, ల్యాప్‌టాప్‌లను సీజ్ చేయవచ్చు. అంతేకాకుండా అండర్ ట్రయల్స్‌లో ఉండి సగం శిక్ష అనుభవించిన వారికి మాత్రమే తప్పనిసరి బెయిల్ పొందే వీలుంది. ఇలాంటివి దుర్వినియోగమయ్యే ముప్పు ఎక్కువగా ఉంది. దీంతో అధికారంలో ఉన్నవారు తమను వ్యతిరేకించేవారిని ఏదోలా శిక్షించే వెసులుబాటు లభించే అవకాశముంది. విపక్షాల నోరు నొక్కేయాలన్న ప్రధాన అజెండాతోనే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం భారతీయ న్యాయ సంహితబిల్లును తీసుకొచ్చింది అని ఇప్పటికీ మాజీన్యాయ శాఖ మంత్రి కపిల్ సిబల్ విమర్శించారు. ఈ చట్టం పోలీసులకు క్రూరమైన అధికారాలను కట్టబెడుతున్నది. వీటిని అధికార పార్టీలు రాజకీయ ప్రయోజనాలకు వినియోగించుకుంటాయి అని ఆరోపించారు. ఐపీసీ, సీఆర్‌పీసీ చట్టాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న మార్పులు ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత ప్రమాదకరం. దీనివల్ల పోలీసు రాజ్యం ఏర్పడుతుంది అని సామాజిక కార్యకర్త తీస్తా సెతల్వాద్‌అభిప్రాయపడ్డారు. ఐపీసీ, సీఆర్పీసీ వంటి ఇంగ్లీష్ పేర్ల స్థానంలో సంస్కృతంతోకూడిన హిందీలో కొత్త చట్టాలకు ప్రభుత్వం పేరు పెట్టింది. హిందీ పేర్లు పెట్టడానికి ఇప్పటికే డిఎంకె తన వ్యతిరేకతను తెలియచేసింది. న్యాయప్రక్రియ అంతా ఇంగ్లీషులో సాగుతున్నప్పుడు చట్టాలకు హిందీపేర్లు పెట్టడం వల్ల లాభమేమిటనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. అయితే దేశం మీద హిందీని బలవంతంగా రుద్దాలనే ప్రక్రియలో భాగంగానే హిందీలో పేర్లు పెడుతున్నారనే విమర్శలు సైతం వస్తున్నాయి. కొత్త చట్టాల్లో మహిళలు, బాలలకు అత్యంత ప్రాధాన్యం దక్కింది. మైనర్‌పై లైంగిక దాడి కేసుల్లో ఉరిశిక్ష, గ్యాంగ్‌రేప్ కేసుల్లో ఇరవై ఏళ్ల జైలు, అలాగే మూకహత్యలకు సైతం శిక్షలు ఇందులో పొందుపరిచారు. ఏడేళ్లకుపైగా విధించిన శిక్షలను ఏ ప్రభుత్వమూ వెనక్కు తీసుకోకూడదనేది ఈ బిల్లులో నిర్దేశించారు. అంతేకాకుండా చిన్న చిన్న నేరాలకు సామాజిక సేవవంటి శిక్షలు విధించేలా నిబంధనలు విధించారు. నేరాలు జరగకుండా నియంత్రించడానికి శిక్ష అనేది అవసరం. అయితే నేరస్తుల్లో పరివర్తన తీసుకురావడమే ఆ శిక్ష లక్ష్యం కావాలి. ఎంత పకడ్బందీ, కఠినంగా చట్టాలను రూపొందించినా వాటిని అమలుచేస్తున్న వారి ఉద్దేశ్యమే చట్టాల లక్ష్యాలను నిర్దేశిస్తున్నది. నిందితుల్లోనే కాదు, చట్టాలను అమలు చేసే వారిలో కూడా పరివర్తన వస్తేనే చట్టాల అసలు లక్ష్యం నెరవేరుతుంది. వందమంది దోషులు తప్పించుకున్నా పర్వాలేదు కానీ ఒక్క నిర్దోషికి కూడా శిక్ష పడకూడదు. అనేది న్యాయవ్యవస్థ ప్రాథమిక సూత్రంగా చెబుతుంటారు. అలాంటి పద్ధతిలో చట్టవ్యవస్థ నిర్మాణమైతేనే ప్రజలకు న్యాయవ్యవస్థపైన నమ్మకం, విశ్వాసం ఏర్పడుతుంది. అయితే కొత్త చట్టాలు రూపొందించడంతో కేసుల పరిష్కారంలో టైమ్ లిమిటెడ్ పెట్టడంతోనే సత్వర న్యాయం అనేది సాధ్యంకాదు. కేసుల పరిష్కారంలో జాప్యాన్ని నివారించాలంటే ముందుగా కోర్టుల్లో న్యాయమూర్తులు, సిబ్బంది ఖాళీలను భర్తీ చేయాలి. కొత్త బిల్లుల రూపకల్పన అనేది పకడ్బందీగా జరగాలి. అందుకోసం సర్కారు మరింత కసరత్తు చేయాలి. పార్లమెంట్‌లో క్షుణ్ణంగా చర్చించాలి. విపక్షాలు, ప్రజల అనుమానాలను నివృత్తి చేయాలి. ఆ తర్వాతే ముందడుగు వేయాలి. ●

# డ్రగ్స్ స్మగ్లర్ల ఆర్థిక మూలాలపై టి.నాబ్ గురి

- తెలంగాణలో తొలిసారిగా సఫేమా చట్టం అమలు
- ముగ్గురు గంజాయి స్మగ్లర్ల రూ.2కోట్ల ఆస్తులు, రూ.1.53 కోట్ల ఎఫ్‌డిల జప్తు
- తదుపరి టార్గెట్ ధూల్‌పేట, నానక్‌రాంగూడ అడ్డాల నేరగాళ్లే



**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో క(ద్రవ్యాల రూపుమాపేందుకు సర్కారు కొత్త తరహా పద్ధతులను ఎంచుకుంది. ఇప్పటి వరకు గంజాయి సహా ఇతర మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌కు పాల్పడిన నేరగాళ్లను అరెస్టుకే పరిమితమైన పోలీసులు సఫేమా చట్టం కింద వారి ఆస్తులు, బ్యాంకుల్లో వున్న నగదు, ఎఫ్‌డిల జప్తుకు రంగంలో దిగారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో తొలిసారిగా ముగ్గురు గంజాయి స్మగ్లర్లకు చెందిన రెండు కోట్ల రూపాయల విలువచేసే ఇళ్లతో పాటు 1.53 కోట్ల రూపాయ ల ఎఫ్‌డిలను తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) జప్తు చేసింది. ఉత్తరప్రదేశ్ సహా కొన్ని రాష్ట్రాలలో మాత్రమే నేరగాళ్ల ఆస్తులను జప్తు చేస్తుండగా ఇప్పుడు ఈ జాబితాలో తెలంగాణ కూడా చేరింది. రాష్ట్రంలో మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు నిర్ణయించిన సర్కారు ఈ క్రమంలోనే టి.నాబ్‌ను ఏర్పాటు చేయడం తెలిసిందే. టి.నాబ్ ఏర్పాటుకు ముందు రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో పేరిట ప్రత్యేక విభాగాలు పనిచేసేవి. ఇప్పుడు ఇవన్నీ టి.నాబ్‌లో విలీనం అయ్యాయి. కాగా టి.నాబ్ ఏర్పాటయ్యాక రాష్ట్రంలో ఇప్పటి వరకు వంద మందికి పైగా కరుడుగట్టిన డ్రగ్స్ స్మగ్లర్లు పట్టుబడగా ఇందులో పది మంది వరకు విదేశీయులు కూడా వున్నారు. ఇందు లో అనేక మంది ఏళ్ల తరబడి పోలీసులను ముప్పుతిప్పలు పెట్టిన వారు కూడా వున్నారు. డ్రగ్స్ స్మగ్లర్ల విషయంలో టి.నాబ్ కఠినంగానే వుంటున్నా మాదకద్రవ్యాల స మ్మగ్లింగ్ ఆగక పోవడంతో స్మగ్లర్ల ఆర్థిక మూలాలను ధ్వంసం చేయాలని సర్కారు నిర్ణయించింది. ఇందులో భాగంగానే కేంద్ర నార్కోటిక్ విభాగంలో వున్న స్మగ్లర్స్ అండ్ ఫారిన్ ఎక్సేంజ్ మానిప్యులేటర్స్ (సఫేమా) చట్టం 1976ను అమలు చేసేందుకు టి.నాబ్ రెడీ అయ్యింది. వారం రోజుల క్రితం ఇదే విషయాన్ని టి.నాబ్ డైరక్టర్ కూ డా అయిన సిటీ కొత్వాల్ ఆనంద్ మీడియాకు అధికారికంగా వెల్లడించారు. దీని తరువాత మంగళవారం నాడు టి,నాబ్ అధికారులు శివార్లలోని నానక్‌రాంగూడకు చెం దిన ముగ్గురు గంజాయి స్మగ్లర్లను అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి సుమారు 50 లక్షల రూపాయల గంజాయి జప్తు చేశారు. ఇదే సమయంలో వీరిపై సఫేమా చట్టం అమలు చేసి వారి వద్ద గంజాయి తరలించేందుకు వాడిన స్కార్పియో వాహనంతో పాటు గంజాయి స్మగ్లింగ్ ద్వారా సంపాదించిన రెండు ద్విచక్ర వాహనాలు, రెండు కోట్ల రూపాయల విలువచేసే రెండు ఇళ్లు, 43 లక్షల రూపాయల విలువచేసే ప్లాట్, 16 బ్యాంకుల్లో వున్న 1.53 కోట్ల రూపాయల ఎఫ్‌డిలు జప్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మాదకద్రవ్యాల స్మగ్లింగ్ కేసుల్లో పట్టుబడ్డ నేరగాళ్లపై సఫేమా చట్టం అమలు చేయడం ఇదే తొలిసారిగా చెప్పాలి. ఈ చట్టం అమలుతో జప్తు అయిన నేరగాళ్ల స్థిర, చరాస్తులను వారు అమ్మేందుకు వీల్లేదు. ఇళ్లలో వారు వుండే అవకాశం వున్నా వీటిని ఎవరికీ అమ్మేందుకు కుదరదు. జప్తు అయిన వాహనాలు సర్కారు పరం అ వుతాయి. ఈ ఆస్తులను చెన్నైలోని కేంద్ర నార్కోటిక్ బ్యూరో దక్షిణాది రాష్ట్రాల విభాగానికి దఖలు చేస్తారు. ఈ ఆస్తులు ఎలా సంపాదించారనే దానిపై డ్రగ్స్ స్మగ్లర్లు ని ర్ణీత గడువులోగా ఆ విభాగం అధికారులకు వివరాలు అందించాల్సి వుంటుంది. ఈ వివరాలతో అధికారులు సంతృప్తి చెందకపోతే ఆ ఆస్తులు నార్కోటిక్ విభాగం అధి కారులు అధికారికంగా వేలం వేసి, ఇలా వచ్చిన డబ్బులను కేంద్ర ప్రభుత్వ ఖాతాలో జమాచేస్తారు. ఇదే సమయంలో బ్యాంకుల్లో వున్న ఎఫ్‌డిలపైనా నిందితులు సకాలంలో వివరాలు ఇవ్వకుంటే వీటిని కూడా నార్కోటిక్ విభాగం జప్తుచేసి, కేంద్రం ఖాతాలో వేస్తుంది. ఇలా స్థిరచరాస్తులను కేంద్ర నార్కోటిక్ విభాగం సఫేమా చట్టం కిం ద జప్తు చేస్తుంది. ఇదంతా ఏడాది కాలంలోనే జరిగిపోతుంది. ఇదే సమయంలో నిందితులకు కఠిన శిక్షలు కూడా పడతాయి. సఫేమా చట్టాన్ని ఉత్తరప్రదేశ్ సహా మరి కొన్ని రాష్ట్రాలు అమలు చేస్తుండగా ఇప్పుడు తెలంగాణలోనూ దీనిని తొలిసారిగా అమలు చేశారు.

**నెక్స్‌ట్ టార్గెట్ ధూల్‌పేట, నానక్‌రాంగూడ అడ్డాల నేరగాళ్లే:** ఇదిలావుండగా మాదకద్రవ్యాల స్మగ్లర్ల భరతం పట్టేందుకు సఫేమా చట్టం అమలు చేసేందుకు సిద్ధమై తొలిసారిగా ముగ్గురు నేరగాళ్ల ఆస్తులు జప్తు చేసిన టి,నాబ్ అ ధికారులు తమ నెక్స్‌ట్ టార్గెట్‌గా ధూల్‌పేట్, నానక్‌రాంగూడ అడ్డాల నేరగాళ్లపై దృష్టి సారించారు. ఒకప్పుడు ఈ రెండు ప్రాంతాలలో గుడుంబా అమ్మకాలు జరిగేవి. అయితే గుడుంబా నివారణకు సర్కారు కఠినంగా వ్యవహరించడంతో ఈ రెండు ప్రాంతాలలో వీటి తయారీ అమ్మకాలు దాదాపు తగ్గాయి. అయితే దీని స్థానంలో గం జాయి వచ్చి చేరింది. ఇప్పుడు ఈ రెండు ప్రాంతాలో గంజాయి డెన్‌లుగా మారడంతో పాటు పదుల సంఖ్యలో స్మగ్లర్లు తయారయ్యారు. ఇందులో అనేక మంది అనేక సార్లు పట్టుబడ్డా మళ్లీ మళ్లీ ఇదే నేరం చేస్తుండడంతో వీరిపై సఫేమా చట్టం అమలుకు టి.నాబ్ అధికారులు రెడీ అయ్యారు. ఈ రెండు ప్రాంతాలలో ఇకముందు ఎవరైనా గంజాయి స్మగ్లింగ్ చేస్తూ పట్టుబడితే అంతే సంగతులు. సఫేమా చట్టం కింద వారి ఆస్తులు జప్తు చేసేందుకు అధికారులు రెడీ అవుతున్నారు. ఇలా చేస్తే అయినా మాదకద్రవ్యాల స్మగ్లర్లు వీటికి దూరంగా వుంటారో? లేదో? చూడాల్సి వుంది.

# దేశంలో కరోనా తాజా కేసులు-44

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు27:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా 44 కేసులు నమోద య్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితులసంఖ్య 4,49,96,963కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,63,533 మంది కోలుకోగా 1502 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,928కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగాఉంది. దేశంలో కరోనాకారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 81,70,601కి చేరగా, 80,21, 875మంది వరకు కోలుకున్నారు. 1,48,557 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,194కి చేరింది. అందులో 68,34,247మంది కోలుకున్నారు. 71,948మంది మరణించారు.

# ఎపి మీదుగా పశ్చిమం వైపు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 27 ప్రభాతవార్త:** తమిళనాడు రాష్ట్రం, నాగపట్టణంలోని వేళాంగణి నుంచి రాష్ట్రం మీదుగా ముంబై ఎల్‌టిటి, బరోడాల మధ్య ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**వేలాంగణి-ముంబై ఎల్‌టిటి ప్రత్యేక రైళ్లు :** రాయలసీమ జిల్లాల మీదుగా వేళాంగణి నుంచి ముంబై ఎల్‌టిటికు వెళ్లే నెంబర్ 01162 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్, వేళాంగణి నుంచి ఈ నెల 28న సోమవారం ఉదయం 6:00 గంటలకు బయల్దేరి, నాగపట్నం 6:25/45, తిరువళ్లూరు 07:30/50, మైలాధుత్రాయ్ 9:00/10, సర్కాజీ 09:40/43, చిదంబరం 09:48/50, కడలూరుపోర్ట్ 10:20/22, విల్లుపురం 11:25/35, తిరువణ్ణామలై మధ్యాహ్నం 12:30/32, వేలూరు కంటోన్‌మెంట్ 13:48/50, కాట్పాడి 14:10/15, రేణిగుంట 18:30/35, కడప రాత్రి 08:23/25, తాడిపత్రి 09:48/50, గుంతకల్లు 11:25/30, మంత్రాలయం అర్ధరాత్రి 12:54/55, రాయచూరు 01:18/20, వాడి తెల్లవారుజామున 03:30/35, గుల్బర్గా 04:07/10, షోలాపూర్ ఉదయం 06:40/45, డోన్డ్ 09:55/58, పూణే 11:05/10, లోనావాల మధ్యాహ్నం 01:05/10, కళ్యాణ్ 02:40/43, థానే 03:00/03, ముంబై ఎల్‌టిటికు మంగళవారం సాయంత్రం 4:30 గంటలకు చేరుకుంటుంది.

**వేళాంగణి-బరోడా ప్రత్యేక రైలు :** వేళాంగణి నుంచి బరోడా వెళ్లే నెంబర్ 09048 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 29న మంగళవారం తెల్లవారు జామున 4:50గంటలకు వెళాంగణి నుంచి బయల్దేరి, నాగపట్నం 05:10/20, తిరువారూర్ 05:55/06:00, మైలాధుత్రాయి ఉదయం 07:50/52, చిదంబరం 08:28/30, కడలూరు పోర్ట్ 09:00/02, విల్లుపురం 09:50/10:10, తిరువణ్ణామలై 11:18/20, వేలూరు కంటోన్‌మెంట్ మధ్యాహ్నం 12:30/35, కాట్పాడి 01:05/10, రేణిగుంట (వయా మెల్పక్కం) 03:35/40, కడప సాయంత్రం 05:23/25, గుంతకల్లు రాత్రి 8:20/30, మంత్రాలయం 09:53/55, రాయచూరు 10:18/20, వాడి అర్ధరాత్రి 12:20/25, గుల్బర్గా 01:05/10, షోలాపూర్ 03:35/45, డోన్డ్ ఉదయం 06:55/58, పూణె 8:05/10, లోనావాల 09:20/22, పాన్వేల్ 11:30/35, వసాయిరోడ్ మధ్యాహ్నం12:45/55, వాపి 02:50/52, వల్సధ్ 03:12/14, సూరత్ 04:38/43, బరోడాకు సాయంత్రం 07:30 గంటలకు చేరుకుంటుంది.

# ఇండియా కూటమిలోకి మరిన్ని పార్టీలు: నితీష్

## 31, 1న ముంబయిలో ఇండియా కూటమి మూడో సమావేశాలు

**పాట్నా, ఆగస్టు 27:** 2024 ఎన్నికల్లోబిజెపిని ఓడించడమే లక్ష్యంగా 26 విపక్ష పార్టీలు కలిసి ఇండియా కూమిగా ఏర్పడిన విషయం తెలిసిందే. ఈ కూటమిపై తాజాగా బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఈలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తదుపరి సమావేశం ముంబైలో ఉంటుందని, ఈ సందర్భంగా ఇండియా కూటమిలోకి మరిన్ని రాజకీయ పార్టీలు చేరుతాయనిఅన్నారు. కానీ ఏయే పార్టీలు చేరుతాయన్న విషయాన్ని మాత్రం నితీశ్ కుమార్‌రివీల్ చేయలేదు. అయితే తదపరి సమావేశాల్లో ఏయే అంశాలపై చర్చించనున్నారన్న విషయాలపై మాత్రం ఆయన హింట్స్ ఇచ్చారు. మీడియాతో నితీశ్‌కుమార్ మాట్లాడుతూ వచ్చే యేడాది జరగనున్న సమావే శంలో చర్చించనన్నారు. అలగే సీట్ల పంపకంతో పాటు ఇతర అజెండాలు కూడ ఖరారు చేయబడతాయి. ఇదే సమయంలో కూటమిలోకి మరికొన్ని రాజకయా పార్టీలు చేరతాయి. 2024 లోక్‌సభ ఎన్నికల లోపు గరిష్ట సంఖ్యలో విపక్ష పార్టీలన్ని ఏకతాటిపైకి తీసుకురావాలని కోరుకుంటున్నాను. ఆ దిశగానే నేను చెప్పిన పని చేస్తున్నానను. ఏపార్టీలు చేరబోతున్నాయన్న ప్రశ్నకు మాత్రం సమాధానం ఇవ్వలేదు. ఇదిలా ఉండగా 2014 నుంచి అధికారంలో ఉన్న బిజెపిని 2024లో ఎలాగైనా ఓడించాలన్న ఉద్దేశంతో 26 విపక్ష పార్టీలు కలిసి ఇండియా కూటమిగా ఏర్పడ్డాయి. ఈ కూటమి ఏర్పడినున్నడి నుంచి నెల రోజుల వ్యవధిలోరెండుసార్లు సమావేశమైంది. తొలుగు పాట్నాలో జూన్ 23వ తేదీని సమావేశమైన ఈ కూటమి ఆ తర్వాత జులై 17. 18 తేదీల్లో బెంగళూరులో సమావేశమైంది. ఇక మూడో సమావేశం ఆగస్టు 31, సెప్టెంబర్ 1వ తేదీల్లో ముంబైలో నిర్వహించనున్నారు. ఆల్రెడీ ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి.




# ముంబయి హోటల్‌లో భారీ అగ్రిప్రమాదం

# ముగ్గురు సజీవ దహనం

**ముంబయి, ఆగస్టు 27:** మహారాష్ట్ర రాజధాని ముంబైలోని శాంటాక్రజ్ ఏరియాలో గల గెలాక్సీ హోటల్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో హోటల్‌లో ఒక్కసారిగా ప్రమాదం సంభవించింది. ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో హోటల్‌లో ఒక్కసారిగా మంటులు చెలరేగాయి. అసలేం జరుగుతుందో అర్థమయ్య లోపు మంటల్లో ముగ్గురు సజీవ దహనమయ్యారు. మరో అయిదుగురు తీవ్రంగా గాయపడ్డారు. అగ్నికీలల ఎగిసిపడగానే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బందితో కలిసి హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న వారిని బయటకు తీసుకొస్తున్నారు. ఇప్పటివరకు అయిదుగురు క్షతగాత్రులు వెలికితీసి చికిత్స నిమిత్తం ఆసుపత్రకి తరలించారు. సజీవదహన ముగ్గురు మృతదేశాలను పోస్టుమార్టానికి పంపించారు. రెస్క్యూ ఆపరేషన్ ఇంకా కొనసాడుతున్నది ప్రమాదానికి కారణం ఏమై ఉంటుందనేది సస్పెన్స్‌గా మారింది. ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# నిజామాబాద్‌కు ప్రముఖ ఐటీ కంపెనీ, చికాగోలో మంత్రి కెటిఆర్ చర్చలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు26:** మంత్రి కెటిఆర్ అమెరికా పర్యటనలో భాగంగా వివిధ సంస్థల ప్రతినిధులను కలుస్తున్నారు. మంత్రి కెటిఆర్‌తో పాటు గ్లోబల్ ఎన్నారై కో-ఆర్డినేటర్ మహేష్ బిగాల ఆదివారం నిజామాబాద్ ఐటీ హబ్‌ను ప్రమోట్ చేసే కార్యక్రమంలో భాగంగా చికాగోలో క్రిటికల్ రివర్ కంపెనీ ప్రతినిధులను కలిశారు. నిజామాబాద్‌లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, కనెక్టివిటీకి అన్ని రకాలుగా సదుపాయాలు ఉన్నాయని వివరించారు. ప్రస్తుతం కాలిఫోర్నియా, హైదరాబాద్, విజయవాడలో కలిపి వెయ్యిమంది ఉద్యోగులతో కార్యకలాపాలు నిర్వహిస్తోన్న ఈ సంస్థ రాబోయే రోజుల్లో నిజామాబాద్ ఐటీ హబ్‌లో కంపెనీ ఏర్పాటు చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. నిజామాబాద్ ఐటీ హబ్‌లో ప్రస్తుతం ఐటీ దిగ్గజ సంస్థలు కార్యకలాపాలు మొదలు పెట్టాయని నిజామాబాద్‌లో ఐటీ రంగానికి వివిధ సంస్థల నుంచి అవకాశాలను తీసుకు వస్తున్న మహేశ్ బిగాలను మంత్రి కెటిఆర్ అభినందించారు.

# ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో వేతన దోపిడీ!

ఇలా అకౌంట్‌లో వేస్తారు.. అలా తీసేసుకుంటారు

పనిచేయరు కానీ కాలేజీలో ఉన్నట్టు వేలిముద్రలు వేయించుకుంటారు

నెలకు రూ. 20 కోట్ల నుంచి రూ. 25 కోట్లు తిరిగి తీసుకుంటున్న కాలేజీలు

యేడాదికి రూ. 240 కోట్ల నుంచి రూ. 300 కోట్లు

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు వేతన దోపిడీకి పాల్పడుతున్నాయని అధ్యాపక సంఘాలు ఆరోపిస్తున్నాయి. రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో సుమారు 80 శాతానికిపైగా కాలేజీల్లో ఇదే తంతు కొనసాగుతున్నట్టు సంఘాల నేతలు చెబుతున్నారు. రాష్ట్రంలో సుమారు 180 కాలేజీలకు ఈ ఏడాది 2023-24 విద్యా సంవత్సరంలో ప్రభుత్వం గుర్తింపు ఇచ్చింది. వాటిలో సుమారు 40 వేల నుంచి 45వేల మంది అధ్యాపకులు ఉంటున్నారు. వారిలో సుమారు 10 వేల నుంచి 15 వేల మంది అధ్యాపకులు జీతాలు ఇచ్చి వెంటనే తిరిగి వారి నుంచి తీసుకుంటున్నారని సంఘాలు విమర్శిస్తున్నాయి. ఇలా చేయడంతో కాలేజీలు నెలకు రూ. 20 కోట్ల నుంచి రూ. 25 కోట్ల వరకు తిరిగి కాలేజీలకే వెళుతున్నాయి. ఇలా ఏడాదికి చూస్తే సుమారు రూ. 240 కోట్ల నుంచి రూ. 300 కోట్ల వరకు ఉంటుందని సంఘాలు, అధ్యాపకులు చెబుతున్నారు. కాలేజీల్లో లెక్చరర్లుగా పనిచేస్తున్న వారికి కాలేజీల యాజమాన్యాలు వాస్తవంగా చెల్లిస్తున్న వేతనం రూ. 20వేలు ఇస్తున్నారు. కానీ వాస్తవానికి అఖిల భారత సాంకేతిక విద్యా మండలి(ఏఐసీటీఈ) నిబంధనల మేరకు వారికి రూ. 60వేలకు తగ్గకుండా చెల్లించాలి. కాబట్టి కాలేజీల్లో పనిచేసే వారికి రూ. 60,000 అంతకంటే ఎక్కువ ఇస్తున్నట్టు లెక్కలు చూపిస్తారు. అలా చూపించడంతోనే కాలేజీలకు ప్రభుత్వం అనుమతి ఇస్తుంది. అందుకే అలా చూపిస్తున్నారు. ఒక లెక్చరర్ నుంచి సుమారు రూ. 20వేల నుంచి రూ. 25వేల వరకు తిరిగి తీసుకుంటున్న పరిస్థితులు ఉన్నాయి. వేతనాలు లెక్చరర్ అకౌంట్‌లో వేస్తారు. అలా వేసిన వెంటనే లెక్చరర్‌కి వాస్తవంగా ఇస్తున్న వేతనం కాకుండా మిగిలిన వేతనాన్ని తిరిగి తీసుకుంటారు. ఇటువంటి వారు కొందరు ఉంటారు. వారు కాకుండా కొందరు కేవలం కాలేజీలో సిబ్బందిగా ఉండటం కోసం కొందరిని నియమించుకుంటారు. అలాంటి వారు వేలిముద్రలు వేస్తారు తప్ప కాలేజీలకు వెళ్లి బోధన చేయరు. కానీ వారికి వేతనం అకౌంట్ వేస్తారు. వారికి నెలకు రూ. 5000 ఇస్తారు. మిగిలిన వేతనం మొత్తం తిరిగి కాలేజీలే తీసుకుంటాయి. ఇలాంటి వారికి చెందిన పాస్ బుక్‌లు, ఏటీఎం కార్డులు కాలేజీల దగ్గరనే ఉంటాయి. కాబట్టి వారికి కేవలం రూ. 5000 చెల్లిస్తారు. ఈ విషయంపై అధ్యాపక సంఘాలు ప్రభుత్వానికి, జేఎన్‌టీయూ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదని అధ్యాపక సంఘాలు చెబుతున్నాయి.

ఇక వేతనం సక్రమంగా ఇవ్వని అధ్యా పకులు తమకు ఏఐసీటీఈ నిబంధనల మేరకు వేతనాలు ఇప్పించేలాగా చర్యలు ప్రభుత్వం, యూనివర్సిటీలు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఆస్ట్రేలియాలో జరుగుతున్న యుద్ధ విన్యాసాల్లో కూలిన అమెరికా హెలికాప్టర్

# ముగ్గురు మెరైన్స్ మృతి

**కేన్‌బెర్రా, ఆగస్టు 27:** ఆస్ట్రేలియాలో జరుగుతున్న యుద్ధ వినాసాల్లో అమెరికకాఉ చెందిన హెలికాప్టర్ కూలిపోయింది. ఈ ఘటనలో ముగ్గురు మెరైన్ ్ర మరణింగ్చాగా మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో అయిదుగురి పరిస్థితి విషమంగా ఉంది. అమెరికకు చెందిన ఎంవి22బి ఓస్రే హెలికాప్టర్ దాదాపు 23 మందితో ఆస్ట్రేలియాలోని ఉత్తర డార్విన్ ప్రాంతంలోని తివి ద్వీపర వద్ద వెలుతుండగా కూలిపోయింది. ఈ ఘటన మాల్విల్ ద్వీపం వద్ద చోటుచేసుకుంది.

ప్రస్తుతం ఆస్ట్రేలియాలో ప్రిడేటర్ రన్ పేరిట యుద్ధవిన్యాసాలు జరుగుతున్నాయి. ఆస్ట్రేలియా, అమెరికా, ఫిలిప్పీన్, ఈస్ట్ తైమూర్, ఇండోనేషియాకు చెందిన 2,500 సైనికులు దీనిలో పాల్గొన్నారు. ఈ విమానం లోని మెరైన్లు యుద్ధ విదాన్యసాల పేరిట యుద్ధ విన్యాసాల పనుల కోసం వెళుగుతునానరు. ప్రస్తుతం శకలాలను గుర్తించే కార్యక్రమం కొనసాగుతోంది. ఈ ప్రమాదానికి కారణాలను గుర్తించే పనిలో గురయ్యాయి. 2022లో ఈ రకం హెలికాప్టర్ కూలి అయిదు గురు మైరైన్స్ చనిపోయారు. అదే ఏడాదిలో నాటో శిక్షణ సమయంలో నార్వేలో మరొకటి కూలిపోయింది. ఈ ఘటనలో నలుగురుసిబ్బంది చనిపోయారు. 2017లో కూడా రెండు కూలిపోయాయి. 2000వ సంవత్సరం నుంచి దాదాపు 11 హెలికాప్టర్లు కూలిపోయాయి. ఉక్రెయిన్‌నకు అందించనున్న ఎఫ్ 16 యుద్ధ విమానాల కోసం పైలట్లకు ఇస్తున్న శిక్షణలో అపశృతి చోటు చేసుకుంది. రెండు విక్షణ విమానాలు ఢీకొని ముగ్గురు మృతి చెందారు. మృతుల్లో ఉక్రెయిన్ ఏస్ పైలట్ ఆండ్రీపిల్షికోవ్ కూడా ఉన్నారు. ఆండ్రీ మృతి ఉక్రెయిన్‌లో ఎల్ 39 యుద్ధ విమానాలపై శిక్షణ కార్యక్రమం జరుగుతుండగా ఈఘటన చెటు చేసుకుంది. రెండు శిక్షణ విమా నాలు ఢీకొన్ని ముగ్గురు మృతి చెందారు. మృతుల్లో ఉక్రెయిన్ ఏస్ పైలట్ ఆండ్రీ పిల్షికోవ్ కూడా ఉన్నారు. ఆండ్రీ మృతి ఉక్రెయిన్‌కు తీరని లోటని ఆ దేశ సైన్యం ఓ ప్రకటనలో పేర్కొంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ కూడా ముగ్గరి మరణాన్ని ధృవీకరించాడు. కీవ్ సమపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. విమానాలు గాల్లోకి ఎగిరేందుకు అవసరమైన నిబంధనలు సరిగ్గా పాటించలేదనే అనుమానాలున్నాయి.



తాజాగా జరిగిన ప్రమా దం ఉక్రెయిన్ పైలట్లకు ఎఫ్ 16 శిక్షణలో మరిన్ని సమస్యలను సృష్టించనుంది. ఉక్రెయిన్ పైట్లకు ఇంగ్లీస్ భాషలో శిక్షణను సెపెదత్టంబర నుంచి మొదలుపెట్టనన్నట్లు పెంటగాన్ ప్రకటించింది.

# నీరజ్ చోప్రాను ఊరిస్తోన్న స్వర్ణం

## బల్లెం వీరుడు సాధించిన ఘనతలు!




**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** భారత జావెలిన్ త్రోసంచలనం నీరజ్ చోప్రా అద్భుత విజయాలు సాధిస్తూ ఈటెలాగా దూసుకెళుతున్నాడు. టోక్యో ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకం గెలిచిన ఈ యోధుడు ప్రపంచ అథ్లెటిక్స్ చాంఫియన్ షిప్ ల పసిడి పకతంపై కన్నేశాడు. నిరుడు ఈ ప్రతిష్మాక ఈవెంట్లో రజతం గెలిచిన నీరజ్ ఈ సారి గోల్డ్ మెడల్‌ను ముద్దాడాలనే లక్ష్యంతో బరిలోకి దిగుతున్నాడు. హంగేరి వేదికగా జరుగుతున్న ఈ పోటీల్లో క్వాలిఫైయర్స్ తొలి ప్రయత్నంలోనే 88.77 మీటర్ల దూరం జావెలిన్‌ను విసిరి నేరుగా ఫైనల్‌కు దూసుకెళ్లాడు. తర్వాత మరో ప్రయత్నం కూడా చేయలేదు. ఈ ప్రదర్శనతో గ్రూప్‌లో అగ్రస్థానం సాధిండమేగాక పారిస్ ఒలింపిక్స్‌కు బెర్తు కూడా దక్కించుకున్నాడు. ఆదివారం జరిగే ఫైనల్లోనూ నీరజ్ మెరుగైన ప్రదర్శిన చేసి స్వర్ణం గెలుచుకోవాలని భారతీయులు ఆశిస్తున్నారు. ఇదిలా ఉంటే నీరజ్ చోప్రా ఇప్పటివరకు సాధించిన ఘనతలు టోక్యో ఒలింపిక్స్ ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో ఈటెను 87.58 మీటర్లు విసిరి పసిడి పతకాన్ని ముద్దాడాడు. భారత్ తరఫున వ్యక్తిగ స్వర్ణం సాధించిన రెండో ఆటగాడిగా నిలిచాడు. నీరస్ కంటే ముందు షూటర్‌అభినవ్ బింద్రా ఈ ఘటన సాధించాడు. భారత్ తరఫున ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధించిన మొదటి అథ్లెట్‌గా రికార్డు సృష్టించాడు. కామన్వెల్త్ గేమ్‌లో బంగారు పతకం సాధించిన తొలి భారత త్రోయర్ నీరజ్. 2018లో ఆస్ట్రేలియాలోని గోల్డ్‌కోస్ట్ నగరంలో జరిగిన ఈ పోటీల్లో నీరజ్ పసిడి పతకాన్ని అందుకున్నాడు. ఓవరాల్‌గా అథ్లెటిక్స్‌లో స్వర్ణం సాధించిన నాలుగో భారతీయుడిగా నిలిచాడు. మిల్కాసింగ్, కృష్ణ పూనియా, వికాస్ గౌడ్ అతనికంటే ముందు ఈ ఘనత అందుకున్నారు. ఆసియాక్రీడల్లో స్వర్ణ పథకం సాధించిన తొలి భారత జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రానే. 2018లో ఆసియా క్రీడల్లో ఈ బల్లెం వీరుడు 88.06 మీటర్ల దూరం ఈటెను పసిడి పతకాన్ని ముద్దాడాడు. ఈ క్రమంలోనే జాతీయ స్థాయిలో తన పేరిట ఉన్న రికార్డును బద్దలు కొట్టాడు. 2022లో జరిగిన డైమండ్ లీగ్ పోటీల్లో స్వర్ణం సాధించిన నీరజ్ చోప్రా ఈ యేడాది జరిగిన పోటీల్లోనూ బంగారుపతకం అందుకు న్నాడు. ఆసియా ఛాంపియన్‌షిప్స్ ప్రంపచ అండర్ 20 ఛాంపియన్‌షిప్స్ , దక్షిణాసియా గేమ్స్‌లో కూడా నీరజ్‌బంగారు పతకాలు సాధించాడు. 2022 ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపిన్ షిప్‌లో రజతం గెలిచాడు. భారతదేశ అత్యుతన్నత క్రీడా పురస్కారం మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డును 2021లో, 2018లోఅర్జున అవార్డు, 2022లో పద్మశ్రీ అవార్డును అందుకు న్నాడు. ఆర్మీలో అందించిన సేవలకు గాను గుర్తింపుగా చోప్రాకు 2022లో పరవ్‌విశిష్ట్ సేవా పతకం, 2020లో విశిష్ట్ సేవా పతకాలు వచ్చాయి.

# బియ్యం ఎగుమతులపై కేంద్రం మళ్లీ ఆంక్షలు

## ఈసారి బాస్మతి వంతు

**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** బాస్మతియతర బియ్యం ఎగుమతులపై ఆంక్షలు విధించిన కేంద్ర ప్రభుత్వం తాజ్ బాస్మతి బియ్యంపైనా చర్యలకు ఉపక్రమించింది. టన్ను ధర రూ.1200 డాలర్ల ధర ఉన్న బియ్యాన్ని ఎగుమతి చెయ్యడంపై నిషేధం విధించింది. బాస్మతి పేరుతో చట్టవిరుద్ధంగా ఇతర బియ్యాన్ని ఎగుమతి చేసే అవకాశం ఉన్న నేపథ్యంలోనే ఈచర్యలు చేపట్టినట్ల వాణిజ్య మంత్రిత్వశాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. అలాంటి ఒప్పందాలను అంగీకరించవద్దని అగ్రికల్చర్ అండ్ ప్రాసెస్‌డ్ ఫుడ్ ప్రొడక్స్ట్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీని ఆదేశించింది. తాజా ఉత్తర్వులు మేరకు టన్ను బాస్మతి బియ్యం విలువ 1200 డాలర్లు లేదా అంతకంటే ఎక్కువగా ఉన్నప్పుడే ఎగుమతికి అంగీకరించనున్నారు. విదేశీ వాణిజ్య విధానం ప్రకారం బాస్మత బియ్యం ఎగుమతి ఒప్పందాలకు సంబంధించి ఎపిఇడిఎ నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. సంబంధిత అధికారులు రిజిస్ట్రేషన్ కమ్ అలోకేషన్ ధృవపత్రాన్ని మంజూరు చేస్తారు. అప్పుడు ఎగుమతి సాధ్యపడుతుంది. అయితేఇప్పటికే ఎగుమతి ఒప్పందాలు జరిగి ఉంటే వాటిని రద్దు చేయాలని కేంద్రం ఆదేశింఇంది. దీనిక కోసం ఎపిఇటిఎ ఛైర్మన్ ఆధ్వర్యంలో ఓ కమిటీని ఏర్పాటు చేసి బియ్యం ధరలను నిర్ణయించి బాస్మతియేతర బియ్యం రూపంలో వాటిని ఎగుమతిని చేయనున్నారు. ఈనెలలో సగటు బాస్మతి ఎగుమతి ధర టన్నుకు 1,214 డాలర్లు కాగా, అత్యల్పంగా 359 డాలర్లచొప్పున ఎగుమతి చేసినట్లు గుర్తించామని కేంద్ర తన ఉత్తర్వుల్లోపేర్కొంది. ఈ వ్యత్యాసాన్ని అరికట్టేందుకు ఈనిర్ణయం తీసుకున్నట్లు చెప్పింది. ఎపిఇడిఎ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కమిటీ తన నివేదికను ప్రతి నెలా నిర్ణీత వ్యవధిలో పమర్పించాలని, ఆ తర్వాత పరిస్తితులను బట్టి ఎగుమతి ధర తగ్గింపుపై నిర్ణయం తీసుకోవచ్చని అభిప్రాయపడింది. 2022 , 23 ఆర్థిక సంవత్సరానికగా గాను భారత్ 45.6 లక్షల టన్నుల బాస్మతి బియ్యాన్ని ఎగుమతి చేసింది. దీని విలువ దాదాపు 4.8 బిలియన్‌డాల్లు. అలాగే 177.9 లక్షల టన్నుల బాస్మతియేతర బియ్యాన్ని ఎగుమతి చేసిది దీని విలువ పెరిగిపోతున్న నేపథ్యంలో బాస్మతియేతర రకాల ఎగుముతలపై జులై 20 కేంద్రం నిషేధం విధించిన సంగతి తెలిసిందే. దీని వల్లదేశీయంగా బియ్యం సరఫరా పెరుగుతుందని, పండుగల సీజన్ కూఆ వస్తున్నందున వీటి ధరలను అదుపులోకి తీసుకురావచ్చని బావించింది. అయితే బాస్మతి, ఉప్పుడు బియ్యం రకాలకు ఈ ఆంక్షలు వర్తించవని, వాటి ఎగుమతులు యథాతథంగా కొనసాగుతాయనిఆహార మంత్రిత్వశాఖ తెలిపింది. అలాగే బాసమ్మతియేతర బియ్యం ఎగుబతులపై సెప్టెంబర్ 9నుంచి 20శాతం ఎగుమంతి సుంకం అము చేయనున్నట్లు పేర్కొంది. కేంద్రం తీసుకున్న తాజా నిర్ణయంతో దేశీయంగాను బాస్మతి బియ్యం ధరలు కొంతమేరకు తగ్గే అవకాశం ఉంది.




# వన్డేల్లో నెంబర్ వన్ టీంగా అవతరించిన పాకిస్థాన్

**ఇస్లామాబాద్:** బాబర్ అజామ్ నాయకత్వంలోని పాకిస్థాన్ క్రికెట్ జట్టు వన్డేల్లో నెంబర్‌వన్‌గా అవతరించింది. ఐసిసి తాజాగా ప్రకటించిన పురుషుల వన్డే జట్ల ర్యాంకింగ్స్‌లో పాకిస్థాన్ అగ్రస్థానంలో నిలిచింది. ఆఫ్ఘనిస్తాన్‌తో తాజాగా జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను పాక్ 3-0తో క్లీన్ స్వీప్ చేయడంతో పాయింట్ల పట్టికలో ఆస్ట్రేలియాను వెనక్కి నెట్టి టాపర్‌గా నిలిచింది. ఐసిసి క్యాలెండర్ ఏడాదిలోపాక్ 23 మ్యాచ్‌లూడి 118 రేటింగ్ సాధించింది. బాబర్ అజామ్ కెప్టెన్సీ చేపట్టాకపాకిస్థాన్ జట్టు ఆటతీరు అనుహ్యారీతిలో మెరుగుపడింది. సొంతగడ్డపైనా, బయటా విజయాలుసాధిస్తూ ర్యాంకింగ్స్‌లో పైకి ఎగబాకింది. అక్టో బరులో భారత గడ్డపై వన్డే వరల్డ్ కప్‌జరగనున్న నేపథ్యంలో ర్యాకింగ్స్‌లో అగ్రస్థానానికి చేరడం పాకిస్తాన్ జట్టు ఆత్మవిశ్వాసానికి మరింత పెంచనుంది.

# పర్యాటక కేంద్రంగా మారిన సిద్దిపేట



సిద్దిపేట కోమటిచెరువు వద్ద మెగా డ్రోన్‌షో ప్రారంభిస్తున్న మంత్రులు హరీష్‌రావు, శ్రీనివాస్‌గౌడ్

## దేశంలోనే తెలంగాణ అభివృద్ధిలో అన్ని రంగాల్లో దూసుకుపోతోంది

## హరీశ్‌రావును ఆదర్శంగా తీసుకొని అభివృద్ధిలో పోటీ పడుతున్నాం: మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిఎం కెసిఆర్ నేతృత్వంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో అన్ని రంగాలలో దూసుకుపోతుందని..ప్రాణం ఉన్నంత వరకు సిఎం అడుగుజాడల్లోనే నడుస్తామని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటకశాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కోమటిచెరువు అవరణలో ఆదివారం నిర్వహించిన 450 డ్రోన్ కెమెరాల మెగా డ్రోన్ షోను ఆయన మంత్రి తన్నీరు హరీష్‌రావుతో కలిసి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రం ప్రతి రంగం ఒక హబ్‌గా తయారు అవుతుందన్నారు. రాష్ట్రంలో గొప్ప నాయకుడు సిఎం కావడం కాబట్టే అన్ని వర్గాలకు న్యాయం చేసుకుంటున్నామన్నారు. సిద్దిపేట మరో సింగాపూర్, పర్యాటక కేంద్రంగా మంత్రి హరీష్‌రావు తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. మంత్రి హరీష్‌రావు లాంటి నాయకుడు దొరకడం సిద్దిపేట జిల్లా సిద్దిపేట నియోజకవర్గ ప్రజల అదృష్టమన్నారు. మంత్రి హరీష్‌రావు ఎక్కడ ఉన్న ఆయన ధ్యాస సిద్దిపేట పైనే ఉంటుందన్నారు. హరీష్‌రావును ఆదర్శంగా తీసుకొని అభివృద్ధిలో పోటీపడుతున్నామన్నారు. రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు మాట్లాడుతూ ఆనాటి ఎమ్మెల్యే ప్రస్తుత సిఎం కెసిఆర్ కోమటిచెరువును అభివృద్ధి చేయాలని రూపకల్పన చేశారని ఆనాడు సిఎం కలలు కన్నట్లుగా నేడు కోమటిచెరువు అభివృద్ధి చేసుకుంటున్నామన్నారు. కోమటిచెరువుతో రంగనాయకసాగర్ పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. సిద్దిపేటను వైద్య, విద్య, ఆకుపచ్చ సిద్దిపేటతో పాటు రహదారులను అభివృద్ధి చేసుకున్నామన్నారు. సిద్దిపేట జిల్లా, గోదారి జలాలు, రైలు కూత కోసం నాడు కలలు కన్నామని నేడు సిఎం నేతృత్వంలో కలలను నిజం చేసుకుంటున్నామన్నారు. సిద్దిపేటలో స్కై రెస్టారెంట్‌తో పాటు ఇండోర్ ఎయిర్ కండిషన్ స్టేడియం, టెనల్ ఎంక్విరీయం మంజూరు చేయాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను కోరారు. జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో న్యాయమూర్తి రఘురామ్, జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, సీపీ శ్వేత, మున్సిపల్ చైర్మన్ మంజులరాజనర్సు, మంత్రి హరీష్‌రావు సతీమణి శ్రీనిత, నాయకులు రాధాకృష్ణశర్మ, వచ్చ వేణుగోపాల్‌రెడ్డి, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

**జనంతో కిటకిటలాడిన కోమటిచెరువు**

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కోమటిచెరువు వద్ద మంత్రి తన్నీరు హరీష్‌రావు నేతృత్వంలో ఏర్పాటు చేసిన అద్భుతమైన మెగా డ్రోన్ షోను తిలకించడానికి వేలాదిగా జనం తరలివచ్చారు. దీంతో కోమటిచెరువు ప్రాంతం జనంతో కిటకిటలాడింది. సిద్దిపేట పట్టణంలో మొదటి సారిగా 450 డ్రోన్ కెమెరాలతో మెగా డ్రోన్‌షో ఏర్పాటు చేయడంతో ప్రజలు తిలకించడానికి భారీగా తరలివచ్చారు. మెగా డ్రోన్ షో ద్వారా సిద్దిపేట అభివృద్ధిని తిలకించిన ప్రజలు తెగసంతోషం వ్యక్తం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా సింగర్ గీతామాధురి ఆట పాటలు చూపరులను ఎంతగానో అకట్టుకున్నాయి.

# ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లెక్చరర్లకు ప్రొఫెసర్ హోదా

## ఉత్తర్వులిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో పనిచేస్తున్న అసోసియేట్ ప్రొఫెసర్లకు ప్రొఫెసర్లుగా పదోన్నతి కల్పించనున్నారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్(సీఏఎస్)లో భాగంగా అసోసియేట్ ప్రొఫెసర్ నుంచి ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందడం కోసం మెమో నంబర్ 83ను విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ ఈ నెల 25న జారీ చేశారు. ఉత్తర్వుల ప్రకారం అసోసియేట్ ప్రొఫెసర్లుగా కనీసం 3 సంవత్సరాల అనుభవం కలిగి ఉండి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) నిర్దేశించిన ఇతర అర్హతలను కలిగి ఉన్న వారిని సెలక్షన్ కమిటీ ద్వారా ప్రొఫెసర్లుగా పదోన్నతి కల్పించనున్నారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీలలో అధ్యాపకులను మొదటిసారిగా యూని వర్సిటీ గ్రాంట్స్ కమిషన్ 2018 నిబంధనల ప్రకారం ప్రొఫెసర్ హోదా రావడం పట్ల తెలంగాణ ప్రభుత్వ కాలేజీల గెజిటెడ్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎస్ గోపి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కదారు సురేందర్‌రెడ్డి, మహిళా కార్యదర్శి డాక్టర్ పావని రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు, విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి వాకటి కరుణకు కృతజ్ఞతలు తెలిపారు.

# దళిత గిరిజనుల జీవితాల్లో కాంగ్రెస్ వెలుగు నింపుతోంది

## ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ చైర్మన్ బెల్లయ్యనాయక్

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** ఎఐసిసి జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విడుదల చేసిన డిక్లరేషన్‌తో తెలంగాణ రాష్ట్రంలోని దళిత గిరిజన జీవితాల్లో కాంగ్రెస్ వెలుగులు నింపుతోందని ఆదివాసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లయ్యనాయక్ అన్నారు. దళిత గిరిజనుల అభ్యున్నతి లక్ష్యంగా ప్రకటించిన డిక్లరేషన్ చేశారని ఆదివారం గాంధీ భవన్ లో మిఠాయిలు పంచుతూ బాణసంచాను పేల్చి, నృత్యాలుచేశారు. తెలంగాణ ప్రభుత్వం గిరిజనులకు సంక్షేమపథకాలు అమలు చేయడంలో మోసం చేసిందని ఆయన తెలిపారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ప్రతిపాదనలు పంపడంలో గిరిజన మంత్రి సత్యవతిరాథోడ్ విఫలమైందని అలాంటి సత్యవతి రాథోడ్ విమర్శలు చేయడం విడ్డూరం అని అన్నారు. ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ విమర్శించే స్థాయి సత్యవతిరాథోడ్‌ది కాదని ఆయన అన్నారు. దళిత కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రీతం మాట్లాడుతూ శనివారం చేవెళ్ళలో ప్రకటించినది ట్రైలర్ మాత్రమే అని అన్నారు. మరిని అంశాలు మేనిఫెస్టోలో పెట్టి బిజెపి బిఆర్‌ఎస్‌లకు సిన్మా చూపిస్తామని అన్నారు. తెలంగాణలో దళిత ఆదివాసిల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ చేయబోయే పాలసీ ప్రకటనలు చూస్తే బిఆర్‌ఎస్, బిజెపి ఎన్నికల్లో పోటీ చేయాలా వద్దా అనే మీమాంసలో పడటం ఖాయమని ఆయన అన్నారు. గాంధీభవన్‌లో ఉత్సవాలు మిన్నంటాయి.

# రాష్ట్రంలో దళిత, గిరిజనుల్లో కొత్త శకానికి నాంది

## టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** తెలంగాణలో దళిత గిరిజనుల డిక్లరేషన్‌ను ఏఐసిసి ప్రసిడెంట్ మల్లికార్జున ఖర్గే ప్రకటించడంతో నూతన శకానికి నాంది అయింది అని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మాజీ ఎంపి మల్లు రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీలకు 18శాతం రిజర్వేషన్ ఎస్టీలకు 12శాతం రిజర్వేషన్ కల్పించడానికి కాంగ్రెస్ వల్ల సామాజిక న్యాయం జరగడానికి అవకాశం ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు. దళితులకు అంబెద్కర్ అభయ హస్తం ద్వారా కుటుంబానికి12 లక్షల రూపాయలు ఇస్తామని వెల్లడించచం హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీలు ఆత్మగౌరవంతో స్వావలంభనతో జీవించేందుకు కాంగ్రెస్ ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ విడుదల చేశారని టిపిసిసి ఉపాధ్యక్షుడు మాజీ ఎంపి అధ్యక్షుడు 12 అంశాతతో కూడిన డిక్లరేన్ వివరిస్తూ జనాభా దామాషా కు అనుగుణంగా ఎస్సీలకు 18శాతం రిజర్వేషన్ ఎస్టీలకు 12శాతం రిజర్వేషన్ కల్పింస్తామని ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి వుంటామని అనడం మన అభివృద్ధికి దోహదం చేస్తుంది.. అంబెద్కర్ అభయ హస్తం కింద ప్రతి కుటుంబానికి 12 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తాం అని దళితులలో భరోసాను నింపారని ఆయన ఆనంద వ్యక్తం చేశారు.. ప్రైవేటు విద్యాసంస్థలలో చదువుకోసం ప్రైవేటు సంస్థలో ఉద్యోగ కల్పనలో రిజర్వేషన్ కల్పిస్తాం అని మల్లికార్జున ఖర్గే సామాజిక న్యాయం పెపొందిచేలా అడుగు వేశారని రవి చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తాం. ఇంటినిర్మాణంకు స్థలం ఐదులక్షల రూపాయలు నగదు చెల్లిస్తాం, అసైన్డ్ భూములకు పోడు భూములకు యాజమాన్య హక్కులు కల్పిస్తాం. సమ్మక్కసారలమ్మ గ్రామీణాభివృద్ధి పథకం కింద గిరిజన గ్రామాలకు ఏటా 25లక్ష రూపాయలు విడుదల చేస్తాం. ఎస్సీలకు మూడు ఎస్టీలకు మూడు ఆర్థిక కార్పొరేషన్‌లు ఏర్పాటు చేస్తాం. ప్రతి కార్పొరేషన్‌కు 750కోట్ల రూపాయలు నిధులు కేటాయిస్తాం. ఐదు ఐటిడిఎలు 9 సూపర్ స్పెషాల్టీ ఆసుప్రతులునిర్మిస్తాం, విద్యాజోతి పథకం కింద పదివేలు పదవ తరగతి విద్యార్థికి, 25వేలు డిగ్రీవిద్యార్థికి పిజి విద్యార్థికి లక్ష రూపాయలు, పిహెచ్‌డి ఎంఫిల్‌కు 5 లక్షల రూపాయలు స్కాలర్‌షిప్ ఇస్తాం, ఫీజు రియంబర్స్‌చేస్తామని అనడం అభినందనీయ.

# లాస్య విజయానికి కలిసికట్టుగా పనిచేయాలి

- మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్
- హాజరుకాని చైర్మన్లు క్రిషాంక్, గజ్జెల నాగేశ్, ఎర్రోళ్ల శ్రీనివాస్

**హైదరాబాద్ (కంటోన్మెంట్), ఆగస్టు 27, ప్రభాతవార్త:** కంటోన్మెంట్ నియోజకవర్గం ప్రజలకు దివంగత ఎమ్మెల్యే సాయన్న చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకొని వచ్చే అసెంబ్లీ ఎన్ని కల్లో సాయన్న కూతురు కంటో న్మెంట్ అసెంబ్లీ బిఆర్‌ఎస్ ఇన్‌ఛార్జి లాస్యనందిత గెలుపునకు కార్య కర్తలు, నాయకులు కలిసికట్టుగా పనిచేయాలని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సూ చించారు. ఆదివారం గృహలక్ష్మి కాలనీలో ఏర్పాటుచేసిన కంటో న్మెంట్ బిఆర్‌ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కంటోన్మెంట్ ప్రజలకు ఉచిత మంచినీరు, డబుల్‌బెడ్ ఇండ్లు, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దళిత బంధు, బిసి బంధు వంటి పథకాలు ఎమ్మెల్యే సాయన్న సహకారంతోనే అమలు జరిగా యన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు, బోర్డు సభ్యులు, మార్కెట్‌యార్డు డైరెక్టర్లు, దేవాలయ చైర్మన్లు కలిసికట్టుగా పనిచేసి లాస్యనందితను లక్ష మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రతిపక్ష పార్టీలు కూడా ఆత్మవిమర్శన చేసుకొని లాస్య నందిత గెలుపునకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ అభ్యర్థి లాస్య నందిత, అసెంబ్లీ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, మాజీ బోర్డుసభ్యులు పాండుయాదవ్, లోకనాథం, శ్యామ్, నళిని కిరణ్, అనితాప్రభాకర్, బోయిన్‌పల్లి మార్కెట్ చైర్మన్ హరికఆనంద్, మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, వైస్‌చైర్మన్ చింతల వేణుగోపాల్‌రెడ్డి, మోండా డివిజన్ బిఆర్‌ఎస్ అధ్య క్షుడు ఆకుల హరికృష్ణ, నాయకులు సదానంద్‌గౌడ్, నారాయణ, కిరణ్, భాస్కర్ ముదిరాజ్, మురళీ, దాసరి కర్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.



కంటోన్మెంట్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

**మంత్రి సమావేశానికి హాజరుకాని కార్పొరేషన్ చైర్మన్లు**

కంటోన్మెంట్ అసెంబ్లీ బిఆర్‌ఎస్ టిక్కెట్ ఆశించిన కార్పొరేషన్ చైర్మన్లు మన్నె క్రిషాంక్, గజ్జెల నాగేశ్, ఎర్రోళ్ల శ్రీనివాస్, బిఆర్‌ఎస్ నేత ఎన్.శ్రీగణేష్ హాజరుకాకపోవడంతో సమావేశం చర్చనీయాంశంగా మారింది.

# తెలంగాణ సాయుధ పోరాటయోధుల చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలి

## సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలి

## సిఎం కెసిఆర్‌కు లేఖ రాసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** తెలంగాణ సాయుధ పోరాట యోధుల చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17ను అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించాలని కోరుతూ కూనంనేని సాంబశివరావు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కూనంనేని ఆదివారం లేఖ రాశారు. ఇప్పటికే ముగ్థూమ్ మెయినోద్దీన్ విగ్రహం ఇప్పటికే ట్యాంక్‌బండ్‌పై ఉన్నందున తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొన్న రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి విగ్రహాలను కూడా ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని లేఖలో కోరారు. అలాగే తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, బొమ్మగాని ధర్మభిక్షం వంటి యోధుల విగ్రహాలను ఆయా కూడలీలల్లో ఏర్పాటు చేయాలి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17న జాతీయ సమైక్యత దినోత్సవంగా పాటిస్తూ 16, 17, 18 తేదిల్లో రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిందని గుర్తు చేశారు.. ఇప్పుడు విలీన దినోత్సవంగా నిర్వహిస్తే బాగుండేదని లేఖలో కోరారు. గత ఏడాది సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించిన విధంగా ఈ ఏడాది కూడా నిర్వహించడంతో పాటు.. ప్రతి ఏటా ఉత్సవాలను నిర్వహించాలని సీఎంకి రాసిన లేఖలో పేర్కొన్నారు.

# రబీ వరి 25 లక్షల టన్నులకు ఇ-టెండర్లు

## బిడ్డర్ల సందేహాల నివృత్తికి నేడు ప్రీబిడ్ సమావేశం

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం 2022-23 సీజన్ నుండి 25 లక్షల టన్నుల బియ్యాన్ని విక్రయించేందుకు గ్లోబల్ ఇ టెండర్లను ప్రారంభించింది. ఈ నెల 24వ తేదీ నుండి బిడ్ల స్వీకరించడం ప్రారంభించింది. బిడ్‌ల సమర్పణకు చివరి తేదీ సెప్టెంబరు 8వ తేదీ కాగా, అదే రోజు సాంకేతిక బిడ్‌లను తెరుస్తారు. దీని తర్వాత ఫైనాన్షియల్ బిడ్‌లను తెరవడంతో పాటు, ఫార్వర్డ్ వేలం సెప్టెంబరు నెల 11వ తేదీన జరగనుంది. ఈ విక్రయం ఆరు లాట్లలో జరుగుతోంది. ఒక్కొక్కటి నాలు లక్షల టన్నులతో ఐదు లాట్‌లు కాగా, ఆరవది ఐదు లక్షల టన్నులతో కలిగి ఉంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇ టెండర్‌కు బిడ్డర్ గత మూడేళ్లలో 1,000 కోట్ల రూపాయల వార్షిక టర్నోవర్ కలిగి ఉండాలి. బిడ్డర్ యొక్క నికర విలువ 100 కోట్ల రూపాయల కంటే తక్కువ ఉండకూడదు. బిడ్‌ల మూల్యాంకనం, ఖరారు చేయడం బిడ్డర్లు కోట్ చేసిన అత్యధిక ధరపై ఆధారపడి ఉంటుంది. ప్రి బిడ్డింగ్ ఇఎండి (ఎర్నెస్ట్ మనీ డిపాజిట్) ఐదు లాట్లలో నాలుగు లక్షల టన్నులకు 23.40 కోట్ల రూపాయలు, ఐదు లక్షల టన్నులతో ఆరవ లాట్‌కు 29.25 కోట్ల రూపాయలుగా నిర్ణయించబడింది. బిడ్డర్ల సందేహాలను నివృత్తి చేసేందుకు ప్రభుత్వం ఈ నెల 28న ప్రీ బిడ్ సమావేశాన్ని నిర్వ హిస్తోంది. అయితే రాష్ట్రంలోని రైస్ మిల్లర్లు ఇ-వేలం కోసం నిర్దేశించిన అర్హత ప్రమాణాల నుండి దూరంగా ఉంచడంతో వారు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

# నాబార్డు రుణాల టాప్ టెన్‌లో తెలుగు రాష్ట్రాలు

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త :** జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డు) రుణాలు తీసుకున్న రాష్ట్రాల్లో టాప్ టెన్‌లో తెలుగు రాష్ట్రాలు ఉన్నాయి. దేశవ్యాప్తంగా రాష్ట్రాల్లో ఏ మేరకు రైతులకు బ్యాంకుల్లో అప్పులు ఉన్నాయో అనే వివరాలను నాబార్డు గణాంకాలు పరిశీలిస్తే వెల్లడవుతోంది. ఇందులో ఆంధ్రప్రదేశ్‌ది రెండో స్థానం కాగా, తెలంగాణ 7వ స్థానంలో ఉంది. అలాగే కర్నాటక, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాలు టాప్ టెన్ రాష్ట్రాల్లో ఉన్నాయి.
దేశంలో అతి పెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో 1,51,39,571 ఖాతాల ద్వారా అక్కడి రైతులు 1,71,510.92 కోట్ల రూపాయల చొప్పున రుణాలు తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అయితే 41.72 శాతం మేర అప్పుల భారం ఉందని పేర్కొంది. కాగా తెలంగాణ రాష్ట్రంలో మొత్తంగా రైతులపై తీసుకున్న అప్పులు జూన్ నెల చివరి నాటికి 1,12,492 కోట్ల రూపాయలుగా ఉన్నట్లు వెల్లడించింది.

మొత్తం 73,68,528 ఖాతాల ద్వారా ఈ రుణాలను తీసుకుని ఇంకా చెల్లించకుండా ఔట్ స్టాండింగ్ రూపంలో ఉన్నట్లు తెలిపింది. మొత్తం అప్పుల్లో 87,759.46 కోట్ల రూపాయలు జాతీయ బ్యాంకులోలన ఉంటే, 18,783.01 కోట్ల రూపాయలు ప్రాంతీయ బ్యాంకుల్లో, మిగిలిన 7,949.85 కోట్ల రూపాయలు సహకార బ్యాంకుల్లో ఉన్నట్లు వివరించింది.

# రేపటితో ఎంసెట్ స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్ పూర్తి

> స్పెషల్ ఫేజ్‌లో సీట్లు పొందిన వారు రేపటిలోపు కాలేజీల్లో చేరాలి
>
> ఎంసెట్ అన్ని ఫేజ్‌ల్లో కలిపి 80.97 శాతం సీట్ల కేటాయింపు
>
> ఇంకా 19,154 సీట్లు ఖాళీ

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎంసెట్-2023 కౌన్సెలింగ్ ప్రక్రియ రేపటి(మంగళవారం)తో ముగియనుంది. ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో ఇంజనీరింగ్ కోర్సుల్లో 2023-24 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరంలో చేరడం కోసం నిర్వహించిన ఎంసెట్ కౌన్సెలింగ్ స్పెషల్ ఫేజ్ సీట్ల కేటాయింపు కూడా పూర్తయిన విషయం తెలిసిందే. చివరగా నిర్వహించిన స్పెషల్ ఫేజ్‌లో సీటు పొందిన విద్యార్థులు రేపటి(29లోగా) కాలేజీల్లో చేరడానికి వరకు అవకాశం కల్పించారు. స్పెషల్ ఫేజ్ సీట్ల కేటాయింపు పూర్తయిన తరువాత రాష్ట్రంలో కన్వీనర్ కోటా సీట్లలో 19,154 సీట్లు ఖాళీగా ఉన్నాయి. స్పెషల్ ఫేజ్‌లో 19,320 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చినప్పటికీ వారిలో 1288 మందికి సీటు రాలేదు.

రాష్ట్రంలో ఎంసెట్ కౌన్సెలింగ్‌లో భాగంగా 83,369 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. రాష్ట్రంలో 88,556 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉన్నాయి. ఇప్పటి వరకు 69,402 సీట్లను కేటాయించారు. మరో 19,154 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఇంజనీరింగ్‌లో 178 కాలేజీల్లో 85,671 కన్వీనర్ సీట్లు ఉండగా వాటిలో 69,375 సీట్లను కేటాయించారు. మొత్తంగా 80.97 శాతం సీట్ల కేటాయింపు పూర్తి చేశారు. బీ ఫార్మసీలో 72 కాలేజీల్లో 2473 సీట్లు ఉండగా.. 18 సీట్లు భర్తీ అయ్యాయి.. 2455 సీట్లు ఖాళీగా ఉన్నాయి ఇందులో కేవలం 0.72 శాతం సీట్లు మాత్రమే కేటాయింపు జరిగింది. ఇక ఫార్మా డీలో 38 కాలేజీల్లో 412 సీట్లు అందుబాటులో ఉండగా.. 9 సీట్లను కేటాయించారు. ఫార్మా డీలో 403 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఇందులో కేవలం 2.18 సీట్లు మాత్రమే కేటాయింపు పూర్తయింది. మొత్తంగా 88,556 సీట్లకు గాను 69,402 సీట్ల కేటాయింపు పూర్తికాగా.. మరో 19,154 సీట్లు ఖాళీగా ఉన్నాయి. 78.37 శాతం సీట్ల కేటాయింపు పూర్తయింది. స్పెషల్ ఫేజ్‌లో 1966 మందికి కొత్త సీట్ల కేటాయింపు చేయగా.. 10,535 మంది తమ ఆప్షన్లను మార్చుకున్న వారికి సీట్ల కేటాయింపు చేశారు. 5 యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలు.. 19 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 100 శాతం సీట్ల కేటాయింపు జరిగింది. ఒక కాలేజీలో ఒక్క సీటున కూడా కేటాయింపు జరగలేదు. సీట్లు పొందిన విద్యార్థులు 25 నుంచి 29 వరకు కాలేజీల్లో చేరాలని ఎంసెట్ కౌన్సెలింగ్ అధికారులు సూచించారు. ఈ నేపథ్యంలో రేపటితో కాలేజీల్లో చేరాల్సిన గడువు ముగియనుంది.

# రూ.110 కోట్లతో చేప పిల్లల పంపిణీ

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** తెలంగాణ వ్యాప్తంగా ఈ ఏడాది 110 కోట్ల రూపాయలతో చేప పిల్లలను పంపిణీ చేయాలని మత్స్య శాఖ అధికారులు నిర్ణయించారు. రాష్ట్రంలోని 26 వేల చెరువులు, కుంటల్లో చేప పిల్లలు, రొయ్య పిల్లలను వదలిపెట్టేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల్లో జరుగుతోందని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం గత కొన్నేళ్లుగా చేపట్టిన ఈ చేప పిల్లల పంపిణీ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో మత్స్య సంపద భారీగా పెరిగిందని తెలిపారు.

# రెవెన్యూ గ్రామం యూనిట్‌గా వ్యవసాయ గణన

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** సాగు కమతాల స్వరూప స్వభావాన్ని తేల్చేందుకు కేంద్రం చేపట్టిన వ్యవసాయ గణన తెలంగాణలో కొనసాగుతోంది. భూ కమతాల వారీగా రెవెన్యూ గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని సర్వే నిర్వహిస్తున్నారు. రాస్టంలో తొలిసారిగా కాగిత రహితంగా స్మార్ట్ ఫోన్లు, ట్యాబ్‌లు వినియోగించి ప్రత్యేక యాప్ ద్వారా ఇజిటల్ విధానంలో వ్యవసాయ అధికారులు సర్వే చేస్తున్నారు. కాగా దేశంలో వ్యవసాయ స్థితిగతులను తెలుసుకోవడంతో పాటు, సామాజిక ఆర్థిక విధాన రూపకల్పన, అభివృద్ధి ప్రణాళికకు కేంద్రం ఐదు సంవత్సరాలకు ఒక సారి వ్యవసాయ గణన నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా తెలంగాణలో వానాకాలం, యాసంగి సీజన్లలో రైతుల వారీగా ఏ పంటలు సాగు చేస్తున్నారో తెలుసుకునేందుకు రాష్ట్రంలో ఏటా వ్యవసాయ శాఖ సర్వే చేస్తోంది. కేంద్రం మార్గదర్శకాల ప్రకారం మూడ విడతల్లో వ్యవసాయ గణన చేపట్టారు.

# మాదిగలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి కాలం చెల్లింది

## మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తల్లమల్ల హసేన్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 27, ప్రభాతవార్త:** మాదిగలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి కాలం చెల్లిందని మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు తల్లమల్ల హసేన్ అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ వ్యతిరేకమని సుప్రీంకోర్టు 2004 నవంబరు 5న కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు తీర్పు ఇవ్వడం జరిగిందని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా పదేపదే కాలం చెల్లిన ఎస్సీ వర్గీకరణ అంశాన్ని మాట్లాడుతూ వర్గీకరణ చేస్తామని మాదిగలకు వాగ్దానం చేస్తూ ఈ వర్గాలను మోసంది కాంగ్రెస్ పార్టీ అని, ఆ పార్టీకి తెలంగాణ రాష్ట్రంలో కాలం చెల్లిందని అన్నారు. దళితులను, గిరిజనులను విడదీసి రాజ్యాధికారంలో తాము ఎల్లకాలం అధికారంలో ఉండాలని కుటిల నీతితో తమ పబ్బం గడిపేందుకు చేస్తున్న వాగ్దానమే వర్గీకరణ అంశం అని, 10 సంవత్సరాలు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కానీ, 10 సంవత్సరాలు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎందుకు ఎస్సీ వర్గీకరణ చేయలేకపోయిందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న బిజెపి పార్టీ పార్లమెంట్‌లో పూర్తి మెజారిటీలో ఉన్నదని, వారు కోరుకున్న విధంగా ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్‌లు ఇచ్చారని, కానీ ఎస్సీ వర్గీకరణ ఎందుకు చేయలేదన్నారు. దళితుల అభివృద్ధి సంక్షేమం సాధికారత కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితబంధు పథకం ప్రవేశపెడితే, ఆ పథకాన్ని అమలు చేస్తుంటే అనేకమైన అడ్డంకులు సృష్టిస్తూ ఆటంకాలు చేస్తున్నారని, దళిత, గిరిజనుల వర్గాలను అభివృద్ధి చేయుటకు అన్ని రాజకీయ పార్టీలు కృషి చేయాలని, వీరిని విడగొట్టడానికి ప్రయత్నం చేయరాదని, అన్ని రాజకీయ పార్టీలను కోరారు. ఎస్సీ వర్గీకరణ విషయం గురించి ఏ పార్టీవారు మాట్లాడిన, ఆ పార్టీకి వ్యతిరేకంగా దళితుల, గిరిజనులు పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.

# స్థానికత కోల్పోయిన ఉద్యోగులను మళ్లీ సొంత జిల్లాలకు కేటాయించాలి

- తెలంగాణ జనసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఆగస్టు 27, ప్రభాతవార్త:** జీవో నెంబర్ 317 ద్వారా స్థానికత కోల్పోయిన ఉద్యోగులను తిరిగి వారి సొంత జిల్లాలకు కేటాయించాలని తెలంగాణ జనసమితి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం డిమాండ్ చేశారు. ఆదివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో జీవో 317 బాధిత ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ ఆధ్వర్యంలో స్థానికత మా జన్మహక్కు అనే నినాదంతో మనోవేదన మహాసభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరై కోదండరాం మాట్లాడుతూ ప్రభుత్వం జీవో 317ను తీసుకువచ్చి ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయులను విస్మరించి, రాబోయే రోజుల్లో ఖాళీగా ఉన్న ఆ పోస్టులను నిరుద్యోగులతో భర్తీ చేసి, ఎన్నికలలో లబ్ధిపొందాలని చూస్తోందని ఆరోపించారు. జీవో 317 బాధిత ఉద్యోగులంతా స్పౌజ్, నాన్ స్పౌజ్ అనే తేడాలు లేకుండా ఐక్యంగా ఉండి, తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని, ఉపాధ్యాయులు తలచుకుంటే పాలకుల తలరాతలు మారుస్తారని హెచ్చరించారు. నేడు ఉపాధ్యాయులు కూడా ప్రలోభాలకు లోనయి, తమ ఓటు హక్కును దుర్వినియోగం చేసుకుంటున్నారని, ఇప్పుడైనా ఉపాధ్యాయులు గన్‌పార్క్ వద్దకు వెళ్లి తమ హక్కుల సాధనకై అలుపెరుగని పోరాటం చేస్తానని ప్రతిన పూనాలని అన్నారు. జేఏసీ అధ్యక్ష కార్యదర్శులు విజయ్‌కుమార్, దత్తాత్రి, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేశ్వర్‌లు మాట్లాడుతూ దాదాపు 20 నెలలుగా పదివేల మంది ఉపాధ్యాయులు స్థానికత కోల్పోయి, మానసిక క్షోభకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు దాదాపు 30 మంది ఉపాధ్యాయులు తమ ప్రాణాలు సైతం కోల్పోయారని, అయినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించటం విచారకరమని అన్నారు.

ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, మా న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని, లేనిపక్షం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీపీఎస్‌ఏ అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, దూదరాజ నర్సిబాబు, పాలిటెక్నిక్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు సందీప్, మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకుడు వినీత్ శ్రీనివాస్, వేలాది మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




మనోవేదన సభలో ప్రసంగిస్తున్న టిజెఎస్ చీఫ్ ప్రొఫెసర్ కోదండరాం

కర్ణాటకలో కనీసం రేషన్ ఇవ్వలేని కాంగ్రెస్..

# తెలంగాణకొచ్చి డిక్లరేషన్ ఇస్తే నమ్మేదెవరు?

## చేవెళ్లలో కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ సభపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సెటైర్లు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 27:** చేవెళ్లలో కాంగ్రెస్ నిర్వహించిన ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ సభపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సెటైర్లు వేశారు. అమెరికా పర్యటనలో ఉన్న ఆయన ఆదివారం రాత్రి ట్వీట్ చేశారు.' అది డిక్లరేషన్ సభ కాదు. అధికారం రానే రాదనే కాంగ్రెస్ ఫ్రస్టేషన్ సభ, కర్ణాటకలో కనీసం రేషన్ ఇవ్వలేని కాంగ్రెస్... తెలంగాణకొచ్చి డిక్లరేషన్ ఇస్తే నమ్మేదెవరు? గాడ్సేనే గెలుస్తాడన్న గ్యారెంటీ లేదు. మీ 12 గ్యారెంటీలకు విలువ ఎక్కడిది? చైతన్యానికి ప్రతీకైన తెలంగాణ ప్రజలకు తెలుసు. ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ పేరిట విజన్ లేని కాంగ్రెస్ ఇచ్చిన డజను హామీలు గాల్లో దీపాలే' అని వ్యాఖ్యానించారు.

స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల తర్వాత కూడా ఎస్సీలు,ఎస్టీలు వెనుకబడి ఉన్నారంటే దానికి కారణం... ప్రధాన దోషి కాంగ్రెస్ పార్టీ, దళిత,గిరిజన బిడ్డలకు కాంగ్రెస్ చేసిన దశాబ్దాల పాపమే. ఆ పార్టీని మరో వందేళ్లయినా శాపంలా వెంటాడుతూనే ఉంటుంది. కర్ణాటకలో నమ్మి ఓటేసిన ప్రజలను నట్టేట ముంచిని కాంగ్రెస్ పార్టీకి పాలించే అర్హత లేదని తెలిపారు. ప్రజల్లో క్రెడిబిలిటీ లేదు. తెలంగాణ రాష్ట్రం అంటేనే దేశానికే ఓ పిరిపాలనా పాఠం. ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చని పార్టీ మీది. ఇవ్వని హామీలెన్నో అమలు చేసిన ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీది. తెలంగాణలో బిజెపికి చరిత్ర లేదని, కాంగ్రెస్‌కు భవిష్యత్తు లేదన్నారు. చరిత్ర,భవిష్యత్తు ఉన్న ఏకైక పార్టీ బిఆర్ఎస్ మాత్రమే' అని ట్వీట్ చేశారు.

# అమిత్‌షా దిశానిర్దేశం..

# ఎన్నికలపై బిజెపి మాస్టర్ ప్లాన్

## కోర్ కమిటీ మీటింగ్‌లో పూర్తి క్లారిటీ ఇచ్చిన అమిత్‌షా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 27:** ఖమ్మం నుంచి ఎన్నికల శంఖారావం పూరించిన బిజెపి అగ్రనేత,కేంద్ర హోం మంత్రి అమిత్‌షా... అసెంబ్లీ ఎన్నికల కార్యాచరణపై తెలంగాణ నేతలకు దిశానిర్దేశం చేశారు. ఖమ్మంలో' రైతు గోస-బిజెపి భరోసా' బహిరంగ సభ అనంతరం బిజెపి రాష్ట్ర స్థాయి కోర్ కమిటీ మీటింగ్‌లో ఆయన పాల్గొన్నారు.

తెలంగాణలో సబ్బండ వర్గాలను ఆకట్టుకునేలా బిజెపి మాస్టర్ ప్లాన్ వేసినట్లు సమాచారం. బిజెపి కేంద్రీకరించి పనిచేస్తున్న ఎమ్మెల్యే,ఎంపీలు స్థానాలు ఎన్ని.. ఏ జిల్లాలో గెలుస్తాం... ఏ నియోజకవర్గంలో రెండో స్థానంలో ఉంటాం. అంటూ అమిత్‌షా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గెలుపు కోసం అధిష్ఠానం నుంచి కావాల్సిన సహకారంపై ఫుల్ క్లారిటీ ఇచ్చిన అమిత్‌షా... తెలంగాణలో బిజెపి ప్రభుత్వమే దిశగా పనిచేయాలని నేతలకు అమిత్‌షా సూచించారు.

బిఆర్ఎస్,కాంగ్రెస్ అసంతృప్త నేతలను బిజెపిలోకి ఆహ్వానించడం, మజ్లీస్, బిఆర్ఎస్‌తో పాటు కాంగ్రెస్ రాజకీయ ఎత్తుగడలు,బిఆర్ఎస్ అవినీతి, అక్రమాలపై దృష్టి పెట్టాలని అమిత్‌షా సూచించారు. నేతల మధ్య అధిపత్యపేరు.. గ్రూపులు ఉండొద్దన్న అమిత్‌షా... ఐక్యంగా పనిచేయాలని హితవు పలికారు.

# పాలమూరుపై కాంగ్రెస్ ఫోకస్..

## టిపిసిసి అధ్యక్షుడి సొంత జిల్లా కావడంతో పట్టుకోసం గురి..

## ఓటర్లకు దగ్గరయ్యేందుకు సభలు, సమావేశాలు

## 'చేయి' అందుకున్న పలువురు బిఆర్ఎస్ ముఖ్య నేతలు

## మారుతున్న రాజకీయ సమీకరణాలు..

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 27, ప్రభాతవార్త :** ఉమ్మడి పాలమూరు జిల్లాపై కాంగ్రెస్ ఫోకస్ చేసిందా..అంటే అవుననే అంటున్నాయి ప్రస్తుతం మారుతున్న రాజకీయ పరిణామాలు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సొంత జిల్లా కావడంతో ఆయన జిల్లాపై మరింత ఫోకస్ పెంచినట్లు తెలుస్తున్నది. టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రేవంత్ రెడ్డికి సీనియర్ల నుంచి కాస్త ఇబ్బందులు, సమన్వయ లోపం ఎదురైనా మొత్తానికి అందరినీ కలుపుకొని ముందుకు సాగుతున్నారు. ఇందులో బలోపేతానికి సర్వ శక్తులు ఒడ్డుతూ ముందుకు నడిపిస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు. భారీగా చేరికలకు ప్రణాళికలు చేస్తూనే పట్టు పెంచుకునేలా ప్రయత్నాలు మొదలుపెట్టారు.

### 14 సీట్ల గెలుపే లక్ష్యంగా..

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన రేవంత్‌రెడ్డి తన రాజకీయ జీవితం మిడ్జిల్ నుంచే ప్రారంభించిన విషయాన్ని ఇటీవల జడ్చర్లలో నిర్వహించిన సభలోనూ ప్రస్తావించారు. పాలమూరు బిడ్డగా కాంగ్రెస్ పార్టీని నడిపించే అవకాశాన్ని తనకు కట్టబెట్టిన సోనియాగాంధీ రుణం తీర్చుకునే సమయం వచ్చిందని ఉమ్మడి జిల్లాలో 14 సీట్లలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని పలు మార్లు చెబుతూ వచ్చారు. ఇప్పటికే జోడో యాత్ర, జడ్చర్లలో మల్లు భట్టి విక్రమార్క పాదయాత్ర సభ, మహబూబ్‌నగర్‌లో నిరుద్యోగ గర్జన, బిజినేపల్లిలో దళితుల ఆత్మగౌరవ సభలాంటి నిర్వహించినప్పుడు రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తాను కొడంగల్ నుంచి పోటీ చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించడంతో ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ నేతలకు మరింత బలం చేకూరినట్లు అయ్యింది. పాలమూరుపై ఫోకస్ పెంచిన పార్టీ అధ్యక్షుడు బీఆర్ఎస్ అసంతృప్తిదారులు కాంగ్రెస్‌లో చేరేందుకు డోర్లు ఓపెన్ చేసి పెట్టారు. కాంగ్రెస్ పార్టీలో చేరాలని బీఆర్ఎస్‌ను గద్దె దింపే దిశగా కలిసి అడుగులు వేద్దామంటూ ఉద్యమకారులకు, అసంతృప్తిదారులకు పిలుపునిస్తున్నారు.

### జోరుగా చేరికలు..

గత నెలలోనే మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి తనయుడు కూచకుళ్ల రాజేశ్వర్‌రెడ్డి, పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి అందరూ కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. గతంలో కాంగ్రెస్‌లో ఉన్న బీసీ నేత ఎన్‌పీ వెంకటేశం తాజా బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరేందుకు ఓకే చెప్పినట్లు సమాచారం. ఈమేరకు టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లురవి, చిన్నారెడ్డిలు ఎన్‌పీ వెంకటేశాన్ని శుక్రవారం రేవంత్‌రెడ్డి కలిపించనట్లు తెలిసింది. ఇదిలా ఉండగా టీడీపీ సీనియర్ నేత దివంగత దయాకర్‌రెడ్డి సతీమణి దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే కొత్తకోట సీతాదయాకర్‌రెడ్డిని కాంగ్రెస్‌లో చేర్చుకునేందుకు చర్చలు జరిపారు. దేవరకద్ర, మక్తల్ నియోజకవర్గాల్లో పట్టున్న నేతలుగా పేరుండడంతో వారి చేరికతో పార్టీ మరింత బలేపేతం అవుతుందని భావించారు. అయితే ఆమె మక్తల్ అసెంబ్లీ సీటు కోరగా పార్టీ సీటు ఓకే చేసేందుకు సుముఖంగా లేనట్లు తెలిసింది.

### పథకాలతో ప్రజల్లోకి..

కాంగ్రెస్ పార్టీ పథకాలను మరింత ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇటీవల కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో కొన్ని పథకాలు సైతం కీలకంగా దోహదపడ్డాయని మేధావులు చెబుతున్నారు. ముఖ్యంగా రూ.2లక్షలు ఏకకాలంలో రుణమాఫీ, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ.500 వంట గ్యాస్ సిలిండర్, 18 ఏండ్లు దాటిన యువతులకు ఎలక్ట్రిక్ స్కూటీ, అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదే 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామంటూ వంటి పథకాలతో ఓటర్లను ఆకర్షించేందుకు దోహదపడనున్నాయని రాజీకయ విశ్లేషకులు చెబుతున్నారు. అయితే ఉమ్మడి పాలమూరులో బలమైన శక్తిగా ఎదిగి, రెండు సార్లు అత్యధిక సీట్లు సాధించిన బీఆఎర్ఎస్‌ను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ బలం ఏమేరకు దోహదం చేస్తుందో వేచి చూడాల్సిందే.

# ఎండుతున్న పంటలు.. బీటలు వారుతున్న భూములు

- దెబ్బతిన్న 8.10 లక్షల ఎకరాలు!
- ఆగస్టులోనూ వర్షాభావం
- ఐదు జిల్లాల్లో దారుణ పరిస్థితులు
- వ్యవసాయ శాఖ నివేదిక వెల్లడి
- దిక్కుతోచని స్థితిలో అన్నదాతలు



**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** వర్షాభావ పరిస్థితుల నేపధ్యంలో తెలంగాణలో వివిధ పంటలు ఎండిపోతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో దాదాపు 8.10 లక్షల ఎకరాల్లోని వరి, పత్తి, సోయాబీన్, మొక్కజొన్న తదితర పంటలు ఎండిపోతున్నట్లు అంచనా. అయితే వ్యవసాయ శాఖ మాత్రం 5 లక్షల ఎకరాల్లోని పంటలు ఎండిపోతున్నట్లు నిర్ధారించింది. గత నెల చివరి రోజుల్లో దంచికొట్టిన వర్షాలు మళ్లీ ఇప్పుడు ముఖం చాటేశాయి. వర్షాలతో వరద ముందునకు గురైన సాగు భూములు నేడు నీరు లేక నోళ్లెళ్లబెడుతున్నాయి. వర్షాలు లేకపోగా మరోపక్క వేసవిని తలపిస్తున్న ఎండలతో పొలాలు నెర్రెలు తీస్తున్నాయి. ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మించి నమోదవుతున్నాయి. వివిధ జిల్లాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. ఫలితంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పంటల పరిస్థితి అయోమయంలో పడింది. కామారెడ్డి, నల్లగొండ, వరంగల్, ఖమ్మం, జగిత్యాల, మెదక్, నిర్మల్, కొత్తగూడెం తదితర జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో వానాకాలం పంటలు ఎండిపోతున్నాయి. మెట్ట పంటల పరిస్థితి మరింత దయనీయంగా తయారయ్యాయి. సాగు నీరు సకాలంలో అందకపోవడం, లోటు వర్షపాతం వల్ల పంటలను కాపాడుకోలేక రైతులు తల్లడిల్లుతున్నారు. ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని అప్పులు చేసి సాగు చేసిన పంటలు కళ్ల ముందే ఎండిపోతుంటే వర్షాలను నమ్ముకుని సాగు చేసిన రైతులు నిండా మునిగి దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. రాష్ట్రంలో వర్షా కాలం మొదలై మూడు నెలల్లో రైతులకు కన్నీళ్లే మిగిలాయి. జూన్ నెలలో లోటు వర్షపాతం నమోదై విత్తనాలు మొలకెత్త లేదు. జూలై నెలలో భారీ వర్షాలతో పంటలు దెబ్బతిన్నాయి. ఇప్పుడు అగస్టులో కూడా ఇదే పరిస్థితులు నెలకొన్నాయి. ఈ వానాకాలం సీజనులో అధికంగా వర్షాలు కురుస్తాయని ఆశలు పెట్టుకున్న రైతాంగానికి జూలైతో పాటు, అత్యధిక వర్షపాతం నమోదయ్యే అగస్టు నెల సైతం ఈ సారి వర్షాభావ పరిస్థితులు నెలకున్నాయి. దీనికితోడు ఎండాకాలాన్ని తలపించేలా ఉష్ణోగ్రతలు నమోదుకావడం, గాలిలో తేమ శాతం తగ్గిపోవడం వంటి కారణాలతో పచ్చగా అలరారుతుండే పైర్లు ఎండిపోతున్నాయి. మరోపక్క తెలంగాణలోని ఐదు జిల్లాల్లో పరిస్థితి దారుణంగా ఉందని వ్యవసాయ శాఖ నివేదిక వెల్లడిస్తోంది. రాష్ట్రంలోని ఖమ్మం, మహబూబ్‌నగర్, వరంగల్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లో 4.96 లక్షల ఎకరాల్లోని మొక్కజొన్న, సోయాబీన్, పత్తి, వరి, పెసర, కంది, జొన్న పంటలు ఎండిపోతున్నాయని తెలిపింది. దాదాపు 20 రోజులుగా వర్షాలు లేకపోవడంతోనే ఈ పరిస్థితి తలెత్తిందని తన నివేదికలో పేర్కొంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా వ్యవసాయ అధికారులు, కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలతో కూడిన సంయుక్త బృందాలను ఏర్పాటు చేసి వర్షాభావ పరిస్థితుల్లో దెబ్బతిన్న ప్రాంతాల్లో పర్యటించిన పంటలు పరిశీలించాలని సూచించింది. కాగా ప్రస్తుత అగస్టు నెలలో 171.4 మిల్లీ మీటర్ల వర్షపాతానికి గాను కేవలం 58 మిల్లీ మీటర్లు మాత్రమే నమోదైంది. ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో పంటల సాగు విస్తీర్ణం తగ్గుదల చోటు చేసుకుంది. తెలంగాణ వ్యాప్తంగా 1.07 కోట్ల ఎకరాల్లో సాధారణ పంటలు సాగు జరగాల్సి ఉండగా, ఇంతవరకూ 86.54 లక్షల ఎకరాల్లో వేశారు. ఇందులో ఆహార ధాన్యాలు 48.11 లక్షల ఎకరాలకు గాను 43.54 లక్షల ఎకరాల్లో సాగయ్యాయి. 10 నుండి 15 రోజులు మినహా మిగిలిన వానాకాలం సీజనులో వర్షాలు లేక పోవడం ముఖన కారణం కాగా, భూగర్భ జలాలు పెరగకపోవడం, జలాశయాల్లో గరిష్ట స్థాయిలో నీరు లేకపోవడం కారణంగా అధికారులు చెబుతున్నారు.

# ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపులో ఆయనే కీలకం

- చేయి ఎత్తుతారా.. కారెక్కుతారా?
- పొదెం కృష్ణ ప్రసాద్ పయనమెటు ?
- బలమైన ఆదివాసీ రాష్ట్ర నాయకుడు పొదెం
- ఆయన చేరికతో మారనున్న ములుగు రాజకీయాలు
- అభ్యర్థి గెలువులో ఆయనే కీలకంగా మారనున్న వైనం



**ములుగు, ఆగస్టు 27, ప్రభాతవార్త :** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ములుగు నియోజకవర్గంలో రోజు రోజుకు రాజకీయ పరిణామాలు అనూహ్యంగా మారుతున్నాయి. ములుగులో ప్రధాన పార్టీలైన బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు గెలుపు లక్ష్యంగా పోటా పోటీగా ముందుకు పోతున్నాయి. ప్రధానంగా ఈ రెండు పార్టీలు తమ అభ్యర్థి గెలుపును సవాలుగా తీసుకోనున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత ములుగు అసెంబ్లీ స్థానాన్ని ఎలాగైన కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో పావులు కదుపుతున్నారు. ఈ నేపథ్యంలోనే సోమవారం ములుగు డిఎల్ఆర్ ఫంక్షన్ హాలులో మంత్రులు దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్ రెడ్డిల ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నారు. ఎందరో ఆశావాహులు ములుగు టికెట్ కోసం తమ తమ రీతిలో వారి గాడ్ ఫాదర్‌ల ద్వారా ప్రయత్నం చేసి నిరాశకు గురయ్యారు. అందులో మంగపేట మండలం తొండ్యాల లక్ష్మీపురం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు పొదెం క్రిష్ణ ప్రసాద్ ఒకరు. ఈ నేపథ్యంలో పట్టువదలని విక్రమార్కుడిలా తన 20 నెలల ఉద్యోగ సర్వీసును త్యాగం చేసి రాజకీయ రంగప్రవేశం చేసేందుకు, ట్రైబల్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పొదెం కృష్ణ ప్రసాద్ స్వచ్ఛందంగా పదవీ విరమణ చేశారు. అటు ఉద్యోగ సంఘాల నేపథ్యం, ఉపాధ్యాయ వృత్తి, ఆదివాసీ సంఘాల ద్వారా ఆదివాసీల కోసం పోరాడిన అనుభవంతో పాటు అపారమైన రాజకీయ అనుభవం ఉం ది. కృష్ణ ప్రసాద్ ములు గు మాజీ ఎమ్మెల్యే, ప్ర స్తుత భద్రా చలం ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు స్వయాన అన్న కుమారుడు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బడే నాగజ్యోతిని బిఆర్ఎస్ పార్టీ అధిష్టాం ప్రకటించడం, కాంగ్రెస్ పార్టీ నుండి ములు గు ఎమ్మెల్యే అభ్యర్థిగా సీత క్క దాదా పుగా ఖరారు చేయడంతో ఈ సారి ములుగు ఎన్నికల ముఖచిత్రం నువ్వా నేనా అనే రీతిలో ఉంటుంది. ఇద్దరు ఆదివాసీ బిడ్డలు కావడంతో ఆదివాసీ ఓట్లు చీలిక జరిగి గెలుపు సాధించాలనే సంకల్పంలో బిఆర్ఎస్ పార్టీ ఉంది. అయితే ములుగు జిల్లాలో ఆదివాసీలు, ఆదివాసేతరులతో మంచి సంబంధాలు ఉన్న కృష్ణ ప్రసాద్ ఏ పార్టీలో చేరుతారనేది సందిగ్ధంగా మారడంతో ఆయన చేరికతో ఆ పార్టీ గెలుపు ఖాయంగా పలువురు రాజకీయ విశ్లేకులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో కృష్ణ ప్రసాద్ ఉద్యోగాన్ని వదలి రాజకీయ రంగప్రవేశం చేసేందుకు సిద్ధం కావడం చర్చనీయాంశంగా మారింది. ఆయనను ఇప్పటికే జిల్లాలలోని కొన్ని రాజకీయ పార్టీలు తమ పార్టీలోకి రావాలని ఒత్తిడి తెస్తున్నట్లుగా సమాచారం. 1986వ సంవత్సరంలో ఐటిడిఏ టీచర్‌గా విధుల్లో చేరిన ఆయన 1989లో ఏపీటిడబ్ల్యుటియు వరంగల్ జిల్లా కమిటీలో బాధ్యతలు చేపట్టి 1994లో దినసరి వేతనంపై పనిచేస్తున్న ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయించాడు. 1994లో తన బాబయ్ పొదెం వీరయ్య ఇండిపెండెంట్ అభ్యర్థిగా నిలబెట్టి ఆయన గెలుపుకోసం పనిచేశాడు. తుడుందెబ్బ ఏర్పాటు, ఆదివాసీ సంఘాల ఏర్పాటులో ఆయన క్రియాశీల పాత్రపోషించి ఆదివాసీ ఉద్యోగులు, ప్రజల హక్కుల కోసం పోరాడాడు. 2009 లో కేంద్రం డీలిమిటేషన్‌లో భాగంగా ములుగు నియోజకవర్గాన్ని జనరల్ చేయడంతో ఆదివాసీ ప్రజాప్రతినిధులను, ఆదివాసీ సంఘాలను, ప్రజలను సమీకరించి పోరాడి తిరిగి ఎస్టీ రిజర్వ్ చేయడంలో కృష్ణ ప్రసాద్ పాత్ర కీలకం.

# ఎన్నికల వేళ.. వరుస మీటింగ్‌లతో పోలీసు అధికారులు బిజీ

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ పోలీసు ఉన్నతాధికారులు మొదలుకొని అధికారులంతా వరుస సమావేశాలతో బిజీగా వున్నారు. ఎన్నికలకు నాలుగు నెలల గడువు వుండడం, ఈలోపే ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయని వార్తలు వినవస్తుండడంతో పోలీసు అధికారులు చతురంగ బలాలతో ఎన్నికల బందోబస్తుకు రెడీ అవుతున్నారు. ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో పోలీసు అధికారులు తమ తమ పరిధుల్లో వుండే పాత నేరగాళ్లు, రౌ డీషీటర్లు, గతంలో ఎన్నికల వేళ గొడవలకు పాల్పడ్డ రాజకీయ పార్టీల నేతలను బైండోవర్ చేసేందుకు సన్నాహాలు చేస్తూ ఇందుకోసం చిట్టాను రూపొందించసాగారు. ఎన్నికల సమయంలో శాంతి భద్రత లను పర్యవేక్షించడలో కీలకంగా వున్న సిసి కెమెరాల పనితీరును పోలీసులు ముందుగానే పర్యవేక్షించసాగారు. మరోవైపు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలపై పోలీసులు ముందుగానే దృష్టి సారించారు.

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు అన్ని పార్టీలు నగారా మోగించడంతో పోలీ సులు కూడా బందోబస్తుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. వాస్తవానికి రెండు నెలల ముందుగానే పోలీసులు ఎన్నికల నగరా మోగించారని చెప్పాలి. ఇందుకోసం ఉన్నతాధికారులు ఇప్పటికే రెండు దఫాలు అన్ని జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భేటీ అయి ఎన్నికల కోసం తీసుకో వాల్సి న జాగ్రత్తలపై సూచనలు చేశారు. ఈసారి ఎన్నికలకు అధికార బిఆర్ఎస్‌తో పాటు ప్రతిపక్ష కాంగ్రెస్, కేంద్రంలో అధికారంలో వున్న బిజెపిలు హోరా హోరీగా తలపడుతున్నందున చాలాచోట్ల హింస చెలరేగే అవకాశాలున్నాయని, మావోయిస్టులు కూడా ఈ ఎన్నికలపై ప్రభావం చూపే వీలుందని నిఘా వర్గాలు అంచనా వేయడంతో నక్సలైట్ల ప్రభావిత ప్రాంతాలపై ఇప్పటి నుంచే పోలీసులు పహారా పెంచారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరు వాత మూడవసారి శాసనసభకు ఎన్నికలు జరుగుతుండడం, ఈ ఎన్నికల్లో విజయం సాధించాలని మూడు ప్రధాన పార్టీలు సర్వశక్తులు ధారపోస్తుండడం తెలిసిందే. ఇందుకోసం ఇప్పటికే అధికార బిఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్, బిజెపిలు సభలు, సమావేశాలను నిర్వహించడం మొదలు పెట్టడం విదితమే. ఈ విషయంలో బిఆర్ఎస్ ఒక అడుగు ముందుకేసి శాసనసభకు పోటీచేసే అభ్యర్థుల జాబితాను కూడా ప్రకటించడంతో ఆపార్టీ కోలాహలం మొదలైంది. మరికొన్ని రోజుల్లో కాంగ్రెస్, బిజెపిలు కూడా తమ అభ్యర్థులను ప్రకటించనున్నాయి. దీని తరువాత రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల వేడి ఒక్కసారిగా పెరిగిపోనుంది. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పార్టీల అభ్యర్థుల ప్రచారహోరు పెరగనుంది. కాగా ప్రచారం కోసం అభ్యర్థులంతా పోలీసుల అనుమతి తీసుకోవాల్సి వుండడంతో ఇందుకోసం అధికారులు నియమావళిని రూపొందించారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొనే అభ్యర్థులు కచ్చితంగా నియమావళిని పాటించేలా ఆయా ప్రాంతాల పోలీసులు ఆదేశాలు జారీచేయనున్నారు. ఈ నియమావళిని ఖాతరు చేయని వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు వాహనాలను జప్తు చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. ఎన్నికల వేళ అందరు అభ్యర్థులు కచ్చితంగా నియమావళిని పాటించాల్సిందేనని, ఎవరైనా వీటిని ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవాలని కూడా వారు ఆదేశించారు. ఇక ఇదంతా ఒక ఎత్తయితే ఎన్నికలవేళ పాత నేరగాళ్లతో పాటు ఎన్నికల సమయంలో గొడవలకు పాల్పడే వారిపై, రౌడీషీటర్లపై పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఇందులో పాత నేరగాళ్లు, రౌడీలకు సంబంధించి న చిట్టాను ఇప్పటికే రూపొందించారు. ఇందులో కొందరికి ఆయా ప్రాంతాలలో ఇప్పటికే కౌన్సిలింగ్ మొదలుపెట్టారు. వరుసగా నేరాలు చేస్తున్న వారిని, శాంతి భద్రత లకు విఘాతం కలిగిస్తున్న రౌడీలను బైండోవర్ చేసేందుకు రెడీ అవుతున్నారు. బైండోవర్ అయిన నేరగాళ్లు, రౌడీలు తోకజాడిస్తే జైలుకు తరలించాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. ఇక గత ఎన్నికల్లో అంతకు ముందు ఎన్నికల సమయంలో గొడవలు, హింసకు పాల్పడిన రాజకీయ నాయకులు, కార్యకర్తల వివరాలను పోలీసులు సేకరి ంచసాగారు. ఇటువంటి నేరాలకు పాల్పడే వ్యక్తులపై ముందుగానే నిఘా వుంచాలని, వీరిని కూడా బైండోవర్ చేయాలని ఉన్నతాధికారులు ఆదేశిం చారు. ఏ పార్టీ కా ర్యకర్తలయినా ఉపేక్షిం చరాదని ఆదేశించారు. వీరి జాబితా కూడా ఆయా ప్రాంతాల పోలీసులు రెడీ చేయసాగారు.

> పాత నేరగాళ్లు, రౌడీషీటర్లు, ఎన్నికల సమయంలో గొడవలు సృష్టించిన వారి బైండోవర్
>
> సిసి కెమెరాల పనితీరుపై పర్యవేక్షణ
>
> మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలపై దృష్టి

సిసి కెమెరాల పనితీరుపై పర్యవేక్షణ

మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలపై నజర్

ఇదిలా వుండగా ఎన్నికల వేళ పోలీసులకు ఉపయోగకరంగా వుండే సిసి కెమెరాల విషయంలో ముందస్తు జాగ్రత్తలు చేబట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం పది లక్షల వరకు సిసి కెమెరాలు వుండగా ఇందులో సింహభాగం జంట నగరాలు, శివార్లలోనే వున్నాయి. మిగతావి రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో వున్నాయి. ఎన్నికలు సమీ పిస్తుండడంతో రాష్ట్ర వ్యాప్తంగా వున్న అన్ని సిసి కెమెరాలు సవ్యంగా వున్నాయా...? లేదా...? అనే దానిపై ఆయా ప్రాంతాల పోలీసులు దృష్టిసారించసాగారు. ప్ర స్తుతం వున్న సిసి కెమెరాలలో 20 శాతం వరకు సవ్యంగా పనిచేయడం లేదనే ఫిర్యాదులు వున్నాయి. చాలాచోట్ల పాడైన కెమెరాలను వెంటనే మరమ్మత్తులు చేసేందుకు తగిన మెకానిల్‌లు అందుబాలో లేక పోవడం వెలితిగా మారింది. ఈ సమస్యను వెంటనే అధిగమించేందుకు మెకానిక్‌లను సమకూర్చుకునే పనిలో ఆయా ప్రాంతాల పోలీసులు నిమగ్న మయ్యారు. ఇక మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. గత ఎన్నికల సమయంలో పలుచోట్ల మావోయిస్టులు ఎ న్నికల వేళ హింసకు పాల్పడేందుకు పన్నిర కుట్రలను పోలీసులు వమ్ముచేశారు. ఈసారి కూడా మావోల నుంచి ఎటువంటి ఆటంకం లేకుండా చూసేందుకు పోలీసులు ముందుగానే చర్యలు తీసుకోసాగారు.

# అసమ్మతి స్వరం

≫ చెందిన వ్యక్తికి అవకాశం కల్పించాలన్నారు. అభ్యర్థిని మార్చకపోతే తామే బిసి సామాజిక వర్గానికి చెందిన నాయకుడిని మంచిర్యాల నియోజకవర్గంలో గెలిపించుకుంటామని బీఆర్ఎస్ అధిష్టానాన్ని హెచ్చరించారు. మంచిర్యాల నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయగలిగే నాయకుడిని గెలిపించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలు అరవింద రెడ్డికి తమ మద్దతు తెలిపారు. ఏది ఏమైనప్పటికి మంచిర్యాల బీఆర్ఎస్ అభ్యర్థిని మార్చి, బిసి సామాజికవర్గానికి చెందిన నాయకుడికి టికెట్ కేటాయించాలనే వాదన పెద్ద ఎత్తున వినిపిస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో అరవింద రెడ్డి మద్దతుతోనే నడిపెల్లి దివాకర్ రావు మూడవ సారి ఎమ్మెల్యే గెలుపొందారని, మంచిర్యాల అభ్యర్థి మార్పు అంశంపై కేసీఆర్ ఏ నిర్ణయం తీసుకుంటారో అని పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు.

# 2 రోజుల్లో నర్సాపూర్, జనగాం అభ్యర్థుల ఖరారు

≫ మదన్‌రెడ్డి కూడా భావిస్తున్నారు. కానీ ఈ రెండు స్థానాలకు సంబంధించి అభ్యర్థులను రెండు,మూడు రోజుల్లో సిఎం కెసిఆర్ ప్రకటించే అవకాశం ఉంది. అభ్యర్థుల ఖరారు ఆలస్యం కావద్దని భావిస్తున్న సిఎం అక్కడ ఉన్న సిట్టింగ్‌లకు మరోసారి సర్దిచెప్పేందుకు యత్నిస్తున్నారు. వారికి ఎమ్మెల్సీ లేదా వేరే నామినేటెడ్ పదవులు ఇస్తానని చెబుతున్నారు. ఈ మేరకు జనగాంలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి,నర్సా పూర్‌లో సునీత లక్ష్మారెడ్డి పేర్లను ఖరారు చేసే విషయాన్ని సిఎం కెసిఆర్ పరిశీలిస్తున్నారని సమాచారం. రెండు రోజుల్లో వారి పేర్లను ఖరారు చేసే అవకాశం ఉంది. హైదరాబాద్ పరిదిలోని గోషామహల్‌లో బిఆర్ఎస్ అభ్యర్థిత్వంపై కూడా కసరత్తు జరుగుతోంది. సీట్లు కోల్పోయిన సిట్టింగ్‌లు ఉప్పల్- సుభాష్‌రెడ్డి,రాజయ్య-స్టేషన్‌ఘన్‌పూర్,వైరా-రాములు నాయక్, ఖానాపూర్-రేఖానాయక్, వేములవాడ-చెన్నమనేని రమేశ్, కామారెడ్డి-గంప గోవర్ధన్,బోథ్-బాపురావు రాథోడ్, కోరుట్ల-విద్యాసాగర్‌రావు(ఆయన కుమారుడు సంజయ్‌కు ఇచ్చారు), ఆసిఫాబాద్-ఆత్రం సక్కు, ఈ జాబితాలో ఒక రేఖా నాయక్ మాత్రమే తిరుగుబాటును ప్రదర్శిస్తున్నారు.

# నితిన్ 'తమ్ముడు' ప్రారంభం

ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ మరో క్రేజీ కాంబినేషన్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో తమ్ముడు సినిమా గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది.. ఈసినిమా ముహూర్తపు సన్నివేశానికిప్రముఖ ఫైనాన్షియర్ ప్రసాద్ క్లాప్ ఇవ్వగా






, దర్శకుడు అనిల్ రావిపూడి కెమెరా స్విచ్చాన్ చేశారు. దర్శకుడు వంశీ పైడిపల్లి తొలి షాట్‌కు డైరెక్షన్ చేశారు. దిల్‌రాజు నిర్మాణంలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్‌లో నిర్మితమవుతున్న 56వ చిత్రమిది. ఈచిత్రానికి దంగల్, కహానీ, తారే జమీన్ పర్ వంటి సక్సెస్‌ఫుల్ చిత్రాలకు పనిచేసిన సత్యజిత్ పాండే సినిమాటోగ్రాఫర్‌గా పనిచేయనున్నారు. సెప్టెంబర్ 1 నుంచి ఈసినిమా రెగ్యులర్ షూటింగ్ జరగనుంది. ఈసినిమా నుంచి మరిన్ని వివరాలు వెల్లడించనున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సంస్థతో హీరో నితిన్, దర్శకుడు శ్రీరామ్ వేణుకు మంచి అనుబంధం ఉంది.. హీరో నితిన్ దిల్, శ్రీనివాస కళ్యాణం వంటి సినిమాలు చేయగా, దర్శకుడు శ్రీరామ్ వేణు నాని హీరోగా, ఎంసిఎ, పవన్ కళ్యాణ్ హీరోగా వకీల్‌సాబ్ వంటి సూపర్‌హిట్ చిత్రాలను రూపొందించారు. ఇపుడు ఈముగ్గురి కాంబినేషన్‌లో తమ్ముడు సినిమా లాంచ్ అవటం సినీప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది.

# 50 గ్లోరియస్ ఇయర్స్

## సెలబ్రేషన్స్‌లో భాగంగా 30న 'భైరవద్వీపం' రీరిలీజ్

1974లో అద్భుతమైన అరంగేట్రం చేసిన నటసింహ నందమూరి బాలకృష్ణ సినీ పరిశ్రమలో 50 గ్లోరియస్ ఇయర్స్ పూర్తిచేసుకున్నారు. ఈ అద్భుతమైన ప్రయాణాన్ని సెలబ్రేట్ చేసుకోవటానికి నటసింహ ఆల్‌టైమ్ క్లాసిక్ హిట్ భైరవద్వీపం .. ఈతరం ప్రేక్షకులను అద్భుత ప్రపంచంలోకి తీసుకెళ్లటానికి సిద్ధంగాఉంది.. 'నటసింహ' నందమూరి బాలకృష్ణ ప్రధానపాత్రలో ప్రముఖ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు రూపొందించిన బ్లాక్‌బస్టర్ మూవీ భైరవ ద్వీపం. ఈచిత్రంలో 1993లో విడుదలైంది.. కాగా ఇటీవల ప్రకటించిన విధంగా ఈచిత్రం 4కె ఫార్మాట్‌లో ఈ ఏడాది ఆగస్టు 5న రీరిలీజ్ కావాల్సి ఉంది..





అయితే అనుకోని కారణాల వల్ల వాయిదా పడింది.. ఇపుడు కొత్త రీరిలీజ్ డేట్‌ను ఫిక్స్‌చేసుకున్నట్టు తెలిసింది.. ఈఏడాది ఆగస్టు 30న రీరిలీజ్ కాబోతోంది.. క్లాప్స్ ఇన్ఫోటైన్‌మెంట్ నుంచి చంద్రశేఖర్ కుమారస్వామి, పి.దేవ్ వర్మ అ టైమ్‌లెస్ క్లాసిక్‌ను బెస్ట్ 4కె క్వాలిటీతో రీరిలీజ్ ప్రయత్నానికి నాయకత్వం వహి స్తున్నారు. టాలీవుడ్ సక్సెస్‌ఫుల్ డైరెక్టర్స్ అనిల్ రావిపూడి, బాబీ, గోపీచంద్ మలినేని ఆదివారం సాయంత్రం 4 గంటలకు ఆదిత్య మ్యూజిక్‌లో రీరిలీజ్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ తరం ప్రేక్షకులకు థియేటర్లలో అద్భుతమైన సినిమాటిక్ అను భూతిని పంచబోతోందని ట్రైలర్ భరోసా ఇచ్చింది.. రావి కొండలరావు రాసిన మ్యూజికల్ స్టోరీకి దిగ్గజ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు స్వయంగా అద్భుతమైన స్క్రీన్‌ప్లే అందించారు. ఈ ఫాంటసీ అడ్వెంచర్ మూవీలో రోజా ప్రధాన కథానాయిక పాత్రలో నటించింది. సీనియర్ నటులు దివంగత కైకాల సత్య నారాయణ,విజయకుమార్,రంభ,విజయ రంగరాజు, శుభలేఖ సుధాకర్, గిరిబాబు, బాబూమోహన్ నటించారు. మాదవపెద్ది సురేష్ సంగీతం అందించారు. చందమామ విజయ కంబైన్స్ బ్యానర్‌పై బి.వెంకటరామిరెడ్డి నిర్మించారు.

# 'స్కంద' కనులవిందుగా ఉంటుంది

మాస్ మేకర్ బోయపాటిశ్రీను అఖండ బ్లాక్ బస్టర్ విజయం తర్వాత రామ్ పోతినేనితో మాస్ యాక్షన్ పాన్ ఇండియా ఎంటర్‌టైనర్ స్కంద మూవీని రూపొందిస్తున్నారు. మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్ శ్రీలీల ఈచిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ పతాకంపై అత్యున్నత సాంకేతిక ప్రమాణాలు, నిర్మాణ విలువలతో భారీ బడ్జెట్‌తో శ్రీనివాస చిట్టూరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే సినిమాకు సంబంధించిన

## ప్రీరిలీజ్ ఈవెంట్‌లో 'నటసింహ' నందమూరి బాలకృష్ణ

ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. టైటిల్ గ్లింప్స్‌కు టెర్రిఫిక్ స్పందన వచ్చింది.. థమన్‌స్కోర్ చేసిన మొదటి రెండు పాటలు మ్యూజిక్ చార్ట్‌ల్లో టాప్‌లో ఉన్నాయి. స్కంద తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో సెప్టెంబర్ 15న ప్రపంచ వ్యాప్తంగా విడుదల అవుతున్న నేపథ్యంలో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. నటసింహ నందమూరి బాలకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈవెంట్‌ను ఆయన ట్రైలర్ విడుదల చేశారు. బాలకృష్ణ మాట్లాడుతూ, స్కంద అనే టైటిల్‌కు శివరస్సు వచ్చి నమస్కరిస్తూ నా భక్తి పారవశ్యాన్ని తెలియజేసుకుంటున్నానని అన్నారు. ఈవెంట్‌కు రావటం చాలా సంతోషంగా ఉందన్నారు. బోయపాటితో సింహా, లెజెండ్, అఖండ వంటి విజయవంతమైన చిత్రాలు చేశామనానరు. దీని తర్వాత ఏంటి? అన్నపుడు ఒక వీరసింహారెడ్డి చేశానని అన్నారు. అది కూడ ఘన విజయంసాధించిందన్నారు.. కొత్తదనాన్ని, నేపథ్యాన్ని ఆదరిస్తున్న అభిరుచి తెలుగు ప్రేక్షకులదే అన్నారు. విదేశాల్లో కూడ మనతెలుగు సినిమాకు బ్రహ్మరథం పడుతున్నా రంటే దానికి తార్కాణం ఇదే అన్నారు. అది మా నాన్నగారితో మొదలైందన్నారు. ఆయన ప్రేక్షకులకు ఎపుడూ కొత్తదనం ఇవ్వాలనే తపనతో,స్వలాభం కోసమే కాకుండా పరిశ్రమ నిల బడాలనే



ఉద్దేశ్యంతో ఎన్నో ప్రయోగాలు చేశారన్నారు. వాటిని ప్రేక్షకులు గొప్పగా ఆదరించారని అన్నారు. ఇస్మార్ట్ శంకర్‌తో తమ్ముడు రామ్ నాకో సవాల్ విసిరాడని అన్నారు. ఇపుడు నేను తెలంగాణ యాసలో భగవంత్ కేసరి చేశానని అన్నారు. ఆయన్ని నేను ఫాలో అవుతుంటే ఇపుడు నన్ను మళ్లీ తను ఫాలో అయ్యా డన్నారు. ఇస్మార్ట్ శంకర్ 2 చేస్తున్నాడని తెలిపారు. స్కంద సినిమా తప్పకుండా బాగా ఆడాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నానని అన్నారు. బోయపాటిగారు చాలా అంకిత భావంతో పనిచేస్తారని తెలిపారు. ఒక్కొక్క సినిమా మాకు ఒక సవాల్ అన్నారు. ఒక సినిమా జరుగుతున్నపుడు మరో సినిమా గురించి ఆలోచించం అన్నారు. సినిమాకు సినిమాకు వైవిధ్యం చూపింటచంతో తెలుగు ప్రేక్షకులు ఎంతో గొప్పగా ఆదరించారని అన్నారు. తమన్ గురించి చెప్పాల్సిన అవసరం లేదని అఖండ చెప్పిందన్నారు. బాక్సులు, రికార్డులు బద్దలైపోయాయని అన్నారు. దేవదాస్ నుంచి రామ్ ప్రయాణం చూస్తున్నానని, అన్ని రకాల వైవిధ్యమైన పాత్రలు చేస్తు న్నారని అన్నారు. ఎంతో తపన ఉన్న నటుడని, మనం దరం గర్వించాదగ్గ నటుడు అని అన్నారు. కళామతల్లి మనకు ఇచ్చిన వరం రామ్ పోతినేని అని వ్యాఖ్యానించారు. రామ్ పోతినేని మాట్లాడుతూ, ఈవెంట్‌కు వచ్చిన బాలకృష్ణగారికి థాంక్స్ అని, ఆయన రాకతోనే ఈ ఈవెంట్ ఇంత గ్రాండ్‌గా మెమొరబుల్‌గా జరిగిందన్నారు. బోయపాటి శ్రీను మాట్లాడుతూ, బాలయ్యగారితో 15ఏళ్లుగా ప్రయాణం చేస్తున్నానని, ఆయన వ్యక్తికాదు, శక్తి అన్నారు. ఒక పాత్ర ఇస్తే దాన్ని లొంగదీసుకుని ఆ పాత్రలోకి పరకాయప్రవేశం చేసే శక్తి అన్నారు. బాలయ్యగారి ఆశీర్వాదంలో మన హితమే కాదు జనహితం కూడ ఉంటుందన్నారు. అందుకే జై బాలయ్య అన్నారు. మా అఖండ 2 ఉంటుందని, దాని గురించి త్వరలో చెబుతానని అన్నారు. ఇవాళ స్కంద అనే ఓ మంచి మూవీ చేసి మీ ముందుకు వస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస చిట్టూరి మాట్లాడుతూ, బాలకృష్ణ గారు ఈ వేడుకు రావటం గొప్ప ఆనందాన్ని ఇచ్చిందన్నారు. శ్రీలీల, తమన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, ప్రిన్స్ తదితరులు మాట్లాడారు.

# గ్లామర్ మెరుపు





శ్రద్ధాదాస్ సినీ ప్రియులకు పరిచయం అక్కర్లేని పేరు. సోషల్‌మీడియాలో యమా యాక్టివ్‌గా ఉంటుంది.. సౌత్‌లో ఏ ఈవెంట్ జరిగినా అక్కడికి కళ్లు చెదిరే అవుట్‌ఫిట్ ధరించి తళుక్కుమంటుంది.. తను డ్రెస్సులు డిజైన్స్ విభిన్నంగా ఉంటాయనే సంగతి తెలిసిందే.. తాజాగా ఈ భామ కొన్ని బ్యూటిఫుల్ ఫొటోలను షేర్‌చేసింది.. ఆ ఫొటోల్లో మరింత అందంగా కన్పించింది . బ్లాక్‌షేడ్ ప్యాంట్‌తో ట్రెండీ షర్ట్‌తో శ్రద్ధా గ్లామర్ మెరుపులు మెరిపించింది. అంతేకాకుండా బ్యూటిఫుల్ లుక్స్‌తో కుర్రకారు హృదయాలను కొల్లగొట్టింది. తాజాగా శ్రద్ధా విడుదల చేసిన ఫొటోలకు అభిమానులు ఫిదా అయిపోతున్నారు.

# మ్యూజికల్ బ్లాక్‌బస్టర్ అవుతుంది



విజయ్ దేవరకొండ, సమంత జంటగా నటించిన ఖుషి సినిమా మరో 4 రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మించారు. శివ నిర్వాణ దర్శకత్వం వహించారు. ఈచిత్రం సెప్టెంబర్ 1న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ప్రముఖ మలయాళ సంగీత దర్శకుడు ఈచిత్రానికి సంగీతం అందించారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడారు. నా మలయాళ హిట్ ఫిల్మ్ హృదయం రిలీజైన

## -సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వాహబ్

తర్వాత మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నుంచి పిలుపు వచ్చింది. ఖుషి సినిమాకు వర్క్‌చేయమని అడిగారు.. శివగారు చెప్పిన కథ విన్నాక ఒక బ్యూటిఫుల్ మూవీకి వర్క్‌చేయబోతున్నా అని అర్థమైంది.. వెంటనే అంగీకరించాను.. ఖుషి సినిమాకు పనిచేయటం ఒక థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది.. ఈసినిమా మొదలైనప్పటి నుంచి చిన్న మొత్తం మ్యూజిక్ వర్క్ కంప్లీట్ చేసేవరకు ఎగ్జయిటింగ్‌గా మా జర్నీ సాగింది.. మేం సినిమాకు పెట్టిన ఎఫర్ట్స్ రేపు థియేటర్‌లో ప్రేక్షకులు చూస్తారు. ఈసినిమా కోసం వీణ, సితార వంటి ఇన్‌స్ట్రుమెంట్స్ వాడాం.. నా రోజా నువ్వే పాట నుంచి రీసెంట్‌గా రిలీజ్ చేసిన ఓసి పెళ్లామా వరకు అన్ని పాటలు బాగా కుదిరాయి.. ఈసినిమాకు కంప్లీట్ మ్యూజిక్ చేయగలిగాం.. మూవీలో అన్నివర్గాల ప్రేక్షకులకు నచ్చేలా మ్యూజిక్ ఉండాలని దర్శకుడు అనుకున్నారు. ఈసినిమాలో కష్టపడి కంపోజ్ చేసిన పాట టైటిల్ సాంగ్, ఖుషి టైటిల్ సాంగ్ మొదట సినిమాలో లేదు.. టీజర్ కోసం ట్యూన్ చేశాను.. అయితే ఆ ట్యూన్ అందరికీ నచ్చింది.. దీన్ని సాంగ్ చేయాలని అడిగారు.అలా ఖుషి టైటిల్ సాంగ్ చేశాను. ఈ పాటకు 20,25 డెమోస్ చేశాం... విదేశాలకు వెళ్లినా కూడా ఖుషి పాటల గురించి మాట్లాడుతున్నారు.. అదే మాకు పెద్ద అచీవ్‌మెంట్. నా రోజా నువ్వే పాటలో డైరెక్టర్ మణిరత్నంగారి సినిమా టైటిల్స్‌తో లిరిక్స్ ఉంటాయి.. పాట ఇలా ఉండాలని డైరెక్టర్ ప్లాన్‌చేశారు.. ఆయనే లిరిక్స్ రాశారు. ఈసినిమాలో విజయ్ మణిరత్నం, ఏఆర్ రెహమాన్ ఫ్యాన్..ఆయన లవ్ గురించి తన ఫేవరేట్ డైరెక్టర్ మ్యూజిక్ డైరెక్టర్ సినిమాలను గుర్తుచేస్తూ పాట పాడారు. ఈ థీమ్ చాలా వర్కవుట్ అయ్యింది.. ఖుషి మ్యూజికల్ బ్లాక్ బస్టర్ అవుతుంది.. శివ మ్యూజిక్ గురించి ప్యాషన్ దర్శకుడు.. అతనికి ఏం కావాలో తెలిసిన దర్శకుడు.. మేం ఒక హోటల్‌లో నెల రోజులపాటు మ్యూజిక్ సిట్టింగ్స్ చేశాం.. నేను ఎక్కువ రోజులు ఒక సినిమాకు పనిచేసింది కూడ ఖుషికే . హీరో విజయ్‌కు తన సినిమాల నుంచి ఆడియెన్స్ఎలాంటి మ్యూజిక్ కోరుకుంటారో తెలుసు.. అందుకే తన సజెషన్స్ నాకు చెప్పేవాడు.. అవి చాలా హెల్ప్ అయ్యాయి.. ఒక టీమ్ మెంబర్‌గా మ్యూజిక్‌లో తన ఇన్వాల్వ్ మెంట్ ఉండటం మంచిదే. మ్యూజిక్ బాగుంటే ప్రేక్షకులను థియేటర్స్‌కు రప్పించవచ్చు అని నేను బిలీవ్ చేస్తాను. ఖుషిలో సమంత, విజయ్ క్యారెక్టర్ల మధ్య కెమిస్ట్రీ చాలా బాగుంటుంది.. వాళ్లు పోటాపోటీగా నటించారు. ఈసినిమాకు వాళ్ల పెయిర్ పెద్ద అసెట్ అవుతుంది. తెలుగు చిత్ర పరిశ్రమలో మంచి అవకాశాలు వస్తున్నాయి.. నన్ను టాలీవుడ్ ఆహ్వానిస్తున్న తీరు చూస్తుంటే సంతోషంగా ఉంది. మంచి మ్యూజిక్ కోసం తాపత్రయపడే ఇండస్ట్రీ ఇది... సంగీత దర్శకుడిగా ఇలాంటి మూవీస్ చేయాలనే హద్దులేం లేవు.. అన్ని జానర్స్ మూవీస్‌కు మ్యూజిక్‌చేయాలని అనుకుంటున్నాను.. ఈచిత్రం మ్యూజిక్ కంప్లీట్ అయ్యింది కాబట్టి ఓ నాలుగు రోజులు విరామం తీసుకుంటాను.. ఆ తర్వాత నాని హీరోగా నటిస్తున్న హాయ్ నాన్న మ్యూజిక్ వర్క్ స్టార్ట్ చేస్తా.. ప్రస్తుతం ఈసినిమా పాటల పనులు జరుగుతున్నాయి.. అలాగే శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో శర్వానంద్ నటిస్తున్న సినిమాకు కూడ మ్యూజిక్ అందిస్తున్నానను.. ఈసినిమా షూటింగ్ జరుగుతోంది.తెలుగులో కీరవాణి, మిక్కీజె.మేయర్, బీమ్స్ మ్యూజిక్ ఇష్టం.

# 'ఖుషి'.. 'ఓసీ పెళ్లామా' రిలీజ్


విజయ్ దేవరకొండ, సమంత జంటగా నటించిన ఖుషి సినిమా బిగ్‌స్క్రీన్‌పై మ్యాజిక్ చేసేందుకు రెడీ అవుతోంది.. ఈచిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్‌పతాకంపై నవీన్ యెర్నేని. వై.రవిశంకర్ నిర్మించారు. లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడు శివ నిర్వాణ రూపొందించారు. ఈచిత్రం సెప్టెంబర్ 1న గ్రాండ్‌గా రిలీజ్ అయ్యేందుకు రెడీ అవుతోంది.. తాజాగా ఈచిత్రం నుంచి ఐదో లిరికల్ సాంగన ఓసిపెళ్లామా.. రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లోని ఓ పబ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాతలు వై.రవిశంకర్, నవీన్ యెర్నేని, మైత్రీ సిఇఒ చెర్రీ, దర్శకుడు శివ నిర్వాణ, సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వాహబ్, సింగర్ రాహుల్ సిప్లిగంజ్ పాల్గొన్నారు.. పబ్‌లో పార్టీ సాంగ్‌గా ఈ పాటను చిత్రీకరించారు. ఓసి పెళ్లామా పాటకు దర్శకుడు లిరిక్స్ రాశారు. హేషమ్‌మరోసారి క్యాచీ ట్యూన్ అందించారు. ఈపటను రాహుల్ సిప్లిగంజ్, సాకేత్ పాడారు. నిర్మాత నవీర్ యెర్నేని మాట్లాడుతూ, మిగతా అందరి కంటే ప్రొడ్యూసర్స్‌గా




మేం ఈ సినిమా కోసం ఉత్సాహంగా వేచిచూస్తున్నామని అన్నారు.. సెప్టెంబర్ 1న రిలీజ్ అవుతున్న ఖుషి మీ అందరికీ నచ్చుతుందన్నారు. తప్పకుండా పెద్దహిట్ అవుతుందన్నారు. దర్శకుడు శివ నిర్వాణ మాట్లాడుతూ, నా సినిమా థియేటర్‌లోరిలీజై రెండేళ్లు దాటుతోందని, మళ్లీ మీ అందరినీ ఓ మంచి ఎంటర్‌టైనర్‌తో కలుస్తుండటం సంతోషంగా ఉందన్నారు. ఖుషిలో మంచి ఎమోషన్, ఎంటర్‌టైన్‌మెంట్ ఉటాయన్నారు. మీరు, మీ ఫ్రెండ్స్, గర్ల్‌ఫ్రెండ్స్, ఫ్యామిలీ మెంబర్స్ అందరితో కలిసి చూడొచ్చన్నారు. అందరూ రిపీటెడ్‌గా చూస్తారని అంత బాగుంటుందని అన్నారు. ఫన్‌రైడ్‌గా సినిమా ఉంటుందన్నారు. చాలా రోజుల తర్వాత సమంత లవ్‌స్టోరీలో నటిస్తుందంటే మనందరికీ పండుగే అన్నారు.ఇవాళ్ల ఈ స్టేజ్‌పై విజయ్‌ను, సమంతను మిస్ అవుతున్నా అన్నారు. సంగీత దర్శకుడు హేషమ్ మాట్లాడుతూ, ఖుషి సినిమాకు బ్యూటిఫుల్ మ్యూజిక్ ఇచ్చేందుకు మైత్రీ సంస్థ ,డైరెక్టర్ ఎంతో సపోర్ట్‌చేశారన్నారు. ఈ నెల ఒకటో మేం ఈసినిమాకు బ్యాగ్రౌండ్ స్కోర్ చేశామన్నారు.ఇపుడు కంప్లీట్ చేశామని తెలిపారు. ఖుషి థియేటర్‌లో బ్యూటిఫుల్ ఫీలింగ్ ఇస్తుందన్నారు. కార్యక్రమంలో మైత్రీ సిఇఒ చెర్రీ, రాహుల్ సిప్లిగంజ్ తదితరులు మాట్లాడారు.

# 'నువ్వే కావాలి' రీరిలీజ్ విశేషాలు

టాలీవుడ్‌లో అప్పట్లో యూత్‌ను ఒక ఊపు ఊపేసిన చిత్రం 'నువ్వేకావాలి'. ప్రేమకథా చిత్రా లకు కొత్త భాష్యం చెప్పిందీ మూవీ.. యంగ్ హీరోస్‌లో లవర్‌బాయ్‌గా పేరొందిన తరుణ్ హీరోగా తొలిసారిగా ఈచిత్రంతో ఇండస్ట్రీ హిట్ అందుకున్నారు.. అంతేకాదు తన పేరుతో ఒక రికార్డును ట్రెండ్‌ను సెట్‌చేశారు.. ఇపుడు ఈచిత్రం రీరిలీజ్‌కు రెడీ అవుతోందనే టాక్ విన్పిస్తోంది.. ఈచిత్రం విడుదలై 23 ఏళ్లు అయ్యింది.. ఈసందర్భంగా ఈ ఏడాది అక్టోబర్ 13న రీరిలీజ్‌కు సన్నాహాలు జరుగుతున్నాయని తెలుస్తోంది.. ఈచిత్రానికి బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహించారు. ప్రముఖ నిర్మాణ సంస్థ ఉషా కిరణ్ మూవీస్ నిర్మించింది.



# సూపర్‌హీరోను పరిచయం చేస్తూ 'ఏ మాస్టర్ పీస్'

శుక్ర, మాటరాని మౌనమిది.. వంటి డిఫరెంట్ చిత్రాల తర్వాత దర్శకుడు సుకు పూర్వజ్ రూపొందిస్తున్న కొత్త సినిమా ఏ మాస్టర్ పీస్..అరవింద్ కృష్ణ, ఆషురెడ్డి లీడ్ రోల్స్‌లో నటిస్తున్న ఈచిత్రాన్ని సినిమా బండి ప్రొడక్షన్స్ పతాకంపై శ్రీకాంత్ కండ్రేగుల నిర్మిస్తున్నారు.. ఏ మాస్టర్ పీస్ సినిమా నుంచి తాజాగా ప్రీటీజర్‌ను రిలీజ్ చేశారు.. సూపర్‌హీరోను పరిచయం చేస్తూ స్టన్నింగ్ విజువల్స్, డైలాగులతో ఈ ప్రీ టీజర్ ఆకట్టుకుంది.. ఏమాస్టర్ పీస్ ప్రీటీజర్‌ను పరిశీలిస్తే,, సమాజంలో జరిగే నేరాలపై స్పందించటం చిన్నప్పటి నుంచి అలవాటు చేసుకుంటాడు హీరో.. అతన్ని తల్లి మందలిస్తూ ఉంటుంది.. కోరుకున్నట్టే పెరిగి పెద్దయ్యాక సూపర్‌హీరో అవుతాడు.. చిన్నపుడు గొడవలు ఎందుకని చెప్పిన తల్లే అతను సూపర్‌హీరో అయ్యాక.. వాడు ఎదురొస్తే డీల్ చేయగలిగే దమ్ము మీకుందా అటూ ధైర్యంగా సవాల్ చేస్తుంది.. ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్



చిత్రీకరణ తుది దశలో ఉంది.. ఒక న్యూ కాన్సెప్ట్ సూపర్‌హీరో మూవీ ఎక్స్‌పీరియన్స్‌ను తెలుగు ప్రేక్షకులకు అందించబోతోంది. గతంలో ఈసినిమా నుంచి విడుదల చేసిన హీరో అరవింద్ కృష్ణ ఫస్ట్‌లుక్, సూపర్ విలన్ మనీష్ గిలాడ్ ఫస్ట్‌లుక్‌కు మంచి స్పందన వచ్చింది.

# జ్ఞాపకాలు బాధిస్తున్నాయా ?




ఏ బంధం అయినా శాశ్వతంగా దూరమవుతుంది అంటే బాధగానే ఉంటుంది. ముఖ్యంగా అమ్మాయిలు వాళ్ల భావాలను బయటకు చెప్పుకోలేక ఒంటరితనాన్ని అనుభవిస్తుంటారు. మరోవైను ఆ జ్ఞాపకాలను మరచిపోలేక.. కొత్త బంధంలోకి అడుగుపెట్టలేక మరోవైపు ఆ జ్ఞాపకాలను మరచిపోలేక.. కొత్త బంధంలోకి అడుగుపెట్టలేక సతమతమవుతారు. ఇలా ఎంతకాలం? ఆ స్థితి నుంచి త్వరగా బయటపడాలి అనుకుంటున్నారా..

- చాలామంది విడిపోయిన తర్వాత వాళ్లిచ్చిన బహుమతులను చూసుకని బాధపడుతుంటారు. గదిలోంచి బయటి రాకుండా వారి జ్ఞాపకాలతోనే బతుకుతుంటారు. మీకంటూ ఒక జీవితం ఉంటుందని మరచిపోకండి. గతాన్ని గుర్తుచేసే వాటిని తీసి పక్కన పెట్టేయండి.
- ఎవరేం అనుకుంటారో, జడ్జ్ చేస్తారనో బాధను అదిమిపెట్టొదు. మనసు బరువు తగ్గేంతలా ఏడ్వండి. తర్వాత మీపై మీరు దృష్టి పెట్టాలి. మీతో మీరు సమయం గడపడానికి ప్రయత్నించండి. కామెడీ, కామిక్ సినిమాలను చూడండి. మనసు కాస్త కుదుటపడుతుంది.
- వాళ్లని మరచిపోలేక ఆత్మహత్యకు యత్నించడం, మిమ్మల్ని మీరు గాయపరచుకోవడం, చీకటి గదిలో మిగిలిపోవడం చేస్తే మీకేకాదు మిమ్మల్ని నమ్ముకున్న కుటుంబానికీ దుఃఖం మిగిల్చినవారవుతారు. బయటికి రండి. ఆధ్యాత్మిక చింతన, యోగా లాంటివాటిని వ్యాపకాలుగా మార్చుకోండి.
- ఒత్తిడి, ఆందోళన, మానసిక సమస్యలకు గురవుతున్నామనుకుంటే మానసిక నిపుణులను కలవండి. వాళ్లదగ్గర మీలాంటివారివి ఎన్నో అనుభవాలు ఉంటాయి. వాటిని వినడంతోనైనా మీ పరిస్థితిలో మార్పు వస్తుంది.
- చేస్తున్న ప్రయత్నాలన్నీ మీ జీవితాన్ని మీరు సరిదిద్దుకోడానికి వేసుకుంటున్న అడుగులుగా భావించండి. ఎవరేం అన్నా పట్టించుకోకుండా ముందుకు వెళ్లండి. ఏం చేసినా..అనేవాళ్లు ఎప్పుడూ చుట్టూ ఉంటారని మరచిపోకండి. ❑

# అమ్మాయిలకు సౌకర్యవంతంగా..




**నెలసరి విషయంలోనే కాదు.. ఈ సమయంలో ఉపయోగించే నెలసరి ఉత్పత్తుల పైనా చాలామందిలో అపోహలు, సందేహాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో తెలిసి కొందరు, తెలియకుండా మరికొందరు చేసే పొరపాట్లను సరిదిద్దుతూ, అపోహల్ని మొగ్గలోనే తుంచేస్తూ.. ఎంతోమంది అమ్మాయిలు/మహిళలు సౌకర్యవంతంగా పరియడ్స్‌ని ఆస్వాదించేలా చేస్తున్నారు ఇద్దరు స్నేహితులు. తమ స్వీయానుభవాలతో, క్షేత్రస్థాయిలో పలువురు ఎదుర్కొనే సమస్యల్ని పరిగణనలోకి తీసుకొని.. అందుకు పరిష్కారంగా మెన్‌స్ట్రువల్ కప్స్‌ని రూపొందిస్తున్నారీ ఇద్దరు మిత్రులు. అంతేనా.. దాన్ని అందరూ ఉపయోగించేలా అవగాహన కూడా కల్పిస్తున్నారు. మరి, ఇంతకీ ఎవరీ ఫ్రెండ్స్? మెన్‌స్ట్రువల్ కప్ తయారుచేయాలన్న ఆలోచన వారికి ఎలా వచ్చింది? తెలుసుకుందాం...**

సిమ్లాకు చెందిన అలక్షీతోమర్, రాజస్థాన్‌కు చెందిన శివాంగి బగ్రీ.. వీరిద్దరూ స్కూల్ ఫ్రెండ్స్. పదోతరగతి వరకు కలిసి చదువుకున్న వీరు. పైచదువుల కోసం వేర్వేరు విద్యాసంస్థల్లో చేరినా.. ఫోన్లో టచ్‌లో ఉండేవాళ్లు. వీలు చిక్కినప్పుడల్లా కలుసుకునే వాళ్లు. తమ ప్రతిభ, నైపుణ్యాలు సమాజాభివృద్ధికి ఉపయోగపడాలని లక్ష్యంగా పెట్టుకున్నారీ స్నేహితులు.

**మురికివాడల్లోని దుస్థితి చూశాక...** అలక్షి జెంషెడ్‌పూర్‌లోని ఎక్స్ఐఆర్ఐలో 'హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ విభాగంలో పిజి పూర్తిచేశాక.. పలు ఐటి సంస్థల్లో పని చేసింది. మరోవైపు శివాంగి 'డిజైన్-బిజినెస్ అడ్మినిస్ట్రేషన్' చదివింది. ఆపై పలు అంతర్జాతీయ పత్రికలకు ఎడిటర్‌గా పనిచేసింది. అంతేకాదు.. యోగా టీచర్‌గానూ రాణిస్తోంది. అయితే ఒకానొక సమయంలో ముంబయి మురికివాడల్లోని అమ్మాయిలు/మహిళలు నెలసరి సమయంలో ఎదుర్కొంటున్న దుస్థితిని గమనించారీ ఇద్దరు స్నేహితురాళ్లు.

అప్పటివరకు నెలసరి గురించిన అపోహలు, మూఢనమ్మకాల గురించి వినడమేకానీ.. ముంబయి మురికివాడల్లో ప్రత్యక్షంగా చూశాం. పిరియడ్స్ సమయంలో స్నానం చేయకూడదని, నెలసరి రక్తస్రావం అపవిత్రమైందని అక్కడి వారు అమ్మాయిల్ని దూరం పెట్టడం గమనించాం. ఇక ఈ సమయంలో వివిధ కారణాల వల్ల స్కూల్ మానేసే అమ్మాయిలూ పెరుగుతున్నట్లు గుర్తించాం. అంతేకాదు. బాల్యవివాహాలు, చిన్న వయసులోనే గర్భం ధరించడం. వంటివీ అక్కడ ఎక్కువే. ఇవన్నీ వారి ఆరోగ్యంపై, మానసిక ప్రశాంతతపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. అదుకే ఈ పరిస్థితిలో మార్పు తీసుకురావాలనుకున్నాం. అంటున్నారు శివాంగి-అలక్షి.

**అందుకే 'కప్'ను ఎంచుకున్నాం...** ఈ క్రమంలో నెలసరి పరిశుభ్రత, ఈ సమయంలో ఉపయోగించే ఉత్పత్తులపై అవగాహన కల్పించాలని నిర్ణయించుకున్న ఈ ఇద్దరు స్నేహితులు.. ఎకో-ఫ్రెండ్లీ శ్యానిటరీ ఉత్పత్తుల్ని వారికి చేరువ చేయాలనుకున్నారు. సహజసిద్ధమైన పద్ధతుల్లో శ్యానిటరీ న్యాప్‌కిన్లు తయారుచేయాలనుకున్నాం. కానీ వీటి కంటే మెన్‌స్ట్రువల్ కప్స్ మరింత సౌకర్యాన్ని అందించడంతో పాటు ఆరోగ్యకరమైనవి అని మేం వీటిని వాడాకే అర్థమైంది. అలాగే వీటిని తిరిగి ఉపయోగించడం వల్ల పర్యావరణానికీ ఎలాంటి నష్టం ఉండదు. పైగా వీటిని ఉపయోగించే వారూ తక్కువగా ఉన్నట్లు తెలుసుకున్నాం. ఈ సంఖ్యను పెంచడంలో



భాగంగానే కప్స్ వైపు మొగ్గు చూపాం. ఈ ఆలోచనతోనే 2018లో 'ట్రూ కప్' సంస్థను ప్రారంభించాం. శ్యానిటరీ ప్యాడ్స్‌లో మాదిరిగా కప్స్ తయారీలో పరిమళాలు, రసాయనాలు.. వంటివేవీ ఉండవు. పూర్తిగా సిలికాన్‌తోనే వీటిని తయారుచేస్తారు. కాబట్టి ఇవి పర్యావరణహితమైనవి. అలాగే వెజైనల్ ఇన్ఫెక్షన్లు, అలర్జీల భయమూ ఉండదు. అని చెబుతున్నారీ ఇద్దరు ఫ్రెండ్స్.

**వాళ్ల ఆలోచనల్ని మార్చుతూ.....** స్వయంగా డిజైనింగ్ నైపుణ్యాలున్న శివాంగి. ముందు కొన్ని శాంపిల్ కప్స్‌ని తయారుచేసింది. ఆపై వీటిని ఈ ఇద్దరు ఫ్రెండ్స్ ప్రయత్నించి సౌకర్యంగా ఉన్నాయనుకున్న తర్వాతే తమ తోటి స్నేహితులకు అందించారు. వాళ్ల నుంచి స్పందన సానుకూలంగా రావడంతో అదే ఏడాది వెబ్‌సైట్‌ను ప్రారంభించిందీ ఫ్రెండ్స్ ద్వయం.

'ప్యాడ్స్ మాదిరిగా వీటిని పదే పదే మార్చుకోవాల్సిన అవసరం లేదు. దీనివల్ల పర్యావరణానికీ మేలు జరుగుతుంది. ఇక మేం తయారుచేసిన కప్స్ బ్లీడింగ్‌ని బట్టి 8-10 గంటల వరకు రక్షణనిస్తాయి. పదేళ్ల పాటు మన్నుతాయి. వెజైనా పరిమాణం, బ్లీడింగ్‌ని బట్టి మా వద్ద వివిధ రకాల కప్స్ అందుబాటులో ఉన్నాయి. అయితే ఇన్ని ప్రయోజనాలున్నా. వీటిని ఉపయోగించడానికి చాలామంది ఆసక్తి చూపట్లేదు. ఇందుకు వారిలో ఉన్న సందేహాలు, అపోహలే కారణం. కొంతమంది వీటిని అమర్చుకోవడం వల్ల వెజైనా వదులవుతుందని, మరికొందరు వీటిని ఉపయోగిస్తే సౌకర్యంగా ఉండదని, వీటి వల్ల కన్నె పొర దెబ్బతింటుందని. ఇలా ఒక్కొక్కరిలో ఒక్కో రకమైన అపోహ నెలకొంది. వీటిని తొలగించేందుకు స్కూల్స్, కాలేజీలు, కార్పొరేట్ సంస్థలు, కమ్యూనిటీల్లో, గ్రామల్లో ప్రత్యేకమైన అవగాహన కార్యక్రమాలు, వర్క్ షాప్స్ కూడా ఏర్పాటు చేస్తున్నాం అని చెబుతున్నారు.

ప్రస్తుతం తమ వెబ్‌సైట్‌తో పాటు పలు ఈ-కామర్స్ వేదికలు, ఆఫ్‌లైన్ స్టోర్స్, మందుల దుకాణాల్లో తమ ఉత్పత్తిని అందుబాటులో ఉంచిన ఈ ఇద్దరు మిత్రులు.. సింగపూర్, వియత్నాం, ఫిలిప్పీన్స్‌లోనూ ట్రూ కప్‌ను విక్రయిస్తున్నారు. భవిష్యత్తులో మరిన్ని దేశాకలు తమ వ్యాపారాన్ని విస్తరించడమే లక్ష్యంగా పెట్టుకున్నవీరు.. నెలసరిపై అపోహలు ఎక్కువగా ఉన్న దేశాల్లో దీనిపై మరింత అవగాహన పెంచేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ❑

# నడుము నొప్పికి క్లాపింగ్ థెరపీ!



**ఆటల్లో, పోటీల్లో మనవారిని ఉత్తేజపరచడానికి చప్పట్లు కొడుతూ ఉంటాం. క్లాపింగ్ థెరపీని రోజూ ఒక పది నిమిషాలు చేయడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చట.**

**గుండె ఆరోగ్యానికి ..** చప్పట్లు కొట్టడం వల్ల అరచేతులు వేడెక్కుతాయి. శరీరమంతా రక్తప్రసరణ సరిగా జరుగుతుంది. ఇది గుండె కండరాలపై ఒత్తిడిని తగ్గిస్తుంది. హృద్రోగాలు రాకుండా నివారిస్తుంది. శ్వాసకోస వ్యాధులను దూరం చేస్తుంది.

**మానసిక ఆరోగ్యానికి ...** మనం చప్పట్లు కొట్టేప్పు.. ఉత్పన్నమయ్యే శక్తి మనసుకు సానుకూల సంకేతాలను పంపుతుంది. నిరాశ్ల, చంచలత్వం నుంచి బయటపడేస్తుంది. శరీరంలో సంతోషకర హార్మోన్లను విడుదల చేస్తుంది.

**రోగనిరోధక శక్తికి..** చప్పట్లు శరీరంలో తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచుతాయి. ఫలితంగా. రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది. దీనితో ఇన్‌ఫెక్షన్లు దరిచేరవు.

**జ్ఞాపకశక్తికి..** ఈ థెరపీని పెద్దలు మాత్రమే కాదు పిల్లలూ చేయవచ్చు. చప్పట్లు కొట్టడం వల్ల పిల్లల్లో జ్ఞాపకశక్తి పెరుగుతుంది.

**నడుము నొప్పికి..** నడుమునొప్పితో బాధపడేవారికి ఈ థెరపీ మంచి ఉపశమనం కలిస్తుంది. తుంటి కండరాలకు అనుసంధానంగా ఉన్న ఆక్యుప్రెజర్ పాయింట్లను ఉత్తేజితం చేస్తుంది. నొప్పి తీవ్రతను తగ్గిస్తుంది. ఎముక సంబంధిత సమస్యలూ తగ్గుతాయి.

ఎలా చేయాలి.. పద్మాసనం లేదా వజ్రాసనంలో కూర్చోవాలి. రెండు చేతులను సమాంతరంగా చాచి చప్పట్లు కొట్టాలి. ఇలా ప్రతీ రోజూ ఉదయం, సాయంత్రం ఇరవై నిమిషాలు చేస్తే మంచిద ఫలితం ఉంటుంది. ❑

# పండ్ల దండలు భగవంతునికి..





**భగవంతునికి మన అభిరుచి మేరకు సింగారిస్తాం. శక్తి కొద్దీ నైవేద్యాలు సమర్పిస్తాం. రకరకాల పుష్పాలతో అలంకరిస్తాం. వాటికి తోడు పండ్లతో దండ వేశామనుకోండి. ప్రత్యేకంగానూ ఉంటుంది. వెంటనే వాడిపోదు కూడా. అంతకంటే మంచి విషయం ఏమిటంటే తర్వాత ప్రసాదంగా సేవించవచ్చు.**











# ఫేస్ వ్యాక్సింగ్ సహజంగా..



**అవాంఛిత రోమాలు మహిళల అందాన్ని దెబ్బతీస్తుంటాయి. ముఖ్యంగా పై పెదవి, గడ్డం, కొంతమందికి బుగ్గల పైనా ఇవి పెరుగుతుంటాయి. ఈ అసౌకర్యాన్ని దూరం చేసుకోవడానికి చాలామంది వ్యాక్సింగ్ పద్ధతిని ఆశ్రయిస్తుంటారు. అయితే ముఖంపై వ్యాక్సింగ్ చేయడం వల్ల పలు దుష్ప్రభావాలు ఎదురవుతాయంటున్నారు నిపుణులు. అందుకే సహజసిద్ధమైన పద్ధతుల్లోనే ముఖంపై అవాంఛిత రోమాల్ని తొలగించుకోవడం మేలంటున్నారు.**

**దుష్ప్రభావాలు...**

- ఫేస్ వ్యాక్సింగ్ వల్ల కొంతమందిలో ముఖంపై దద్దుర్లు, ఎరుపెక్కడం, వాపు.. వంటి సమస్యలొస్తాయి.
- వ్యాక్సింగ్‌లో భాగంగా.. స్ట్రిప్‌ని వ్యతిరేక దిశలో లాగినప్పుడు.. వెంట్రుకల మూలాలు డ్యామేజ్ అయ్యే అవకాశం ఉంటుంది. దీనివల్ల వెంట్రుకలు లోనికి మొలవడం ప్రారంభమవుతుంది. ఫలితంగా ఆ ప్రదేశంలో గడ్డల్లాగా ఏర్పడుతుంటాయి. కొంతమందిలో ఇది మృతచర్మానికి దారితీసే అవకాశాలూ లేకపోలేదు.
- వ్యాక్సింగ్ ప్రక్రియ అన్ని చర్మతత్వాల వారికీ సరిపడకపోవచ్చు. అలాగే ఆయా స్ట్రిప్స్ తయారీలో వాడిన రసాయనాలూ పడకపోవచ్చు. ఈ క్రమంలో అలర్జీ, దురద.. వంటి దుష్ప్రభావాలు తలెత్తుతాయి. ఇది ముఖమంతా వ్యాపించి లేనిపోని సమస్యల్ని తెచ్చిపెడుతుంది.
- ఎపిడెర్మిస్ అనేది చర్మపు పైపొర. ఇది అన్ని దుష్ప్రభావాల నుంచి చర్మాన్ని రక్షిస్తుంది. అయితే కొంత మందిలో ఫేస్ వ్యాక్సింగ్ చేసుకున్నప్పుడు ఇది వెంట్రుకలతో పాటే తొలగిపోతుంటుంది. దీనివల్ల చర్మం మరింత సున్నితంగా తయారవుతుంది. ఎలా చూసినా చర్మ ఆరోగ్యానికి ఇది మంచిది కాదంటున్నారు నిపుణులు.
- అరుదే అయినా.. ఫేస్ వ్యాక్సింగ్ వల్ల ఒక్కోసారి ఆ భాగంలో నల్లమచ్చలు ఏర్పడే ప్రమాదం ఉంటుందంటున్నారు నిపుణులు. ఇందుకు ఎండ ప్రభావం, ఇన్ఫెక్షన్.. వంటివి కారణం కావచ్చంటున్నారు.

**సహజమే మంచిది ! ....**

ఫేస్ వ్యాక్సింగ్ వల్ల కోరి సమస్యలు కొని తెచ్చుకోవడం కంటే కొన్ని సహజసిద్ధమైన చిట్కాలతో ఫలితం ఉంటుందంటున్నారు. నిపుణులు. వీటితో నొప్పి తెలియకుండానే శాశ్వత పరిష్కారం దొరికే అవకాశం ఎక్కువంటున్నారు.



- రెండు టేబుల్ స్పూన్ల చొప్పున చక్కెర, నిమ్మరసం తీసుకొని.. దానికి టేబుల్‌స్పూన్ తేనె కలుపుకోవాలి. దీన్ని ఐదు నిమిషాల పాటు వేడి చేస్తే చిక్కబడుతుంది. ముందు వెంట్రుకలు ఉన్న చోట కార్న్‌స్టార్స్ అప్లై చేసుకొని.. చల్లారిన చక్కెర మిశ్రమాన్ని వెంట్రుకలు మొలిచే దిశలో అప్లై చేసుకోవాలి. అరగంటయ్యాక ఒక కాటన్ క్లాత్ సహాయంతో గుండ్రంగా రుద్దుతూ తొలగించుకోవాలి.
- బాగా పండిన అరటిపండును రెండు టేబుల్‌స్పూన్ల ఓట్‌మీల్‌తో కలిపి పేస్ట్‌లా మిక్సీ పట్టుకోవాలి. ఈ మిశ్రమాన్ని సమస్య ఉన్న చోటఅప్లై చేసి.. పదిహేను నిమిషాలపాటు మర్దన చేయాలి. ఆపై చల్లటి నీటితో ముఖం కడిగేసుకోవాలి.
- టేబుల్‌స్పూన్ చొప్పున తేనె, నిమ్మరసం తీసుకొని.. దానికి ఐదు టేబుల్‌స్పూన్ల బంగాళాదుంప రసం కలుపుకోవాలి. మరోవైపు రాత్రంతా నానబెట్టిన శెనగపప్పును పేస్ట్ చేసుకోవాలి. వీటన్నింటినీ కలుపుకొని సమస్య ఉన్న చోట అప్లై చేసుకోవాలి. ఆరిన తరువాత చల్లటి నీటితో కడిగేసుకుంటే సరిపోతుంది.
- . టేబుల్‌స్పూన్ చొప్పున కార్న్‌స్టార్చ్, చక్కెర తీసుకొని.. అందులో గుడ్డులోని తెల్లసొన కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని సమస్య ఉన్న చోట అప్లై చేసుకొని ఆరనివ్వాలి. తద్వారా ఇది ఒక పొర మాదిరిగా ఏర్పడుతుంది. ఆపై తొలగించుకుంటే సరిపోతుంది.



అయితే ఇన్ని చిట్కాలు పాటించినా సమస్య నుంచి విముక్తి పొందక పోయినా, ఈ క్రమంలో ఇతర దుష్ప్రభావాలేమైనా ఎదురైనా.. ఆలస్యం చేయకుండా నిపుణుల సంప్రదించి తగిన చికిత్స తీసుకోవడం మంచిది. ❑

# ముళ్లు కాదు.. రేగిపళ్లు చూడు



రామకృష్ణ పరమహంసకు కేశవ చంద్రసేన్ అనే గృహస్థభక్తుడు ఉండేవాడు. పరమహంసకూ అతడంటే అభిమానం. అతడు ఆంగ్ల విద్యను అభ్యసించాడు. బ్రహ్మసమాజ నాయకుడు. రామకృష్ణులపై భక్తి తత్పరత చూపుతూ సత్సంగాల్లో పాల్గొనేవాడు. ఆయన గురించి ప్రప్రథమంగా పత్రికల్లో రాసి బయటి ప్రపంచానికి తెలియజెపిపంది అతడు. పరమహంసకు విశ్వనాథ ఉపాధ్యాయ అనే మరో భక్తుడున్నాడు. గురుదేవులు అతణ్ణి కెప్టెన్ అని పిలిచేవాడు. ఆయన ఆచారాలు, నిష్ఠల విషయంలో పట్టుదల ఉన్న వ్యక్తి. ఆ కారణంతో కేశవ్‌సేన్ స్వభావం ఆయనకు అంతగా నచ్చక పోయేది. ఆ భావనతోనే ఒక సారి రామకృష్ణ పరమహంసతో కేశవ్ ఆచారాలను బొత్తిగా పాటించడు అంటూ ఏవేవో ఉదాహరణలు చెబుతూ అతన్ని చులకన చేసి మాట్లాడాడు. అవన్నీ శాంతంగా విన్న రామకృష్ణ పరమహంస ఆ విషయాలు నేనెందుకు పట్టించుకోవాలి? కేశవ్ హరినామం జపిస్తాడు. దానధర్మాలు చేస్తాడు. అందుకే నేను అతణ్ణి చూడటానికి వెళ్తాను. ఆయన భగవత్సప్రసంగాలు వినటానికి ఇష్టపడతాను. నేను రేగిపళ్లను మాత్రమే తింటాను ఆ చట్టుముళ్లతో నాకు నిమిత్తం లేదు అన్నాడు. వ్యక్తుల్లోని సుగుణాలనే చూడాలని, వాటినే పరిగణనలోకి తీసుకోవాలని ఆయన తరచూ భక్తులకు హితబోధ చేసేవారు. ఏకపక్షంగా ఆలోచిస్తే ఆధ్యాత్మిక అన్వేషణలు కాలేరని, దోషదర్శనం పారమార్థిక పురోగతికి అడ్డంకిగా మారుతుందని తరచూ హెచ్చరించేవారు. ❑

ఆధ్యాత్మికం

# ఉపశమనం పేరుతో చిక్కులొద్దు!



**అందాన్ని పెంచు కోవడానికి.. మొటిమలు, మచ్చలు పోగొట్టుకోవ డానికీ చాలా ప్రయోగాలు చేస్తుంటాం. వాటివల్ల మంచి జరిగితే ఫర్లేదు కానీ చర్మానికి చేటు చేస్తే? అలా జరగకుండా ఉండాలంటే ఈ జాగ్రత్తలు తీసుకోవాలి.**


- . చెంపలు, కనుబొమ్మలపై బ్లష్‌కి బదులుగా చాలా మంది లిఫ్‌స్టిక్‌ను వాడుతుంటారు. రంగులు, మెరుపులు ఎక్కువగా ఇష్టపడని వారు చేసే పని ఇది. కానీ దీనివల్ల చర్మ రంధ్రాలు మూసుకుపోయి దురదలు, మొటిమలు, ఇన్‌ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఎక్కువ. దీనికి బదులుగా బ్లష్‌లోనే లేద రంగులను ఎంచుకుంటే ఏ సమస్యా ఉండదు.
- మొటిమలు వచ్చినప్పుడు చాలా మంది ఉపయోగించే చిట్కా టూత్‌పేస్ట్ రాయడం. దీనివల్ల తాత్కాలికంగా ఉపశమనం లభించినా తర్వాత చర్మ సమస్యలు ఎక్కువవుతాయి. మలినాల్ని చర్మరంధ్రాల నుంచి బయటకు రాకుండా టూత్‌పేస్ట్ కప్పేస్తుంది. దాని ప్రభావం తగ్గిన వెంటనే చర్మ వ్యాధులు మొదలవుతాయి. దీనికి బదులుగా వేపాకును ఎండబెట్టి పౌడర్ చేసి దానిలో తేనె కలిపి మొటిమలు ఉన్న చోట రాస్తే సరి.
- ముఖం నిగనిగలాడాలన్నా, బయటి నుంచి వచ్చాక చర్మంపై పేరుకొన్న దుమ్మూ, ధూళీ పోవాలన్నా నిమ్మకాయను ఎక్కువగా వాడుతుంటాం.దానిలో ఉండే సిట్రిక్ యాసిడ్ సహజ క్లెన్సర్‌గా ఉపయాఎగపడుతుందని నమ్ముతాం. కానీ నిమ్మరసాన్ని నేరుగా చర్మంపై ఉపయోగించకూడదు. తేనె, సెనగపిండి, పెరుగు లాంటి వాటిల్లో కలిపే రాయాలి. లేదంటే అనవసరమైనసమస్యలు కొని తెచ్చుకున్న వాళ్లమవుతాం.
- వంటసోడాని కూడా కొందరు నేరుగా రాస్తారు. అలా చేయకూడదు. దేనిలోనైనా కలిపే చర్మానికి పట్టించాలి. లేదంటే దురదలు, దద్దుర్లు లాంటి సమస్యలు వస్తాయి. ❑























BREZZA

E-BOOK* TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI ARENA DEALERSHIP

**AUTHORISED DEALERS: HYDERABAD: ACER:** (TIRUMALGIRI) CALL: 9154073240. **AUTOFIN:** (BOWENPALLY) CALL: 040-67292222. **JAYABHERI:** (GACHIBOWLI) CALL: 8100823456. **PAVAN:** (SERILINGAMPALLY) CALL: 7093711199. **VARUN:** (BEGUMPET) CALL: 040-44607676, (BANJARA HILLS) CALL: 040-44887676, (KUKATPALLY) CALL: 040-44587676, (VANASTHALIPURAM) CALL: 040-24029979, (GACHIBOWLI) CALL: 040-49497676. **RKS:** (SOMAJIGUDA) CALL: 9848898488, (MALAKPET) CALL: 9848898488, (SECUNDERABAD) CALL: 9848898488, (KUSHAIGUDA) CALL: 9848898488. **MITHRA:** (HIMAYATHNAGAR) CALL: 040-27634444, (MEHDIPATNAM) CALL: 7799884949. **SAI SERVICE:** (ERRAGADDA) CALL: 7331168888, (MIYAPUR) CALL: 7331168888. **ADARSHA:** (ATTAPUR) CALL: 8897973366, (KARMANGHAT) CALL: 8297576633. **KALYANI MOTORS:** (NACHARAM) CALL: 9100102157, (LB NAGAR) CALL: 9100102157. **GEM MOTORS:** (KONDAPUR) CALL: 9272506060. **E-OUTLETS: SAI SERVICE:** (SANGAREDDY) CALL: 7331168888. **ADARSHA:** (SIDDIPET) CALL: 9581656633. **VARUN:** (MEDAK) CALL: 9703656111. **AUTOFIN:** (MEDCHAL) CALL: 8885040034. **PAVAN:** (IBRAHIMPATNAM) CALL: 7093711199. **AUTHORISED DEALERS: TELANGANA STATE: SRI JAYARAMA:** (MEHABUBNAGAR) CALL: 8096998841. **WIN MOTORS:** (WARANGAL) CALL: 8688828002. **ADARSHA:** (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. **VARUN:** (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878- 2950555. **PAVAN:** (NALGONDA) CALL: 8790902131. **E-OUTLETS: ADARSHA:** (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. **VARUN:** (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. **PAVAN:** (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. **SRI JAYARAMA:** (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. **MITHRA AUTO:** (KHAMMAM) CALL: 8886063524. **SAI SERVICE:** (ZAHEERABAD) CALL: 7331168888.

*Terms and conditions apply. Creative Visualization. Black Glass on the vehicle is due to lighting effect. Features and accessories shown may not be part of standard fitment. Images used are for illustration purposes only **Ex – Showroom Price Delhi.


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.